

ఐటీసెల్, ఖాళీల పరిశీలన బృందాలతో సమీక్ష నిర్వహిస్తున్న ఆర్జేడీ లింగేశ్వరరెడ్డి

పారదర్శకంగా బదిలీలు

విద్యాధికారులతో ఆర్జేడీ సమీక్ష

ఒంగోలు విద్య,మే 10 (ఆంధ్రజ్యోతి): త్వరలో జరగనున్న ఉపాధ్యాయుల ఉద్యోగోన్నతులు, బదిలీల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు ఖాళీల వివరాలను పక్కాగా తేల్చి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని పాఠశాల విద్య గుంటూరు ఆర్‌జేడీ బి.లింగేశ్వరరెడ్డి ఆదేశించారు. ఖాళీల కసరత్తును స్వయంగా పర్యవేక్షించేందుకు ఆర్‌జేడీ శనివారం ఒంగోలులోని డీఆర్‌ఆర్‌ఎం హైస్కూలులో జరుగుతున్న ప్రక్రియను పరిశీలించారు. ఉప విద్యాధికారులు, మండల విద్యాధికారులు, ఖాళీల పరిశీలనకు నియమితులైన బృందాలు, ఐటీసెల్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఖాళీల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయడంలో ఎందుకు జాప్యం జరుగుతుందని ఆయన ప్రశ్నించారు. శనివారం సాయంత్రానికి ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించారు. 60 వేల ఖాళీలను పక్కాగా నమోదు చేయాలని సూచించారు. ఉద్యోగ విరమణతో వచ్చిన ఖాళీలతో సహా మే 31 నాటికి ఖాళీ పోస్టులు, తప్పనిసరి బదిలీల వల్ల వచ్చే ఖాళీలు, టీచర్ల పునర్విభజన వల్ల వచ్చే ఖాళీలు, ఏడాది అంతకుపైగా అనధికారికంగా పాఠశాల విధులకు గైర్హాజరవుతున్న వారు, స్టడీ లీవ్‌లో వెళ్లిన వారి స్థానాలు, పొరుగు సేవలు కింద ఇతర విద్యా సంస్థల్లో పనిచేస్తున్న వారి స్థానాలు ఖాళీలుగా చూపించాలన్నారు. ఆ వివరాలను ఒకటికి రెండు సార్లు ధ్రువీకరించుకున్నాకే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఖాళీల విషయంలో తేడా వస్తే సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా హైస్కూలు హెడ్మాస్టర్లతో జూమ్ మీటింగ్‌లో మాట్లాడుతూ ఉపవిద్యాధికారులకు అందుబాటులో ఉండి తమ పాఠశాలల్లోని ఖాళీల వివరాలు తెలియజేయాలన్నారు. ఆ వివరాల ధ్రువీకరణకు ఒంగోలు డీఆర్‌ఆర్‌ఎం హైస్కూలుకు హాజరు కాని ఇద్దరు ఎంఈవోలపై ఆగ్రహం వ్యక్తం చేసి సాయంత్రంలోపు ఒంగోలు వచ్చి ఖాళీల వివరాలను ధ్రువీకరించాలని ఆదేశించారు. ఖాళీల వివరాలు ధ్రువీకరణ, ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో డీఈవో కిరణ్‌కుమార్, ఒంగోలు ఎంఈవో కిషోర్‌బాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఘోర రోడ్డు ప్రమాదం

పలకరాళ్లతో వెళుతున్న మినీలారీ బోల్తా

- రాళ్ల కిందపడి ముగ్గురు కూలీలు మృతి
- వాడరేవు-పిడుగురాళ్ల రోడ్డులో ఘటన
- మృతుల్లో బావా బామ్మరిది

వివరాలు మెయిన్‌లో

రైతుకు ఊతం

ఆన్‌లైన్‌లో భూసార పరీక్షా ఫలితాలు

సాగుకు చేయూత ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వ చర్యలు

- జిల్లాలో ఈ ఏడాది 34,295 నమూనాల లక్ష్యం
- సుమారు లక్షా 75వేల ఎకరాల్లో భూస్థితిపై స్పష్టత
- ఫలితాలకు అనుగుణంగా సాగుతో అధిక దిగుబడులు
- గత వైసీపీ ప్రభుత్వంలో అటకెక్కిన వ్యవహారం



నేల ఆరోగ్యంగా ఉంటేనే అందులో వేసే పంటలు బాగా పండుతాయి. అధిక దిగుబడులు వచ్చి లాభాలు లభిస్తాయి. అందుకు భూమి ఆరోగ్య పరిస్థితి తెలియాలి. అందుకోసం మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షలు నిర్వహించాలి. ఆ ఫలితాలు రైతులకు తెలియజేసి తదనుగుణంగా సూక్ష్మపోషకాలు, ఇతర ఎరువుల వినియోగం ద్వారా మంచి రాబడులు పొందేలా వారికి అవగాహన కల్పించాలి. ఇలాంటి కీలకమైన భూసార పరీక్షల గురించి గత వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రస్తుత ప్రభుత్వం దీనిపై ప్రత్యేక దృష్టిసారించింది. సాగుకు ఊతం ఇచ్చేలా చర్యలు చేపట్టింది.

ఒంగోలు, మే 10 (ఆంధ్రజ్యోతి) : 2014-19 మధ్య కాలంలో ఇటు రాష్ట్రంలో టీడీపీ, అటు కేంద్రంలో ఎన్‌డీఏ ప్రభుత్వాలు నేల ఆరోగ్యానికి అత్యంతప్రాధాన్యం ఇచ్చాయి. దేశవ్యాప్తంగా సాగు భూమి అంతటికీ పరీక్షలు నిర్వహించాయి. ఐదు ఎకరాలకు ఒక నమూనా వంతున జిల్లాలోని మొత్తం ఆరున్నర లక్షల ఎకరాల సాగు భూమికి ఈ తరహా పరీక్షలు చేశారు. మూడేళ్లలో అలా మొత్తం భూమికి పరీక్షలు నిర్వహించి కార్డులు అందజేశారు. సాధారణంగా మూడేళ్ల వ్యవధిలో సాగు చేసే పంటలు, ఎరువులు ఇతరత్రా వాడకంతో భూసారంలో మార్పులు చోటుచేసుకొంటుంటాయి. దీంతో మూడేళ్లకు ఒకసారి భూసార పరీక్షలు నిర్వహిస్తారు. కనీసం ఐదేళ్లకు అయినా చేస్తే కొంత మెరుగ్గా ఉంటుంది. అయితే గత వైసీపీ ప్రభుత్వం దాని గురించి పట్టించుకోకుండా రైతులను గాలికొదిలేసింది.

గత ఏడాది నుంచి పునఃప్రారంభం

ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరిగి భూసార పరీక్షలపై దృష్టి సారించింది. గత ఆర్థిక సంవత్సరం (2024-25)లో జిల్లాలో 25,500 నమూనా పరీక్షలు నిర్వహించింది. సగటున ఐదేసి ఎకరాలకు ఒక నమూనా అనుకుంటే సుమారు లక్షా 27వేల ఎకరాలకు సంబంధించి పరీక్షలు చేసి రైతులకు ఆ ఫలితాలను వివరించింది. ప్రస్తుత ఏడాది లక్ష్యం మరింత పెంచి 34,295గా నిర్ణయించింది. జిల్లాలోని ఆయా నియోజకవర్గాల వారీ చూస్తే గరిష్ఠంగా కనిగిరి నియోజకవర్గంలో ఈ ఏడాది 5,344 మట్టి నమూనాలు లక్ష్యంగా ఉన్నాయి. కొండపిలో 5,010, గిద్దలూరులో 4,899, ఎర్రగొండపాలెంలో 4,792, దర్శిలో 4,396, సంతనూతలపాడులో 4,063, మార్కాపురంలో 3,896, ఒంగోలు నియోజకవర్గంలో 1,893 పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించింది.



మట్టి నమూనాలను పరీక్షిస్తున్న వ్యవసాయ సిబ్బంది

ఇప్పటికే సగం మట్టి నమూనాల సేకరణ పూర్తి

జిల్లా అంతటా గ్రామాల్లో ముమ్మరంగా మట్టి నమూనాల సేకరణ జరుగుతోంది. మండల స్థాయిలోని వ్యవసాయ అధికారులు, ఎంపీఈవోలు, రైతుసేవా కేంద్రాల్లో ఉండే వ్యవసాయశాఖ క్షేత్రస్థాయి సిబ్బంది ఆ పనిలో నిమగ్నమై ఉన్నారు. ఆ నమూనాలను ఒంగోలులోని వ్యవసాయ భూసార పరీక్ష కేంద్రంలోని లేబొరేటరీలో పరీక్షించి భూసార వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. ఇప్పటికే లక్ష్యంలో సగానికి పైగా మట్టి నమూనాలు సేకరించినట్లు తెలుస్తోంది. 30శాతం వరకూ పరీక్షలు కూడా పూర్తయినట్లు సమాచారం. భూసార పరీక్షలు మొత్తం పంటల సాగులో అత్యంత ప్రధానమైనవి రైతులు ముందుకు వచ్చి చేయించుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎస్. శ్రీనివాసరావు సూచించారు.

ఆర్‌ఎస్‌కే యూనిట్‌గా లక్ష్యం


గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతు సేవా కేంద్రాలు యూనిట్‌గా ఒక్కో దాని పరిధిలో కనీసం 56 నమూనాలు సేకరించి పరీక్షలు చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. అంతేకాక మట్టి నమూనా పరీక్ష ఫలితాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. దీని వల్ల భూయజమాని ఒక్కరికే కాకుండా ఆ ప్రాంతంలో భూమి ఉన్న ప్రతి ఒక్కరూ తెలుసుకొనే అవకాశం ఉంటుంది. ఇతర ప్రాంతాలవారు భూముల కొనుగోళ్లకు, కౌలుకు తీసుకొనేందుకు ఉపయుక్తంగా ఉంటుంది. జూన్ నుంచి ఖరీఫ్ సీజన్ ప్రారంభంకానున్న నేపథ్యంలో ఈలోపు జిల్లాలో నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తిచేయాలని వ్యవసాయ అధికారులు నిర్ణయించారు.

కొలుపుల నిర్వహణపై కొట్లాట

- ఓ వర్గంపై మరోవర్గం దాడి
- అనంతరం ఆత్మహత్యాయత్నం
- చికిత్స పొందుతున్న ఇరువర్గాలు
- జీజీహెచ్‌కు తరలింపు

అంకమ్మ దేవర కొలుపుల నిర్వహణపై ఆలయ కమిటీ భాగస్తుల మధ్య నెలకొన్న వివాదం చినికిచినికి గాలివానగా మారి మొదట కొట్లాట, ఆపై ఆత్మహత్యాయత్నానికి దారితీసింది. కొలుపుల నేపథ్యంలో ఓ వర్గం వారు మరోవర్గంపై దేవాలయం వద్దే దాడికి పాల్పడ్డారు. అనంతరం తమతో తెచ్చుకొన్న గడ్డిమందు తాగారు. ఈ ఘటన మండల కేంద్రమైన నాగులుప్పలపాడులో శనివారం చోటుచేసుకొంది.

నాగులుప్పలపాడు, మే 10(ఆంధ్రజ్యోతి): నాగులుప్పలపాడు గ్రామంలో నివశించే వారితో పాటు బయటి ప్రాంతంలో ఉంటున్న వడ్డెర కులస్తులు కమిటీగా ఏర్పడి చాలా ఏళ్ల నుంచి వారి కులదైవం గ్రామంలోని అంకమ్మ, రేణుకమ్మ తల్లి కొలుపులు వైభవంగా నిర్వహిస్తుంటారు. ఈక్రమంలో ఈనెల 10 నుంచి 17 వరకు కొలుపులు జరగాల్సి ఉంది. అమ్మవార్ల బంగారు నగలు, నగదు విషయంలో నెలకొన్న వివాదంతో రెండు వర్గాలుగా విడిపోయారు. ఈక్రమంలో కొలుపులు నిర్వహించే విషయంలో నీలినీడలు కమ్ముకున్నాయి. బయటి ప్రాంతంలో నివసిస్తున్న ఓ వర్గానికి చెందిన గుంజి నరసింహారావు, వెంకటరావు, గోపి, రత్తయ్య, తన్నీరు శ్రీనివాసరావు తదితరులు స్థానికులతో కలిసి ఎలాగైనా కొలుపులు నిర్వహించుకోవాలని ప్రయత్నంలో ఉన్నారు. వారి ఆధిపత్యాన్ని వ్యతిరేకిస్తున్న స్థానికంగా నివశించే మరోవర్గానికి చెందిన గుంజి శ్రీను, కొండయ్య, అయ్యవారు, వీరనారాయణ, అంకమ్మ శనివారం వారిపై దేవాలయం వద్దే దాడికి పాల్పడ్డారు. అనంతరం తమ వెంట తెచ్చుకొన్న గడ్డి మందును తాగారు. విషయం తెలిసి తన సిబ్బందితో అక్కడికి చేరుకొన్న ఎస్ఐ శ్రీకాంత్ ఇరువర్గా లను చెదరగొట్టి ఆత్మహత్యాయత్నం చేసిన వారితోపాటు గాయపడిన వారిని చికిత్స నిమిత్తం 108లో ఒంగోలు జీజీహెచ్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వారి వర్గీయులు స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ మరో వర్గానికి కొమ్ముకాస్తున్నారని ఆరోపిస్తూ రోడ్డుపై బైటా యించారు. ఎస్ఐకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దాంతో అక్కడ ఉన్న పోలీసులు ఇరువర్గాలను స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించి కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం గొడవలు పెరగకుండా ఉండేందుకని వారిని మద్దిపాడు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గ్రామంలో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకోకుండా అంకమ్మతల్లి దేవాలయం వద్ద పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. ఆత్మహత్య యత్నం చేసిన వారి పరిస్థితి ప్రస్తుతం నిలకడగానే ఉన్నట్లు సమాచారం.



చికిత్స పొందుతున్న వారు

వైద్యశాఖలో సెలవులు రద్దు

వెంటనే విధుల్లో చేరాలని ఉత్తర్వులు జారీ

ఒంగోలు కలెక్టరేట్, మే 10 (ఆంధ్రజ్యోతి): వైద్యఆరోగ్యశాఖ పరిధిలోని పనిచేస్తున్న వైద్యాధికారులు, నర్సులు, ఇతర ఉద్యోగుల సెలవులను రద్దుచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని వ్యతిరేకిస్తూ భారత ప్రభుత్వం పాకిస్థాన్‌లోని ఉగ్రవాద సంస్థలను ఏరిపారేసేందుకు యుద్ధం చేస్తున్న విషయం తెలిసింది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ కూడా భారతదేశంపై దాడులు చేసే ప్రమాదం ఉందని ఇంటెలిజెన్స్ హెచ్చరికల నేపథ్యంలో పలు సంస్థలను కేంద్రప్రభుత్వం అప్రమత్తం చేసింది. ఈ నేపథ్యంలో ప్రధానంగా వైద్య ఆరోగ్యశాఖలో పనిచేసే వైద్యాధికారులు, ఇతర ఉద్యోగులు సెలవుల్లో ఉంటే వాటిని వెంటనే రద్దు చేసి విధుల్లో చేరాలని ఉత్తర్వులు జారీచేశారు. ఏదైనా అవసరం ఉండి సెలవులు పెట్టినా మంజూరు చేయవద్దని ఆ ఉత్తర్వుల్లో ఆదేశించారు. వైద్యాధికారులు ఇతర సిబ్బంది 24గంటల పాటు వైద్యశాలల్లో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. తదనుగుణంగా జిల్లాలో సెలవుల్లో ఉన్న వైద్యాధికారులు, ఇతర సిబ్బంది వెంటనే విధుల్లో చేరాలని జిల్లా అధికారులు కూడా సర్క్యులర్‌ను జారీ చేశారు.

సచివాలయానికి వెళితే చంపేస్తారు!

- సెక్రటరీల నిర్లక్ష్యంతో మ్యాపింగ్‌లో తప్పులు
- బతికుండానే మృతులుగా నమోదు
- న్యాయం చేయాలంటున్న అర్జీదారులు

ఒంగోలులోని గద్దలగుంటకు చెందిన ఒక మహిళ రైస్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకునేందుకు సమీపంలోని సచివాలయానికి వెళ్లింది. అక్కడి కార్యదర్శి ఆన్‌లైన్‌లో పరిశీలిస్తే ఆమె చనిపోయినట్టు కనిపిస్తోంది. ఆ విషయం తెలిసి సదరు మహిళా అవాక్కయ్యింది.

పౌరసేవలను ప్రజల వద్దకే తీసుకొచ్చేందుకు ఏర్పాటు చేసిన సచివాలయాల్లో సిబ్బంది నిర్లక్ష్యంతో అర్జీదారులు నానా అవస్థలు పడుతున్నారు. కుటుంబ సభ్యుల వివరాలన్నీ ఆన్‌లైన్‌లో మ్యాపింగ్ చేయడంలో తప్పులుతడకల కారణంగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఏకంగా బతికి ఉన్నవారినే చనిపోయినట్లుగా ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో షాక్ అవుతున్నారు. సచివాలయాల్లో సెక్రటరీల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని తెలుస్తోంది. తప్పుల సవరణకు ఆన్‌లైన్‌లో ఆప్షన్ లేకపోవడంతో తామేమీ చేయలేమని అధికారులు చేతులెత్తేయడంతో బాధితులు లబోదిబోమంటున్నారు.



ఒంగోలు, కార్పొరేషన్, మే 10 (ఆంధ్రజ్యోతి) : ఒంగోలు నగర పరిధిలో ఆయా డివిజన్‌లలో 70 సచివాలయాలు ఉండగా, ఒక్కో సచివాలయంలో పది మంది ఉద్యోగులు చేస్తున్నారు. అయితే ప్రతి సచివాలయంలోనూ ప్రజా సమస్యల పెండింగ్‌లోనే కనిపిస్తున్నాయి. రేషన్ కార్డులో పేర్లు నమోదు చేయమంటే తల్లి పేరుకు కూతురు ఆధార్ నెంబరు లింక్ చేయడంతో ఆ కుటుంబంలో సంక్షేమ పథకాలు అన్నీ నిలిచిపోయాయి. తాజాగా సెక్రటరీల నిర్లక్ష్య భాగోతం వెలుగులోకి వచ్చింది. నగరానికి చెందిన ఓ మహిళ గద్దలగుంట-1 సచివాలయంలో మ్యాపింగ్ కావాల్సి ఉంది. అయితే వారి కుటుంబ సభ్యుల్లో నలుగురు ఉండగా, ముగ్గురు మాత్రమే మ్యాపింగ్ అయ్యారు. దీంతో తల్లి పేరు మ్యాపింగ్ కాకపోవడంతో సమస్య ఎక్కడ? ఏమైంది? అని పరిశీలించగా, ఒంగోలు నివాసి అయిన సదరు మహిళ పేరు ఒంగోలు మండల రూరల్ పరిధిలోని చేజర్ల సచివాలయంలో మ్యాపింగ్ అయింది. అయితే అక్కడ నుంచి తాను నివసించే ఒంగోలుకు మార్పు చేసుకోవాలని భావించగా, సెక్రటరీల నిర్వాకం అప్పుడు తెలిసింది. తీరా ఆన్‌లైన్‌లో చూడగా ఆమె మరణించినట్టుగా తేల్చేరారు.

వాస్తవానికి వ్యక్తి వివరాలు తెలియనప్పుడు మైగ్రేషన్ లేదా హోల్డ్‌లో పెట్టాలి. లేదా ఆధార్ నెంబర్ ఆధారంగా అడ్రస్ కలిగిన సచివాలయానికి సమాచారం అందించాలి. అదీ కుదరనపుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి సలహా మేరకు చేయాల్సిన సెక్రటరీలు ఏకంగా చనిపోయినట్లు నిర్ధారించేశారు. దీంతో సదరు మహిళ ఏమి చేయాలో తెలియక సచివాలయ అధికారిని ప్రశ్నించగా 'తప్పు ఎక్కడ జరిగిందో తెలియడం లేదు. పరిశీలిస్తాం' అంటూ కొన్ని రోజులుగా కాలయపన చేస్తున్నారు.

బతికి ఉండి కూడా చనిపోయినట్టే ఉండటంతో బాధితురాలు కనీసం తాను మరణించినట్లు డెత్ సర్టిఫికెట్ అయినా ఇవ్వండంటూ సచివాలయం చుట్టూ తిరుగుతోంది. దీనిపై సచివాలయ సెక్రటరీ మాట్లాడుతూ ఇటీవల కాలంలో జరిగిన ఓ సర్వేలో పేర్లు నమోదులో పొరపాట్లు జరిగినట్టు ఉందని, మీరే కాదు... ప్రతిరోజు ఎవరో ఒకరు ఇదే సమస్యపై వస్తున్నారని, కానీ ఆన్‌లైన్‌లో మార్పునకు ఆప్షన్ లేని కారణంగా తామేమీ చేయలేపోతున్నామని సమాధానమిస్తున్నారు. మొత్తంగా ఒంగోలు నగరంలో డెబ్బై సచివాలయాల్లో ఒక్కో సచివాలయంలో 5 నుంచి పది లోపు మృతులుగా నమోదు చేసినట్లు సమాచారం. దీనిపై జిల్లాస్థాయి ఉన్నతాధికారులు దృష్టి సారించి, బతికి ఉన్నవారిని మరణించినట్లుగా నమోదు చేయడంతో ఎదురైన సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతున్నారు.



శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం దినదినాభివృద్ధి చెందుతున్న ప్రస్తుత డిజిటల్ యుగంలో సామాజిక మాధ్యమాలు సమాచార విప్లవానికి ఊపిరిలూదుతున్నాయి. ఎప్పుడో తెగిపోయిన బంధాలను మళ్లీ ముడివేసుకోవడానికి, కొత్త స్నేహితులను పెంచుకోవడానికి ఇంటర్నెట్‌లో ఫేస్‌బుక్, ట్విట్టర్, వాట్సాప్ వంటివి బాగా దోహదపడుతున్నాయి. ఇపుడు వాట్సాప్ స్మార్ట్‌ఫోన్ వినియోగదారులకు విడదీయరాని బంధంగా మారింది. ఏదైనా సమాచారాన్ని ఇతరులతో పంచుకోవాలన్నా, ఫొటోలు పంపాలన్నా క్షణాల్లో జరిగిపోతున్నాయి. మాట్లాడే వ్యక్తి ఎదుట లేకపోయినా, ఒకే సమయంలో స్నేహితులందరూ ఒకేచోట ఉన్నట్లుగా మాట్లాడుకోవడం ఇపుడు సర్వసాధారణమైంది.

- కూలీల నుంచి వ్యాపారుల వరకు వాట్సాప్ గ్రూపులు
- పోలీసు, పురపాలక, వ్యవసాయ రంగాలలో 'డ్రోన్'లు
- పనిలో వేగం, లక్ష్యాల సాధనకు సులభతరం

● నేడు అంతర్జాతీయ సాంకేతిక పరిజ్ఞాన దినోత్సవం

అరచేతిలో ఆధునిక సాంకేతికత



ఒంగోలు, కార్పొరేషన్, మే 10 (ఆంధ్రజ్యోతి) : చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు, ప్రత్యేకించి యువత అందరి చేతుల్లోనూ స్మార్ట్ ఫోన్ కామన్ అయిపోంది. మరోవైపు పురపాలకశాఖ ఆధ్వర్యంలో దోమల నివారణకు ఆయిల్స్ బాల్స్ విడుదల, ఫాగింగ్, ఇతరత్రా పారిశుధ్య పనుల కోసం డ్రోన్‌ల సహాయంతో ఆధునికతను అందిపుచ్చుకుంటుండగా, మరోవైపు నేరస్థుల కదలికలు, శివారు ప్రాంతాలలో జరిగే అసాంఘిక కార్యకలాపాలను గుర్తించేందుకు, నేర నియంత్రణకు డ్రోన్ విధానం సులభతరమైంది. ఇదిలా ఉంచితే అత్యంత ముఖ్యమైన వ్యవసాయ రంగంలో కూడా ఆధునిక విధానం అడుగు పెట్టేసింది. పంట పొలాలకు పురుగు మందు కొట్టే విధానం కూడా అందుబాటులోకి వచ్చేసింది. దీంతో ఆధునిక సాంకేతిక అరచితేలోకి చేరడంతో పనిలో వేగం, లక్ష్య సాధన సులభతరంగా మారిపోయింది. నేడు అంతర్జాతీయ సాంకేతిక దినోత్సవం సందర్భంగా ఆంధ్రజ్యోతి కథనం.

బిజినెస్ ప్రమోషన్ కోసం..

వాట్సాప్ ఇపుడు బిజినెస్ అవసరాలను కూడా తీర్చుతోంది. కూలీల వద్ద నుంచి ఉద్యోగుల వరకు ఇది పెద్ద సమాచార వారధిగా మారింది. కంపెనీలో సేల్ టీం దగ్గర నుంచి అన్నీ విభాగాల వారు వాట్సాప్‌ను చక్కగా ఉపయోగించుకుంటున్నారు. వాట్సాప్ గ్రూప్‌లో 250 మంది వరకు చోటు ఉంటుంది. దీంతో మేనేజర్ స్థాయి నుంచి కింది స్థాయి ఉద్యోగి వరకు ఒక గ్రూప్‌గా ఏర్పాటు చేసుకొని కమ్యూనికేట్ చేసుకుంటూ పనిలో వేగాన్ని, లక్ష్యాలను సాధిస్తున్నారు.



కస్టమర్లతో సంప్రదింపుల కోసం..

నేడు వాట్సాప్ వినియోగం వ్యాపార సంస్థలకూ ఉపయోగకరంగా మారింది. షాపులకు వచ్చే కస్టమర్లను, అందులో ముఖ్యమైన కస్టమర్ల నెంబర్లు స్వీకరించి, తమ దుకాణంలో కొత్త ఐటమ్స్, అదేవిధంగా ఆఫర్‌లు, పండుగలు, పబ్బాలకు శుభాకాంక్షలతో ఆకర్షించుకుంటున్నారు. దీంతో వారి మధ్య స్నేహభావం పెంపొందడమే కాకుండా వ్యాపారాభివృద్ధికి ఎంతో ఉపయోగకరంగా మారింది. మార్కెట్ ప్రమోషన్స్ కోసం, కస్టమర్ల అభిప్రాయాల సేకరణకు, ఉత్పత్తుల సమాచారాన్ని తెలియజేసేందుకు వీలుగా వాటిపై వాట్సాప్‌తో మరింత దగ్గరవుతున్నారు.

వైద్యసేవల కోసం..

డాక్టర్స్ అపాయింట్‌మెంట్ బుకింగ్‌కు వాట్సాప్ ఓ సాధనమైంది. అలాగే ఆరోగ్య సమస్యలపై వైద్యులసూచనలు, సలహాలకు కూడా వాట్సాప్ వేదికగా మారింది. ఫార్మసి స్టోర్స్‌కు సంబంధించి వాట్సాప్‌నెంబరు, ప్రిస్క్రిప్షన్ పంపితే చాలు కోరుకున్న మందులు ప్యాకింగ్‌తో ఇంటికి చేరుతున్నాయి.

ఫుడ్ ఆర్డర్ కోసం...

రెస్టారెంట్‌లలో ఫుడ్ ఆర్డర్స్, శుభకార్యాలలో క్యాటరింగ్‌కోసం అంతా ఇపుడు వాట్సాప్‌తో ముడిపడి ఉంది. సంబంధిత క్యాటరింగ్ యజమానిని నేరుగా కలిసి చెప్పడం పూర్వంరోజుల్లో ఉండేది. ఇపుడు అంతా స్పీడుఅయింది. కావలసిన ఆహారపదార్థాలను వాట్సాప్ ద్వారా మెసేజ్ చేస్తే చాలు. వాటి యొక్క ధర, ఎంతమందికి, ఎపుడు, ఎలా ? అనేవి వాట్సాప్ లోనే సమాధానాలు దొరుకుతున్నాయి. ఇక రోజువారీ కూలీలపై ఆధారపడే చేతి వృత్తుల వారు సైతం వాట్సాప్‌ని విపరీతంగా ఉపయోగిస్తున్నారు. ఎలక్ట్రీషియన్, ప్లంబర్, గృహ నిర్మాణాలకు సంబంధించి బేల్దారిమేస్త్రీలు, వాట్సాప్ గ్రూప్‌లుగా తయారవుతున్నారు. సాధారణంగా మెట్టుమీద కూలీలు కుప్పలు తెప్పలుగా ఉంటూ, ఏ రోజు కూలీ కోసం ఆరోజు ఎదురుచూస్తుంటారు. అయితే ఇపుడు కాస్తంత పేరున్న బేల్దారి మేస్త్రీ తన వద్ద కూలీల కోసం ఓ వాట్సాప్ గ్రూప్‌ను ఏర్పాటు చేసుకుని, పని ఉందనుకుంటే అందులో సమాచారాన్ని పొందుపరచడం, పనిచేయాల్సిన ప్రదేశాన్ని తెలియజేస్తారు. దీంతో ఒకపుడు యువత ముచ్చట్లు, కాలక్షేపం కోసం కబుర్లకే ఉపయోగించే వాట్సాప్ ఓ ఉపయోగకరమైన సాధనంగా మారింది.

పూర్వ విద్యార్థుల కలయిక కోసం

ఎపుడో గడిచిపోయిన రోజులు.. 20, 30 సంవత్సరాల క్రితం కలిసి చదువుకున్న స్మృతులు.. అయితే అప్పట్లో సెల్‌ఫోన్‌లు లేవు, ఆండ్రాయిడ్ ఫోన్‌లు అంతకన్నా లేవు.. ఆ తర్వాత చదువులు ముగిశాక ఉద్యోగాలు, ఉపాధి కోసం స్కూలు, కాలేజీలను వదిలేసిన రోజులు గుర్తున్నాయే తప్ప ఎక్కడున్నారో తెలియదు. కానీ వారందరినీ ఒక్కటి చేస్తుంది వాట్సాప్ గ్రూప్ ఒకరు, ఇద్దరు కలిస్తే చాలు.. ఒకరి నుంచి ఒకరికి ఇలా అందరూ మళ్లీ ఒక్కటవుతున్న రోజులు ఇవీ.. అంతే కాదు పూర్వ స్నేహితులతో కలిసి వివిధ సమాజ సేవా కార్యక్రమాలు, వారి ఇళ్లలోని శుభకార్యాలకు అందరూ ఒకటై బంధువులుగా మిగులుతున్నారు.

ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో

ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లోనూ వాట్సాప్ వినియోగం పెరిగిపోయింది. ప్రభుత్వ జీవోలు, ఉత్తర్వులు, అదేవిధంగా అధికారుల క్యాంపులు, సమావేశాలకు వాట్సాప్ వినియోగం పెరిగిపోయింది. వాటితోపాటు వివిధ యూనియన్‌లు కూడా వాట్సాప్‌ను వినియోగిస్తూ తమ సంఘాలను మరింత బలోపేతం చేసుకుంటున్నారు. మొత్తంగా ప్రతి ఒక్కరి చేతిలో ఆండ్రాయిడ్ మొబైల్‌తో వాట్సాప్ ముచ్చట్లలో మునిగి తేలుతున్నారు.

మొదటి తప్పుగా పరిగణించి న్యాయం చేయండి

● కమిషనర్‌ను కోరిన వైద్యాధికారుల సంఘం నాయకులు


వైద్యశాఖ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ప్రాథమిక వైద్యాధికారుల సంఘం నాయకులు

ఒంగోలు కలెక్టరేట్, మే 10 (ఆంధ్రజ్యోతి) : ముఖ ఆధారిత హాజరుకు ఐఫోన్ ట్యాంపరింగ్‌ను మొదటి తప్పుగా పరిగణించి వైద్యాధికారులకు న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక వైద్యాధికారుల సంఘం నాయకులు కోరారు. వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ వీరపాండ్యన్‌ను కలిసి సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రాహుల్ ఆధ్వర్యంలో సమస్యను విన్నవించారు. ముఖహాజరులో కొంత మంది మెడికల్ ఆఫీసర్లు ట్యాంపరింగ్ చేశారని అన్నారు. దీన్ని మొదటి తప్పుగా భావించి మెడికల్ ఆఫీసర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని, అందువల్ల వైద్యాధికారులకు న్యాయం చేయాలన్నారు. అదే విధంగా మెడికల్ ఆఫీసర్లు, వైద్యాధికారులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, ఆయా సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని కమిషనర్‌ను కోరారు. ఆయాఅంశాలపై స్పందించిన కమిషనర్ వీరపాండ్యన్ సంఘం ఇచ్చిన వినతిని పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం హెల్త్ డైరెక్టర్ పద్మావతిని కూడా కలిసి సమస్యను వివరించారు.

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

● నిమిషం లేటైనా నో ఎంట్రీ ● పరీక్షా కేంద్రాల్లో సెల్‌ఫోన్లు నిషేధం

ఒంగోలు విద్య, మే 10 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో సోమవారం నుంచి జరగనున్న ఇంటర్మీడియెట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆర్‌ఐవో సైమన్ విక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల చీఫ్‌లు, సూపరింటెండెంట్లతో శనివారం జూమ్ మీటింగ్ ద్వారా పరీక్షల నిర్వహణపై దిశా నిర్దేశం చేశారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9నుంచి 12 గంటల వరకు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులకు 46 కేంద్రాలు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు 27 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు నిమిషం లేటైనా పరీక్షకు అనుమతించమన్నారు. విద్యార్థులు హాల్‌టిక్కెట్లను ఇంటర్ బోర్డు వెబ్‌సైట్ నుంచి, ఇంటర్నెట్ ద్వారా, మనమిత్ర యాప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీకెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అందువల్ల పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని సైమన్ విక్టర్ ఆదేశించారు. చీఫ్‌లు, డిపార్ట్‌మెంట్ అధికారులు, ఇన్విజిలేటర్లు, పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది, స్క్వాడ్ అధికారులు సెల్‌ఫోన్లను పరీక్షా కేంద్రాల్లోకి తీసుకెళ్లరాదన్నారు.

నగరంలో 'చెత్త బాదుడు'!

● ఇంటికి రూ.50 వసూలు చేస్తున్న ప్రైవేటు కార్మికులు ● అసహనం వ్యక్తం చేస్తున్న ప్రజలు

ఒంగోలు (కార్పొరేషన్), మే 10 : ఒంగోలు నగరంలో పారిశుధ్యం పెద్ద సమస్యగా మారింది. ఒకవైపు నగరంలోని వీధులు కంపుమయంగా మారగా, మరోవైపు ఇంటింటి చెత్త సేకరణకు ప్రైవేటు కార్మికులు అనధికారికంగా డబ్బులు వసూలు బాదుడు ఎక్కువైంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇంటింటి చెత్త సేకరణకు చెత్తపై పన్ను విధించగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెత్తపై పన్ను రద్దు చేసింది. దీంతో నగర ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అయితే తాజాగా నగరంలో అనధికారికంగా చెత్తపై డబ్బులు వసూలు చేయడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ అంశంపై ఇప్పటికే ఈనెల 6వ తేదీన జరిగిన కౌన్సిల్ పాలకవర్గ సమావేశంలో పలువురు కార్పొరేటర్లు సమావేశంలో లేవనెత్తారు. ఒంగోలు కార్పొరేషన్‌లో 708 మంది పారిశుధ్య కార్మికులు ఉండగా, అదనంగా మరో 150 మంది కార్మికులుగా పనిచేస్తున్నారు. నగరాన్ని సుందరంగా తీర్చి దిద్దాలని, పారిశుధ్యంపై ఎలాంటి ఫిర్యాదులూ రాకూడదని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సైతం ఆదేశించినా, కొందరి తీరు మారడం లేదు. ఇటీవల కర్నూలు రోడ్డులో కొందరు పారిశుధ్య కార్మికులు ఇంటింటి చెత్త సేకరణకు రావడంతో తమకు ఎలాంటి జీతాలు లేవని, ప్రతి ఇంటి నుంచి రూ.50 ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేయడంతో ప్రజలు మండిపడ్డారు. ఒకవైపు కార్పొరేషన్ అధికారులు చెత్త సేకరణకు డబ్బులు ఇవ్వాల్సిన పనిలేదని చెబుతుండగా, కొందరు కార్మికులు వసూలు చేయడం దారుణంగా ఉందని వాపోతున్నారు. కొందరు పేదల ఇళ్ల ఇంటి పన్ను ఏడాదికి రూ.400 ఉండగా, చెత్తపై రుసుము ఏడాదికి రూ.600 చెల్లించాల్సి పరిస్థితి ఉందని పలువురు వాపోతున్నారు.


కల్యాణంలో లక్ష్మీపద్మావతి సమేత వేంకటేశ్వరుడు


వేంకటేశ్వరునికి సంప్రోక్షణ నిర్వహిస్తున్న అర్చకులు

శాస్త్రోక్తంగా అష్ట బంధన మహా సంప్రోక్షణ

మార్కాపురం వన్‌టౌన్, మే 10 (ఆంధ్రజ్యోతి) : గుండ్లకమ్మ నదీ తీరానా ఉన్న శ్రీలక్ష్మీ పద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో అష్ట బంధన మహా సంప్రోక్షణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఏవీకే నరసింహాచార్యులు మాట్లాడుతూ.. అష్ట బంధన మహాసంప్రోక్షణ 12 సంవత్సరాలకోసారి నిర్వహిస్తారని, స్వామివారికి దివ్య తేజస్సు కలగడం కోసం ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేస్తామని చెప్పారు. వేంకటేశ్వరుని మూలవిరాట్‌కు ప్రత్యేక పూజల అనంతరం లక్ష్మీ పద్మావతి సమేత వేంకటేశ్వరుని ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి వైభవంగా శాంతి కల్యాణం నిర్వహించారు. స్వామి మూలవిరాట్ నిజరూప పాదస్పర్శ దర్శనాన్ని భక్తులకు కల్పించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు చెక్కా మాలకొండ నరసింహారావు ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం

ప్రభుత్వ ఆశయాలకు ఈవోపీఆర్‌డీలు తిలోదకాలు

పన్నుల వసూళ్లు, ఇతర పథకాల అమలులో నిర్లిప్తత

ఏడు మండలాల్లో ఖాళీగా పోస్టులు

ఒంగోలు కలెక్టరేట్, మే 10 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామ పంచాయతీల బలోపేతంపై దృష్టి పెట్టగా అందుకు అనుగుణంగా పంచాయతీ కార్యదర్శులను సమన్వయం చేసి పనిచేయించాల్సిన మండల స్థాయిలో ఉండే విస్తరణాధికారులు(ఈవోపీఆర్‌డీ)లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఏదో పంచాయతీలకు మొక్కుబడిగా ఎప్పుడో ఒకసారి వెళ్లి హడావుడి చేయడం తప్ప ఇతర సమయాల్లో పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లాలో 38 మండలాలు ఉండగా 31 మండలాల్లో రెగ్యులర్ విస్తరణాధికారులు ఉండగా ఏడు మండలాలకు ఇన్‌చార్జీలతో కొనసాగుతున్నాయి. పక్క మండలాలకు చెందిన విస్తరణాధికారులకు ఇన్‌చార్జీలుగా బాధ్యతలు అప్పగించినా సరిగా స్పందిస్తున్న పరిస్థితి లేకుండా పోయింది. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలు నిర్వీర్యం కావడంతో వాటిని బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం అడుగులు వేసింది.

చెత్త సంపద కేంద్రాలు వినియోగంలోకి

పంచాయతీలకు ఆర్థికపరిపుష్టిని పెంపుదలతో పాటు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సంఘం నిధులతో పాటు ఆ పంచాయతీ పరిధిలో వివిధ రూపాల్లోరావాల్సిన పన్నులను వసూళ్లు చేసి గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. మరోవైపు గ్రామ పంచాయతీల్లో ఆదాయ వనరులను పెంపుదల చేసుకొనేందుకు వైసీపీ ప్రభుత్వంలో మూలనపడిన చెత్త సంపద కేంద్రాలను వినియోగంలోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకుంది. ఇలా పంచాయతీలకు పలు అంశాలపై ప్రభుత్వం దిశా నిర్దేశం చేసింది. ప్రధానంగా చెత్తతరలింపు, తాగునీరు, వాటర్ ట్యాంకులు శుభ్రం చేయడం, క్లోరినేషన్, రోడ్ల వెంట ఉండే చెత్త కుప్పలను తొలగింపు, ఆయా పంచాయతీలకు రావాల్సిన వివిధ రకాల పన్నులను వసూలు చేయడం వంటి వాటిని నిరంతరం పర్యవేక్షించి పంచాయతీ కార్యదర్శులకు దిశా నిర్దేశం చేయాల్సిన మండల విస్తరణాధికారులు అవేమీ తమకు పట్టవన్నట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. కలెక్టర్ తమీమ్ అన్సారియా గత నెల 25వతేదీన విస్తరణాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆ విషయం బహిర్గతమైందంటే ఇక స్థానికంగా పరిస్థితులు ఏ విధంగా ఉంటాయో అర్థం చేసుకోవచ్చు.



లక్ష్యానికి దూరంగా పన్నుల వసూలు

ప్రధానంగా కూటమి ప్రభుత్వం పంచాయతీల్లో ఆదాయ వనరులు పెంచుకొని స్థానిక అభివృద్ధి పనులు చేసుకొనేందుకు పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశాలు జారీ చేసింది. తదనుగుణంగా పంచాయతీరాజ్ కమిషనర్‌తో పాటు కలెక్టర్‌తమీమ్ అన్సారియా, జిల్లా పంచాయతీ అధికారి వెంకటనాయుడు అనేక సార్లు టెలికాన్ఫరెన్స్‌లు, వీడియో కాన్ఫరెన్స్‌లు ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేశారు. అయినా అనుకున్న లక్ష్యం మేరకు ఆ పన్నులు వసూలు చేయలేని పరిస్థితి ఏర్పడింది. పన్నుల వసూళ్లలో ఆరేడు మండలాల్లో మరి తక్కువగా వసూలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. మండలస్థాయిలో ఉండే మండల విస్తరణాధికారులు ప్రతిరోజు పంచాయతీ కార్యదర్శులను సమన్వయం చేసుకొని అటు అభివృద్ధి కార్యక్రమాలను, ఇటు పంచాయతీలకు రావాల్సిన ఆదాయాన్ని పెంచుకొనే విధంగా దిశా నిర్దేశం చేయాల్సిన విస్తరణాధికారులు అవేమి తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారంటే మండల స్థాయిలో వారి పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చాక ప్రతి అంశానికి సంబంధించిన సమాచారాన్ని వాట్సాప్ గ్రూపుల ద్వారా ఎప్పటికప్పుడు ఫార్వర్డ్‌చేస్తుంటారు. అటువంటి సమాచారాన్ని సకాలంలో పరిశీలించి గ్రామ పంచాయతీల్లో ఉండే కార్యదర్శులకు దిశా నిర్దేశం చేయాల్సిన విస్తరణాధికారులు పట్టించుకొని పరిస్థితి ఏర్పడింది. ఇలా సుమారు పది మండలాల్లో ఇటువంటి సమాచారాన్ని కూడా చూసుకొని విస్తరణాధికారులు ఉన్నారనే ఆరోపణలు ఉన్నాయి.

ఏడు మండలాలను వేధిస్తున్న కొరత

జిల్లాలో 38 మండలాలు ఉండగా 31 మండలాల్లో రెగ్యులర్ మండల విస్తరణాధికారులు ఉన్నారు. మరో ఏడు మండలాలకు విస్తరణాధికారులు లేకపోవడంతో సమీపంలోని మండలాలకు చెందిన విస్తరణాధికారులకు అదనపు బాధ్యతలు అప్పగించారు. అటువంటి మండలాల్లో ప్రభుత్వం ఆశయాలను అమలు చేసే విషయంలో వెనుకబడి ఉన్నారనే ఆరోపణలు ఉన్నాయి. త్రిపురాంతకం, పుల్లలచెరువు, యర్రగొండపాలెం, సీఎస్‌పురం, దర్శి, పీసీపల్లి, కొమరోలు మండలాల్లో విస్తరణాధికారుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆయామండలాలకు సమీప మండలాల విస్తరణాధికారులు ఇన్‌చార్జీలుగా కొనసాగుతున్నారు. రెగ్యులర్ అధికారుల కొరత వేధిస్తున్నది.

ఆర్టీసీ బస్సులో బంగారం చోరీ

కందుకూరు, మే 10(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సులో ప్రయాణికురాలి బంగారం వస్తువులు చోరీకి గురైన ఘటన శనివారం కందుకూరు ఆర్టీసీ బస్టాండ్‌లో జరిగింది. పోలీసులు, బాధితురాలి వివరాల మేరకు.. ప్రకాశం జిల్లా కనిగిరికి చెందిన మానస కందుకూరు నుంచి కనిగిరి వేళ్లే బస్సులో బూదనంపాడుకు వెళ్లేందుకు బస్సులోకి ఎక్కారు. బస్సులో రద్దీగా ఉండడంతో తన వెంట తెచ్చిన తన లగేజీ బ్యాగులను సర్దుకునే సమయంలో బ్యాగ్ తెరచి ఉండటం గమనించి పరిశీలించగా అందులో ఉండాల్సిన మూడున్నర సవర్ల బంగారం వస్తులు కనిపించలేదు. దీంతో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ప్రయాణికులతో సహా బస్సును గ్యారేజీలోకి తీసుకెళ్లి ఒక్కొక్కరిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

నేర పరిశోధనలో నైపుణ్యతను పెంచుకోవాలి

- ఎస్పీ దామోదర్
- ఆధారాల సేకరణపై పోలీసు అధికారులకు అవగాహన

ఒంగోలు క్రైం, మే10(ఆంధ్రజ్యోతి): నేర పరిశోధనలో నైపుణ్యత ఎంతో అవసరమని, దీనివల్ల నేరస్థులు శిక్షల నుంచి తప్పించుకోలేరని ఎస్పీ ఏఆర్.దామోదర్ తెలిపారు. కేసుల దర్యాప్తులో ఫోరెన్సిక్ ఎవిడెన్స్ సేకరణపై పోలీసు అధికారులకు శనివారం ఒంగోలులోని ఎస్పీ కార్యాలయంలో ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ మాట్లాడుతూ నేర పరిశోధనలో ప్రాథమిక ఆధారాలు సేకరణ చాలా ముఖ్యమన్నారు. సాక్ష్యాధారాలు సేకరించడంతో పాటు భద్రపరచడంలోను చాలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేరస్థులకు శిక్షపడేవిధంగా పరిశోధన చేయాలని, అందుకు అవసరమైన నైపుణ్యతను పెంపొందించుకోవాలని కోరారు. నేరం చేసిన ప్రతిఒక్కరికి శిక్షపడాలని చెప్పారు. అప్పుడే నేరాలకు పాల్పడేందుకు భయం ఏర్పడుతుందని, దీంతో నేరాలు తగ్గుముఖం పడతాయని పేర్కొన్నారు. నేరస్థలంలో సాక్ష్యాధారాలు సేకరణలో మెలకువలు పాటించాలని ఎస్పీ సూచించారు. అనంతరం ఫోరెన్సిక్ ఎవిడెన్స్ మేనేజ్‌మెంట్‌పై మంగళగిరి ల్యాబ్ నుంచి వచ్చిన నిపుణులు పి.కల్పన, కె.రవికుమార్, కె.శిరీష పలు విషయాలను పోలీసు అధికారులకు వివరించారు. డీఎన్‌ఏ, రక్తనమూనాల సేకరణ, మానవ అవయవాలు, వెంట్రుకలు సేకరణ, భద్రపరిచే అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్పీ కె.నాగేశ్వరరావు, డీఎస్పీ శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, నాగరాజు, సాయిఈశ్వర్, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర, డీసీఆర్‌బీ సీఐ దేవప్రభాకర్, ఐటీకోర్ టీమ్ సీఐ సూర్యనారాయణ, సీఐలు, ఎస్ఐ పాల్గొన్నారు.


ఫోరెన్సిక్ ఎవిడెన్స్‌పై జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎస్పీ దామోదర్

పొగాకు రైతు ఆత్మహత్యాయత్నం

- సాగుకు ముందు కొనుగోలుకు హామీ
- అనంతరం ముఖం చాటేసిన క్రాంటాక్టు కంపెనీ


ఆత్మహత్యకు యత్నించిన రైతు శ్యాంసన్ (ఫైల్)

దుద్దుకూరు(ఇంకొల్లు),మే 10,(ఆంధ్రజ్యోతి): ఓ ప్రైవేటు పొగాకు కంపెనీ ఉద్యోగి నిర్లక్ష్యవైఖరితో ఓ సన్నకారు కౌలురైతు ఆత్మహత్యకు యత్నించాడు. తాను పండించిన పొగాకు అమ్ముకోలేక మనస్తాపంతో గడ్డిమందు సేవించాడు. ఈ ఘటన మండలంలోని దుద్దుకూరు గ్రామంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఎస్సీ రైతు బిల్లా శ్యాంసన్ సుమారు 15 ఎకరాలకు పైగా పొగాకు సాగు చేశాడు. ఈ ఏడాది సాగుకు ముందు ఓ ప్రయివేటు పొగాకు కంపెనీ ఉద్యోగి గ్రామంలో రైతులను పొగాకు పండించేందుకు ప్రోత్సహించాడు. పండించిన పంటను తామే కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చినట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ నేపథ్యంలో దుద్దుకూరు గ్రామంలో సుమారు 2500 ఎకరాలకు పైబడి నల్ల బర్లీ పొగాకు సాగు చేశారు. వీరిలో శ్యాంసన్ ఒకరు. గత పది రోజులుగా ఈ కంపెనీ ప్రతినిధి పొగాకు కొనుగోలు చేసేందుకు రోజుకొక షరతులు పెడుతున్నాడు. సక్రమంగా గ్రేడింగ్ లేదని, నాణ్యత తగ్గిందని సాకులు చూపుతూ కొనుగోలుకు అభ్యంతరం తెలుపుతున్నాడు. శ్యాంసన్‌ను కూడా ఇలానే ఇబ్బంది పెట్టారని ఆయన కుటుంబసభ్యులు వాపోయారు. కనీసం 10 పొగాకు చెక్కులు అమ్ముకొనేందుకు అనుమతి ఇవ్వాలని శ్యాంసన్ విన్నవించుకోగా ఆ ఉద్యోగి ఇష్టానుసారంగా మాట్లాడాడని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో తాము పండించిన పొగాకు అమ్ముకోలేనని భయాందోళనతో మనస్తాపం చెందిన శ్యాంసన్ శుక్రవారం రాత్రి పురుగుమందు సేవించినట్లు బంధువులు తెలిపారు. ప్రస్తుతం శ్యాంసన్ ఒంగోలు కిమ్స్‌లో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. రైతుసంఘం నాయకులు శ్యాంసన్‌ను పరామర్శించారు. ఇకనైనా పొగాకు రైతులు ఇటువంటి ఘటనలకు పాల్పడకుండా ఆ కంపెనీ ప్రతినిధిపై విచారించి తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు గ్రామస్థులు విన్నవించుకుంటున్నారు.


మార్టూరులో అన్నా క్యాంటీన్ నిర్మాణానికి ఎంపిక చేసిన స్థలం

మార్టూరులో అన్న క్యాంటీన్ మంజూరు

- ఫలించిన ఎమ్మెల్యే ఏలూరి కృషి

మార్టూరు,మే 10 (ఆంధ్రజ్యోతి): మేజరు పంచాయతీ మార్టూరు గ్రామంలో త్వరలో అన్నక్యాంటీన్‌ను ఏర్పాటుచేయనున్నారు. పర్చూరు శాసనసభ్యులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చొరవ తీసుకొని, మార్టూరులో అన్న క్యాంటీన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.61 లక్షలు నిధులను మంజూరుచేయించారు. ఈ మేరకు మార్టూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి తన్నీరు శ్రీనివాసరావుకు ఉన్నత అధికారులు నుంచి ఆదేశాలు వచ్చాయి. అందుకు సంబంధించి నాగరాజుపల్లి కూడలి సమీపంలో పంచాయతీ రాజ్ గెస్ట్‌హౌస్ వద్ద ఉన్న 5 సెంట్ల స్థలాన్ని ఎంపికచేశారు. ఈ మేరకు ఇప్పటికే ప్రకాశం జిల్లా జడ్పీ సీఈవో చిరంజీవి, బాపట్లకు చెందిన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు మార్టూరులో అన్నా క్యాంటీన్‌కు ఎంపికచేసిన స్థలాన్ని పరిశీలించి వెళ్లారు. పూర్తిస్థాయిలో పనులకు అనుమతి లభించిన తర్వాత క్యాంటిన్ భవన నిర్మాణ పనులు మొదలు కానున్నాయి. పారిశ్రామికంగా, వ్యాపారపరంగా అభివృద్ధి చెందిన మార్టూరులో రోజు వారి పనులు చేసుకునేవారు, రిక్షా కార్మికులు, ఇతర కూలీలు, శ్రామికులు చాలా మంది ఉన్నారు. వారందరిని దృష్టిలో ఉంచుకొని మార్టూరులో అన్నక్యాంటీన్ ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆలోచనపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కందుల

హనుమాన్ శోభాయాత్రను జయప్రదం చేయాలి

మార్కాపురం వన్‌టౌన్, మే 10 (ఆంధ్రజ్యోతి) : మార్కాపురంలో ఈనెల 22న జరిగే హనుమాన్ శోభాయాత్రను జయప్రదం చేయాలని కమిటీ సభ్యులు కోరారు. చెన్నకేశవస్వామి ఆలయంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి శనివారం శోభాయాత్ర పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో యాత్ర కన్వీనర్లు ఇమ్మడి వీరారావు, గుంటక వనజాక్షి, కృష్ణారావు, రంగస్వామి గౌడ్, గుంటక సుబ్బారెడ్డి, ఈవో గొలమారి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

పలకరాళ్లతో వెళుతున్న మినీలారీ బోల్తా

రాళ్ల కిందపడి ముగ్గురు కూలీల మృతి

వాడరేవు-పిడుగురాళ్ల రోడ్డులో ఘటన

మృతుల్లో బావబావమరిది

బడుగు జీవులపై బండ


లారీ బోల్తా పడి మృతి చెందిన కూలీలు

పర్చూరు, మే 10 (ఆంధ్రజ్యోతి) : ఒక్క ప్రమాదం ఐదుగురు చిన్నారుల జీవితాలకు ఆసరా లేకుండా చేసింది. శనివారం పలక రాళ్ల లారీ తిరబడి ముగ్గురు యువకులు మృతిచెందగా, ఐదుగురు పిల్లలు తండ్రిలేనివారయ్యారు. ఈ ప్రమాదంలో పాలపర్తి శ్రీను (26) అవివాహితుడు కాగా, తమ్మలూరి సురేంద్రబాబు(27)కు ఇరువురు కుమారులు, తాళ్లూరి ప్రభుదాసు(42)కు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కూలీ నాలీ చేసుకొని జీవనం సాగిస్తున్న ఆ పేద కుంబాల్లో పెద్దదిక్కును రోడ్డుప్రమాదం బలితీసుకోగా, మొత్తం ఐదుగురు పిల్లలు తండ్రిలేనివారయ్యారు. ఈ హృదయ విదారక ఘటన వాడరేవు- పిడుగురాళ్ల రోడ్డులో బాపట్ల జిల్లా పర్చూరు మండలం తిమ్మరాజుపాలెం సమీపంలో శనివారం వేకువజామున చోటుచేసుకుంది.

మార్టూరు నుంచి మినీ లారీ గ్రానైట్ పలకరాళ్లతో గుంటూరు వెళుతోంది. తిమ్మరాజుపాలెం సమీపంలోకి రాగానే మరో టిప్పర్ లారీ ఎదురుగా వచ్చింది. తప్పించే క్రమంలో మినీలారీ అదుపుతప్పి రోడ్డుపక్కనే ఉన్న పంటకాలువలోకి బోల్తాపడింది. దీంతో మినీలారీలోని గ్రానైట్ పలకలపై ఉన్న మార్టూరుకు చెందిన పాలపర్తి శ్రీను(26), తాళ్లూరి ప్రభుదాసు(42), పర్చూరు మండలం నూతలపాడుకు చెందిన తమ్మలూరి సురేంద్రబాబు(27)లపై రాళ్ల స్లాబ్‌లు పడటంతో అక్కడికక్కడే మృతిచెందారు. లారీ ముందు భాగాన క్యాబిన్‌లో ఉన్న డ్రైవర్, మరో కూలీ ప్రాణాలతో బయటపడ్డారు.

మృతుల్లో బావబామర్ది

రోడ్డుప్రమాదంలో మృతిచెందిన వారిలో తమ్మలూరి సురేంద్రబాబు, పాలపర్తి శ్రీనులు బావాబావమర్దులు. పర్చూరు మండలం నూతలపాడుకు చెందిన సురేంద్రబాబుకు స్థానికంగా పనులు దొరకకపోవడంతో మార్టూరు అంబేడ్కర్‌నగర్‌లో భార్య పుట్టింటిలో ఉంటూ బావమరిది శ్రీనుతో కలసి కూలీ పనులకు వెళుతున్నాడు. మృతుడు సురేంద్రబాబుకు ఏడాది, రెండేళ్ల వయస్సు ఉన్న ఇద్దరు కుమారులు ఉన్నారు. దీంతో చిన్నారులను తాను ఎలా పోషించాలంటూ భార్య రోదిస్తున్న తీరు పలువురిని కలచివేసింది. అదేవిధంగా శ్రీను అవివాహితుడు. మరికొద్ది రోజుల్లో పెళ్లి చేయాలన్న ఆలోచనలో కుటుంబ సభ్యులు ఉన్నారు. ఇలాంటి తరుణంలో రోడ్డుప్రమాదం ఇరు కుటుంబాల్లో తీరని వేదనను మిగిల్చింది. అదేవిధంగా తాళ్లూరి ప్రభుదాసు(42)కి భార్య మరియమ్మ, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తె 6వ తరగతి చదువుతుండగా రెండో కుమార్తె 5వతరగతి, మూడవ కుమార్తె 2వ తరగతి చదువుతోంది. ప్రభుదాస్ మృతితో ఆ కుటుంబం పెద్దదిక్కును కోల్పోయింది.

యుద్ధప్రాతిపతికన చర్యలు

రోడ్డుప్రమాద విషయం తెలుసుకున్న బాపట్ల డీఎస్పీ గోగినేని రామాంజనేయులు, మార్టూరు సీఐ ఎం.శేషగిరిరావు, పర్చూరు, ఎస్సై మాల్యాద్రి, హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద పరిస్థితిని పరిశీలించారు. ఎక్స్‌కవేటర్ సహాయంతో బండరాళ్ల కింద ఉన్న మృతదేహాలను వెలికితీయించి పోస్టుమార్టం నిమిత్తం చిలకలూరిపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

మార్టూరు అంబేడ్కర్ నగర్‌లో విషాదం...

రోడ్డుప్రమాదంతో మార్టూరు అంబేడ్కర్‌నగర్‌లో తీవ్ర విషాదం నెలకొంది. ఆ కాలనీకి చెందిన ముగ్గురు వ్యక్తులు మృతిచెందడంతో వారు దిగ్భ్రాంతికి లోనయ్యారు. కూలీనాలీ చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న వారు ఇలా అకాల మృతిచెందడం కాలనీ వాసులను కలచివేసింది.

సత్యదేవునికి గరుడ వాహన సేవ


గరుడవాహనంపై కొలువుదీరిన సత్యదేవుడు

మార్కాపురం వన్‌టౌన్, మే 10 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని 9వ వార్డులోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వా మి ఆలయంలో స్వామి కల్యా ణ మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా అర్చకులు రెంటచింతల గౌరీశంకర శర్మ సత్యనారాయణ స్వామి మూలవిరాట్‌కు అభిషేకాలు, అలంకరణ, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం సత్యదేవునికి గరుడ వాహనంపై నగరోత్సవం నిర్వహించారు. భక్తులు అడుగడుగున స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు బాసాని సుధాకర్, ఉపాధ్యక్షుడు డి.శ్రీనివాసులు, డి.కోటేశ్వరరావు, కార్యదర్శి పొత్తంశెట్టి చిన్న సుబ్బారావు, సహాయ కార్యదర్శులు నూనె రామిరెడ్డి, బాసాని ఉమా, కోశాధికారి కేవీ సుధాకర్‌రావు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కార్యక్రమాలను పర్యవేక్షించారు.

కర్ణాటక వాసి ఆత్మహత్య

పెద్దారవీడు, మే 10(ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వ్యక్తి మండలంలోని చాటమడ వద్ద గుంటూరు-కర్నూలు జాతీయ రహదారి వద్ద ఆత్మహత్య చేసుకున్నట్లు శనివారం ఉదయం పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు వారు వెళ్లి చాట్లమడ వద్ద నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి ఇనుప రాడ్లకు గుర్తు తెలియని వ్యక్తి టవలుతో ఉరివేసుకొని ఉన్నారు. మృతదేహాన్ని పరిశీలించగా అతని జేబులో కర్ణాటక రాష్ట్రానికి చెందిన కేఏ 4420160001511 నెంబరు గల డ్రైవింగ్ లైసెన్స్‌ను గుర్తించారు. పూర్తి వివరాలు విచారణలో వెల్లడవుతాయని ఎస్సై తెలిపారు.

ఆన్‌కాల్ డ్రైవర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

- ఆర్టీసీ డిపో మేనేజర్ చంద్రశేఖర్

గిద్దలూరు, మే 10 (ఆంధ్రజ్యోతి) : గిద్దలూరు ఆర్టీసీ డిపోలో పని చేసేందుకు ఆన్ కాల్ డ్రైవర్స్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆర్టీసి డిపో మేనేజర్ బి.చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం 10 మంది డ్రైవర్లను రిక్రూట్ చేసుకుంటామని, హెవీ లైసెన్సు కలిగి 2 ఏళ్ల అనుభవం ఉండాలని పేర్కొన్నారు. ఈనెల 17 లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విలేకరుల సమావేశంలో ఆర్టీసీ సీఐ మౌనిక పాల్గొన్నారు.

రూ.9.41 లక్షల ఆదాయం

బ్రహ్మంగారి మఠంలో జరిగిన ఆరాధన మహోత్సవాలకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సుల వలన రూ.9.41 లక్షల ఆదాయం లభించినట్లు డిపో మేనేజర్ చంద్రశేఖర్ తెలిపారు. 3 రోజులపాటు గిద్దలూరు నుంచి 20 ప్రత్యేక బస్సులను మఠంకు నడుపగా ఈ ఆదాయం వచ్చినట్లు తెలిపారు.


హుండీని పగులగొట్టిన దొంగలు

ఆలయంలో చోరీ

పొదిలి, మే 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఈగలపాడు గ్రామంలో వెలసిన పురాతన కూడలి సంగమేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు హుండీని పగులగొట్టారు. హుండీలో సుమారు రూ.20వేల నగదు దొంగిలించినట్లు గ్రామస్తులు తెలిపారు. గతంలో ఎప్పుడు ఇలా జరగలేదని, మండలంలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతండడంపై వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

18 నుంచి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

కంభం, మే 10 (ఆంధ్రజ్యోతి) : కంభం మండలం రావిపాడులో వెలసిన శ్రీరుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి తిరునాళ్ల సందర్భంగా ఈనెల 18 నుంచి 21వ తేదీ వరకు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శనివారం ప్రకటనలో తెలిపారు. పురుషుల ఓపెన్ ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలో గెలుపొందిన జట్లకు ప్రథమ బహుమతిగా రూ.40వేలు, ద్వితీయ బహుమతిగా రూ.30వేలు, తృతీయ బహుమతిగా రూ.20వేలు, నాల్గవ బహుమతిగా రూ.10వేలు అందజేస్తారన్నారు. ఉత్తమ రైడర్‌కు రూ.1116, ఉత్తమ డిఫెండర్‌కు రూ.1116 ఇవ్వనున్నారు. పోటీలో పాల్గొనే కబడ్డీ జట్లు ఈనెల 15వ తేదీ సాయంత్రం 8గంటలలోపు రూ.500 సభ్యత్వ రుసుము చెల్లించాలని, వివరాలకు 8184855244, 7036064032 సంప్రదించాలన్నారు.

నేడు కోదండ రామస్వామి ఆలయ ప్రతిష్ఠోత్సవం

పెద్దారవీడు, మే 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సానికవరంలో ఉన్న శ్రీ కోదండ రామస్వామి దేవస్థానంలో ఆదివారం ప్రతిష్ఠ ఉత్సవాలు జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా శ్రీపట్టాభి రామస్వామి ఆలయ ధ్వజస్తంభం, విమాన గోపుర శిఖర కలిశం, బలిపీఠం, భక్తాంజనేయస్వామి, శ్రీ అభయాంజనేయస్వామి నాభిశిల (బొడ్డాయి), మహ శీతల గమిడి శిలా యంత్రం ప్రతిష్ఠించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బహ్మశ్రీ పోతులూరి శివరామాచార్య సిద్ధాంతి పర్యవేక్షణలో ప్రభాత సేవ, గణపతి పూజ, పుణ్యాహవాచనం, ప్రసాద వాస్తు పూజ, గర్తన్యాస, ధాతున్యాస, బీజన్యాసం, సుమూహర్త యంత్ర స్థాపన, శాంతి కల్యాణం తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఎంపీజే పోస్టర్ల ఆవిష్కరణ

మార్కాపురం వన్‌టౌన్, మే 10 (ఆంధ్రజ్యోతి) : ఎంపీజే కార్యాలయంలో ఈనెల 25న గుంటూరులో జరిగే ఎంపీజే ప్రాంతీయ మహాసభ పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీజే రాష్ట్ర అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రజాక్, నాయకులు రసూల్, కాశిం, మీరావలి, మస్తాన్ వలి, అమీర్ పాల్గొన్నారు.

పిడుగుపడి వ్యక్తి మృతి

పెద్దారవీడు, మే 10 (ఆంధ్రజ్యోతి) : పిడుగుపడి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని పోతంపల్లిలో శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. పోతంపల్లి ఎస్సీ కాలనీకి చెందిన వలపర్ల పెద్ద గాలెయ్య(50) ఇంటికి గేదెలను వెతుకుతూ తన బావమర్ది బెజవాడ రామయ్యతో కలిసి పొలాలకు వెళ్లారు. సమీపంలోని కర్రోల గ్రామ సమీపంలో పశువులు మంద కనబడడంతో గాలెయ్య వేగంగా అక్కడకు వెళుతున్న సమయంలో ఈదురు గాలులు వచ్చాయి. ఆ క్రమంలో బావమర్ది రామయ్య వెనుకబడ్డాడు. ముందుగా వెళుతున్న గాలెయ్యపై పిడుగుపడి మృతి చెందారు. అతనికి భార్య, నలుగురు సంతానం ఉన్నారు.

అమరవీరుడు మురళీనాయక్‌కు నివాళి



టీడీపీ కార్యాలయంలో మురళీనాయక్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వైపాలెం నాయకులు, దోర్నాలలో శాంతి ర్యాలీ

ఎర్రగొండపాలెం, మే 10 (ఆంధ్రజ్యోతి) : భారత సైనికుడు మురళీనాయక్ మృతికి శనివారం ఎర్రగొండపాలెం టీడీపీ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు, టీడీపీ నాయకులు నివాళులర్పించారు. జోహార్ మురళీనాయక్ అంటూ ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గిరిజన సంఘం ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ

మురళీనాయక్ ఆత్మకు శాంతి కలగాలని నియోజకవర్గ గిరిజన సంఘం నాయకులు శనివారం శాంతీ ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు మాజీ ఎంపీపీ మంత్రునాయక్, సర్పంచి అరుణాబాయ్, గిరిజన ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పెద్ద దోర్నాల : యుద్ధంలో అసువులు బాసిన అమరవీరుడు మురళీనాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని నాయకులు శనివారం శాంతి ర్యాలీ నిర్వహించారు. తెలుగు వీర జవాన్ మురళీనాయక్ జోహార్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో మహంత్ నాయక్, కాశీరాం నాయక్, లాలూ నాయక్ గాలే నాయక్, బీజేపీ నాయకులు టీ శ్రీరాంరెడ్డి, ఎంఆర్‌పీఎస్ నాయకులు నాగభూషణం పాల్గొన్నారు.

యుద్ధవిద్యలతో బాలికలకు ఆత్మరక్షణ


కర్రసాములో శిక్షణ పొందుతున్న బాలికలు

తోటవారిపాలెం(చీరాల), మే 10 (ఆంధ్రజ్యోతి) : చీరాల మండలం తోటవారిపాలెంకు చెందిన బూదాటి బాలశంకర్ సాధారణ చేనేత కార్మికుడు. అయితే చిన్నవయసులో పూర్వీకుల తోడ్పాటుతో కర్రసాము, కత్తిసాము తదితర విలువిద్యలు అభ్యసించాడు. పలు మార్లు అవార్డులు సాధించాడు. కానీ అప్పట్లో కుటుంబ ఆర్థిక పరిస్థితి సహకరించకపోవడంతో అంతకు మించి ముందుకు సాగలేక పోయాడు. వివాహ జీవితంలోకి సాగాడు. చేనేత కార్మికుడుగా జీవనం సాగిస్తున్నాడు. అదేసమయంలో పలుచోట్ల లైంగిక దాడులు, సామాన్యులపై దాడులు చేయడం చూసి చలించాడు. ఈ నేపథ్యంలో తను నేర్చుకొన్న విద్యను వృథా పోనీయకుండా అవకాశం ఉన్నమేరకు ఇతరులకు అందించి రక్షణ కల్పించాలనే ధృడంగా సంకల్పించాడు.

రెండు చోట్ల ఉచితంగా శిక్షణ

ఈ నేపథ్యంలోనే బండారు కాలనీ, ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలో రెండు వేసవి ఉచిత శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నాడు. రెండు చోట్ల కలుపుకుని సుమారు 100 మంది బాలబాలికలు శిక్షణ పొందుతున్నారు. బాహ్య ప్రపంచంలో దాడుల నుంచి రక్షణ పొందడానికి ఆత్మరక్షణ విద్య నేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు పిల్లలకు ఇటువంటి ఆత్మస్థైర్యాన్ని నింపే శిక్షణలపై ఆసక్తి పెంచుతున్నారు. అందరితో కలిసి ఉత్సాహంగా గడిపేందుకు పిల్లలు కూడా మక్కువగానే ఉంటున్నారు. ఎంతయినా చదువుతో పాటు ఇటువంటి దేహదారుఢ్యం, స్వీయ రక్షణ కలిగించే వాటిపై అవగాహన కలిగించడం మంచిదే అంటున్నారు.

30 ఏళ్లుగా శిక్షణ అందిస్తున్నాను

నేను నేర్చుకున్న విద్య నలుగురికి ఉపయోగపడాలనుకున్నాను. అలాగే యుద్ధవిద్యలు అంతరించి పోకూడదని ఉచిత శిక్షణలకు అడుగులు వేశాను. ఇప్పటికే నా వద్ద వందల సంఖ్యలో శిక్షణలు పొందారు. అలాగే ప్రముఖులు పిల్లలు పెద్దవాళ్ల కూడా శిక్షణలో పాల్గొంటున్నారు. శిక్షణకు నలభై రోజులు శ్రమించాల్సి ఉంటుంది. ఆ తరువాత మీదే విజయం.

- బూదాటి బాలశంకర్, శిక్షకుడు


పూజల్లో పాల్గొన్న భక్తులు

వైభవంగా ప్రతిష్ఠ వేడుకలు

పెద్ద దోర్నాల, మే 10 (ఆంధ్రజ్యోతి) : శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ఆవరణలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ గోపుర కలశ, శిఖర ప్రతిష్ఠా మహోత్సవాన్ని శనివారం వైభోపేతంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాలలో మొదటి రోజు ఆలయ అర్చకులు మణిస్వామి పర్యవేక్షణలో పలువురు దంపతులు ఉభయదాతలుగా పాల్గొన్నారు. వేద పండితులు గణపతి పూజ, గోపూజ, ఆరాధన, పుణ్యాహవాచనం, ప్రధాన కలశ ఆవాహనం, అఖండ స్థాపన, కంకణ ధారణ, మన్యసూక్త పారాయణ హోమాలు తదితర క్రతువులు నిర్వహించారు. భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

అంకాళమ్మ ఆలయంలో మంత్రి పూజలు


అమ్మవారికి నమస్కరిస్తున్న మంత్రి స్వామి

పొన్నలూరు, మే10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బోగనంపాడు గ్రామంలోని అంకాళమ్మ తిరునాళ్ల సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖా మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. శనివారం రాత్రికి మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, అంకాళమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తిరునాళ్ల సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభపై నుంచి గ్రామస్థులను ఉద్దేశించి మాట్లాడారు.

శివం ఫౌండేషన్ సేవలు అభినందనీయం

● ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ.సుబ్బారావు


అన్నదానం చేస్తున్న ఐవీ.సుబ్బారావు

ఒంగోలు(కల్చరల్), మే 10(ఆంధ్రజ్యోతి): గత నాలుగు సంవత్సరాలుగా నిత్యం వందలాది మంది నిరుపేదలకు అన్నదానం చేస్తూ, అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న శివం ఫౌండేషన్ సేవలు అనిర్వచనీయమని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ.సుబ్బారావు పేర్కొన్నారు. శనివారం తన తండ్రి, ప్రముఖ కమ్యూనిస్టు నేత ఐనేని శ్రీరాములుమాస్టర్ వర్ధంతి సందర్భంగా ఆయన ఒంగోలులోని శివం శరణాలయలో పేదలకు అన్నదానం ఏర్పాటు చేశారు. ముందుగా శ్రీరాములుమాస్టర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఐవీ.సుబ్బారావు మాట్లాడుతూ నగరంలో సంచార వాహనం ద్వారా సైతం అన్నదానం నిర్వహిస్తున్న శివం ఫౌండేషన్‌కు దాతలు అండగా నిలవాలని కోరారు. మానవతా సేవా సంస్థ అధ్యక్షుడు మారెళ్ల సుబ్బారావు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమ నేత ఐనేని శ్రీరాములు మాస్టర్ ఉత్తమ ఆశయాలు గల కమ్యూనిస్టు నేత అన్నారు. కార్యక్రమంలో శివం ఫౌండేషన్ అధ్యక్షుడు గొల్లపూడి శ్రీహరి, ఏపీయూడబ్ల్యూజే నాయకులు దాసరి కనకయ్య, సురేష్, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ బీమా చెక్కు అందజేత


సురేష్ కుటుంబసభ్యులకు చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

నాగులుప్పలపాడు, మే 10 (ఆంధ్రజ్యోతి): ఒమ్మెవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త నార్నె సురేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ క్రమంలో టీడీపీ సభ్యత్వ కార్యకర్తల సంక్షేమ నిధి నుంచి మంజూరైన రూ.5లక్షల చెక్కును శనివారం ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ ఒమ్మెవరం గ్రామానికి స్వయంగా వెళ్లి సురేష్ కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తేళ్ల మనోజ్‌కుమార్, ప్రధానకార్యదర్శి కాకర్ల లక్ష్మీవరప్రసాద్, గుమ్మడి సాయిబాబ, గ్రామ అధ్యక్షుడు కొమ్మాలపాటి సురేష్, సర్పంచ్ బాలకోటి, ఈదర రాజా, కనగాల శ్రీనివాసరావు, చేకూరపాడు సర్పంచ్ రమేష్, నందిగం కోటయ్య, సెల్వం, పార్వతి పాల్గొన్నారు.

నగరంలో పోలీసుల తనిఖీలు

ఒంగోలు క్రైం, మే10(ఆంధ్రజ్యోతి): అసాంఘిక శక్తుల ఆటకట్టించేందుకు ఒంగోలు నగరంలో శనివారం సాయంత్రం 50 ప్రాంతాలలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఎస్పీ ఏఆర్.దామోదర్ ఆదేశాల మేరకు తనిఖీలు వాహన తనిఖీలు చేశారు. ఎలాంటి రికార్డులు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ముఖ్యమైన కూడళ్లతో పాటుగా శివారు ప్రాంతాలలోను తనిఖీలు జరిగాయి. ద్విచక్రవాహనాలకు రికార్డులు లేకపోతే స్వాధీనం చేసుకున్నారు. అంతేగాకుండా పేలుడు పదార్థాలు ఏమైనా ఉన్నాయా అని బాంబ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. కార్యక్రమంలో డీఎస్పీలు శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, నాగరాజు, సాయిఈశ్వర్‌యశ్వంత్, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

దాణాను సద్వినియోగం చేసుకోవాలి


దాణా అందిస్తున్న డీఏహెచ్‌వో బేబీరాణి

నాగులుప్పలపాడు, మే 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం 50 శాతం రాయితీపై అందిస్తున్న సమీకృత దాణాను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని డీఏహెచ్‌వో బేబీరాణి కోరారు. ఉప్పుగుండూరు పశువైద్యశాల వద్ద పశుపోషకులకు శనివారం దాణాను ఆమె అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెల్లరేషన్‌కార్డు గల పశుపోషకులకు నాణ్యమైన సమీకృత 50 కేజీల దాణా సబ్సిడీ పోగా రూ.555కు అందిస్తున్నట్లు చెప్పారు. ఒక్కో రైతుకు మూడు నెలలకు 450 కేజీలు అందిస్తున్నట్లు తెలిపారు. పశువులకు తప్పనిసరిగా బీమా చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ జాస్మిన్ పాల్గొన్నారు.

పొగాకు రైతులకు మెరుగైన ధర కల్పిస్తాం

● ఆర్ఎం లక్ష్మణరావు

మద్దిపాడు, మే 10(ఆంధ్రజ్యోతి): పొగాకు రైతులకు మెరుగైన ధర కల్పించి సకాలంలో అమ్మకాలు పూర్తి చేయడానికి కృషి చేస్తామని బోర్డు ఆర్ఎం లక్ష్మణరావు పేర్కొన్నారు. శనివారం వెల్లంపల్లి వేలం కేంద్రాన్ని ఆయన సందర్శించి వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎం మాట్లాడుతూ 160 మిలియన్ కిలోలు లక్ష్యం కాగా 220 మిలియన్ కిలోలు పొగాకు పంట సాగు చేశారని అంచనాలు వస్తున్నాయని, ధరల విషయం వ్యాపారులతో సంప్రదింపులు చేస్తున్నామన్నారు. వ్యాపారులకు ఆర్డర్లు ఖరారు కావడానికి ఈ నెల మూడో వారం వరకు సమయం పడుతుందని చెప్పారు. అవి ఖరారు అయితే అన్ని రకాల పొగాకు కొనుగోలు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. రానున్న 15 రోజుల్లో నోబిడ్ బేళ్లు తగ్గించాలని సూచించారు. కార్యక్రమంలో వేలం కేంద్రం కార్యనిర్వహణాధికారి కోవి రామకృష్ణ, రైతు సంఘం అధ్యక్షులు అబ్బూరి శేషగిరిరావు, రావి ఉమామహేశ్వరరావు, మండవ గోవిందరాజులు, మండవ శ్రీరామమూర్తి, నారిపెద్ది వరహాలచౌదరి, బోయపాటి వెంకట్య, జజ్జర శరత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సీహెచ్‌వోల దీక్షలు

ఒంగోలు కలెక్టరేట్, మే 10 (ఆంధ్రజ్యోతి): కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక కలెక్టరేట్ ఎదుట చేపట్టిన దీక్షలు శనివారం కూడా కొనసాగాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సంఘం నాయకులు మాట్లాడుతూ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యల పరిష్కారం కోసం గత 12 రోజులుగా దీక్షలు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధకరమన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఆరు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న సీహెచ్‌వోలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. 23శాతం ఇంక్రిమెంట్‌తో పాటు పెండింగ్ జీతాలను చెల్లించాలన్నారు. నిర్దిష్టమైన జాబ్‌చార్టు అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో శ్రీకాంత్, ప్రసన్న, జీవనజ్యోతి, జయశ్రీ, రమేష్, కామేష్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


ప్లకార్డులను ప్రదర్శిస్తున్న ఉద్యోగులు

కొప్పోలు రోడ్డులో విస్తరణ కుదింపు

ఆక్రమణల తొలగింపును 100 నుంచి 90 అడుగులకు తగ్గించిన వైనం ● అధికారుల తీరుపై ప్రజల సందేహాలు ● ట్రాఫిక్ సమస్యపై ప్రభావం



ఒంగోలు(రూరల్), మే10(ఆంధ్రజ్యోతి): ఒంగోలు నగరం కొప్పోలులోని నాలుగు వరుసల రోడ్డు ఆక్రమణల తొలగింపులో అధికారులు తీసుకున్న నిర్ణయంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డులోని పులివెంకటరెడ్డి కాలనీ నుంచి ఇందిర కాలనీ వరకు ఆక్రమణలు తొలగించేందుకు గతంలోనే కార్పొరేషన్, ఆర్అండ్‌బీ, రెవెన్యూ అధికారులు మార్కింగ్ చేశారు. ఈ రోడ్డు 100 అడుగుల వెడల్పు ఉన్నట్లు నిర్ధారించి ఆక్రమించి నిర్మించిన నిర్మాణాలకు మార్కింగ్ వేశారు. అయితే ఇప్పుడు కార్పొరేషన్ అధికారులు 100 నుంచి 90అడుగులకు కుదించి మరలా మార్కింగ్ చేశారు. గతంలో రోడ్డుపై నిర్మించిన ఆక్రమణలు తొలగించాలని ఆయా కాలనీవాసులకు నోటీస్‌లు కూడా ఇచ్చారు. అయినా ఆక్రమణదారులు తొలగించలేదు. కొంత సమయం కావాలని కోరగా అంగీకరించారు. అయినప్పటికీ గడువు ముగిసినా ఎలాంటి మార్పులేదు. ఈక్రమంలో కార్పొరేషన్ అధికారులు ఆక్రమణల తొలగింపునకు రోడ్డును 90 అడుగులకు కుదించి మార్కింగ్ ఇచ్చారు. దీంతో ఆక్రమణదారులు 10అడుగులు ఆక్రమించుకున్నా ఫరవాలేదనట్లుగా ఉందని ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ రోడ్డు ఆర్అండ్‌బీ పరిధిలోనిది. అయితే కార్పొరేషన్ అధికారులు మార్కింగ్ ఇవ్వడంపై విమర్శలు వెల్లువెతున్నాయి. పులివెంకటరెడ్డికాలనీ నుంచి ఇందిరకాలనీ వరకు ఈ రోడ్డుకు డ్రైనేజీ నిర్మాణం కోసం రూ.2కోట్లు నిధులు మంజూరయ్యాయి. ఇందుకోసం ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ శిలాఫలకం కూడా ఆవిష్కరించాడు. ఈ రోడ్డు జాతీయ రహదారికి అనుసంధానమై ఉంటుంది. అలాగే రైల్వేస్టేషన్ నుంచి వ్యాగిన్‌ల ద్వారా జిల్లాకు కావాల్సిన రేషన్‌బియ్యం, ఎరువులు, పలు రకాల ఎగుమతులు, దిగుమతులు జరుగుతుంటాయి, ఈక్రమంలో మొత్తం లారీల ద్వారా పులివెంకటరెడ్డికాలనీ, ఇందిరకాలనీల నుంచి జాతీయరహదారికి చేరుకుంటాయి. ఈ సందర్భంగా లారీలు ఒకేసారి 100పైగా ఈ మార్గంలో ప్రయాణిస్తుంటాయి. ఇంత రద్దీ మార్గంలో రోడ్డు ఆక్రమణలతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అయితే ఈక్రమంలో రోడ్డు పూర్తిస్థాయిలో ఆక్రమణలు తొలగించకుండా కుదించడంపై వాహనదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఆంధ్రజ్యోతి శనివారం నగర ఏసీపీ, సర్వేయర్‌లను వివరణ కోరగా స్థానిక నాయకుల ఆదేశాలతో రోడ్డు 100 నుంచి 90 అడుగులకు కుదించినట్లు తెలిపారు.

20న జరిగే సమ్మెను విజయవంతం చేయాలి

● రైతు సంఘాల సమన్వయ సమితి పిలుపు


సమావేశంలో మాట్లాడుతున్న రంగారావు

ఒంగోలు కలెక్టరేట్, మే 10 (ఆంధ్రజ్యోతి): దశాబ్దాల తరబడి అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న జరిగే దేశవ్యాప్త కార్మిక, కర్షకలోకం నిర్వహించే సమ్మెలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని రైతు సంఘాల సమన్వయ సమితి నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక నారాయణ స్వామిభవన్‌లో శనివారం నిర్వహించిన ఏపీ రైతు సంఘాల సమన్వయ సమితి సమావేశంలో జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడారు. సమ్మెకు అన్ని రైతు సంఘాల సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఈ ఏడాది అన్ని పంటల ధరలు పడిపోయి రైతులు తీవ్రమైన సంక్షోభలో ఉన్నారని తెలిపారు. ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సగటున మిర్చి రూ.18వేల నుంచి రూ.9వేలకు పడిపోయిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. కేంద్రం ఈ ఏడాది ధరల స్థిరీకరణ నిధిని రద్దు చేయడం దుర్మార్గంగా ఉందన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.వీరారెడ్డి మాట్లాడుతూ రైతులు, కార్మికుల వ్యతిరేక విధాలను ప్రతిఘటించాలని కోరారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జయంతిబాబు మాట్లాడుతూ కౌలు రైతుల రక్షణకు సమగ్ర చట్టం తేవాలని డిమాండ్ చేశారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి ఎకరాకు రైతులకు పెట్టుబడి సాయం రూ.20వేలు ఇవ్వాలన్నారు. రైతు కూలీ సంఘం నాయకులు కె.నాంచార్లు మాట్లాడుతూ నూతన మార్కెట్ పాలసీని రద్దు చేయాలని కోరారు. నాయకులు బి.సుబ్బారావు, కంకణాల ఆంజనేయులు, కొత్తకోట వెంకటేశ్వర్లు, ఆర్.మోహన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతన నగర కమిటీ

● హాజరైన జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్


ప్రమాణ స్వీకారం చేసిన నూతన కార్యవర్గ సభ్యులు

ఒంగోలు కలెక్టరేట్, మే 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఒంగోలు నగర కమిటి ఏకగ్రీవంగా ఎన్నికైంది. స్థానిక సంఘ కార్యాలయంలో శనివారం జరిగిన ఎన్నికలకు ఎన్నికల అధికారిగా సయ్యద్ మసూద్‌ఆలీ, అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా శ్రీనివాస్‌యాదవ్ వ్యవహరించారు. ఈ సందర్భంగా సంఘం నగర అధ్యక్షుడిగా మోటా శ్రీనివాసరావు, కార్యదర్శిగా శ్రీకాంత్‌రెడ్డి, కోశాధికారిగా ఏసురత్నం, సహాధ్యక్షులుగా డీవీ.శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా అనుపమ, శ్రీనివాసులు, నివేదిత, ప్రసన్నకుమారి, సుమతి, మల్లేశ్వరరావు, అహ్మద్‌బాషా, జయింట్ సెక్రటరీలుగా సుజాత, అనూష, వంశీకృష్ణ, సులేమాన్, దినకర్, ఏమర్సన్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా నున్నా విజయలక్ష్మిలను ఏన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీతో ప్రమాణస్వీకారాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్నపురెడ్డి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ కమిటీ సభ్యులు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలన్నారు. వచ్చేనెల 5వతేదీన విజయవాడలో జరిగే రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి వరకుమార్, మల్లికార్జునరావు, ఆంజనేయులు, అబ్దుల్‌ఖాదర్ పాల్గొన్నారు.

సైనికుల ధైర్యసాహసాలు అనిర్వచనీయం : బీజేపీ


ఒంగోలులోని శివాలయంలో పూజలు చేసిన నాయకులు


కొండపిలో సంఘీభావం ప్రకటిస్తున్న బ్రహ్మయ్య, ప్రజలు

ఒంగోలు కలెక్టరేట్, మే 10 (ఆంధ్రజ్యోతి): భారత సైన్యం విజయాన్ని కాంక్షిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో శనివారం పూజలు నిర్వహించారు. ఒంగోలు నగరం కొత్తపట్నం బస్టాండులోని శివాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి యోగయ్యయాదవ్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు శెగ్గం శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షుడు పీవీ.శివారెడ్డి, ఇతర నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సైనికుల ధైర్యసాహసాలను కీర్తించారు. కార్యక్రమంలో రాయపాటి అజయ్‌కుమార్, సీతారామయ్య, జె.రమాదేవి, బి.విజయారావు, రాజశేఖర్, దామోదర్, రాజేష్ వర్మ, గుర్రం రంగనాథ్, ధనిశెట్టి రాము, సంజీవకుమార్, ఈమని బలరాం, సుబ్బారావు, వెంకట్రావు, వెంకట్, తిరుమలరావు పాల్గొన్నారు.

జవాన్లకు మద్దతుగా మానవహారం

కొండపి: దేశం కోసం పాకిస్తాన్‌పై పోరాడుతున్న వీర జవాన్లకు మద్దతుగా బీజేపీ ఆధ్వర్యంలో కొండపిలో ర్యాలీ, మానవహారం శనివారం సాయంత్రం నిర్వహించారు. బీజేపీ సీనియర్ నాయకుడు, పొగాకు బోర్డు వైస్ ఛైర్మన్ బొడ్డపాటి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో పలువురు కార్యక్రమంలో పాల్గొన్నారు.

నోబిడ్‌లతో పొగాకు రైతులు విలవిల

● ఒంగోలులో భారీగా తిరస్కరణ


బేళ్లను ట్రాక్టర్లలో ఇళ్లకు తీసుకుపోతున్న రైతులు

ఒంగోలు(రూరల్), మే10(ఆంధ్రజ్యోతి): నోబిడ్‌లతో పొగాకు రైతులు విలవిలలాడిపోతున్నారు. ఒంగోలు పొగాకు వేలంకేంద్రం-2లో శనివారం జరిగిన వేలంలో పొగాకు బేళ్లు భారీగా తిరస్కరణకు గురయ్యాయి. వేలం కేంద్రానికి మొత్తం 675 బేళ్లు రాగా 394 మాత్రమే వ్యాపారులు కొనుగోలు చేశారు. 259 బేళ్లను కొనుగోలు చేయలేదు. దీంతో రైతులు వాటిని ట్రాక్టర్లపై తమ ఇళ్లకు తీసుకుపోయారు. ఒకసారి వేలం కేంద్రానికి తీసుకువచ్చి మరాలా ఇంటికి రవాణా చేసే క్రమంలో ప్రతి బేలుకు 5కేజీలకు పైగా కాటా తగ్గిపోతుంది. దీంతో రవాణా ఖర్చులతో పాటు పొగాకు బేలు బరువు తగ్గిపోవటంతో వ్యాపారులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ బోర్డు అధికారుల సూచనల మేరకే తాము బేళ్లను వేలం కేంద్రానికి తీసుకువస్తున్నామని, కానీ నోబిడ్‌లతో వెనక్కు పంపడం సరికాదన్నారు. లిస్ట్ అయిన 11 వ్యాపార సంస్థల్లో కేవలం 6 సంస్థలు మాత్రమే కొనుగోళ్లకు వస్తున్నాయని, మిగతా కంపెనీలు కూడా వేలంలో పాల్గొనేలా చూడాలని డిమాండ్ చేస్తున్నారు.

జవాన్ మురళీనాయక్‌కు నివాళి


నివాళులర్పిస్తున్న విద్యార్థులు

ఒంగోలు కలెక్టరేట్, మే 10 (ఆంధ్రజ్యోతి) : ప్రకాశం బాలోత్సవం, ఒంగోలు చిల్డ్రన్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో జరుగుతున్న సమ్మర్ క్యాంపులో శనివారం జవాన్ మురళీ నాయక్‌కు విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. పాకిస్తాన్‌తో పోరాడుతూ దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన తెలుగువీరుడు, భారత సైనికుడు మురళీనాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన ప్రాణ త్యాగాన్ని కొనియాడారు. కార్యక్రమంలో జేవీవీ జిల్లా కార్యదర్శి జయప్రకాష్, ప్రధానోపాధ్యాయుడు భాస్కర్‌శాస్త్రి, అబ్దుల్‌మాలిక్, టీచర్ యామిని, మ్యాజిక్ రామన్, వీరస్వామి, వినోద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు కరాటేను నేర్పించారు.

రేపు శ్రీహర్షిణి మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభం

ఒంగోలు విద్య, మే 10 (ఆంధ్రజ్యోతి): ఒంగోలు సమీపంలోని ఏడుగుండ్లపాడులో సోమవారం శ్రీహర్షిణి మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభిస్తున్నట్లు ఆ విద్యా సంస్థల ఛైర్మన్ గోరంట్ల రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డీఎస్‌బీవీ.స్వామి, కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏఆర్.దామోదర్, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, శాసనసభ్యులు దామచర్ల జనార్దన్, బీఎన్.విజయకుమార్, ఏలూరి సాంబశివరావు, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ, 20సూత్రాల కమిటీ ఛైర్మన్ లంకా దినకర్, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, నగర మేయర్ గంగాడ సుజాత, విద్యావేత్త పీహెచ్‌జీ.కృష్ణరాజు హాజరవుతారని ఆయన పేర్కొన్నారు.

80 మందికి కంటి వైద్య పరీక్షలు

మద్దిపాడు, మే10(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో కంటి వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని కల్లూరు వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం దొడ్డవరంలోని కల్లూరి సురేంద్ర కళ్యాణమండపంలో మెగా కంటివైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిమ్స్ హాస్పటల్ ఆధ్వర్యంలో 80 మందికి పరీక్షలు నిర్వహించారన్నారు. 25 మందికి శుక్లాల శస్త్ర చికిత్సకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో బత్తిన శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

'మల్లిపెద్ది' మరణం టీడీపీకి తీరని లోటు

● ఎమ్మెల్యే విజయ్‌కుమార్


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

మద్దిపాడు, మే 10 (ఆంధ్రజ్యోతి): మల్లిపెద్ది సుబ్బారావు మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ అన్నారు. శనివారం దొడ్డవరంలో సుబ్బారావు మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీనియర్ నాయకులు సుబ్బారావు పార్టీకి ఎనలేని సేవలందించారని, రైతు పక్షపాతిగా ఆయన నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మండవ జయంత్‌బాబు, రాష్ట్ర సెక్రటరీ ఆడకా స్వాములు, మండవ గోపీచంద్, దేవబత్తిన ప్రసాద్‌రావు, మల్లిపెద్ది బాలకృష్ణ, వడ్డంపూడి శ్రీనివాసరావు, కొండపల్లి పవన్, చింతల శ్రీనివాసరావు, మోరబోయిన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎంపీ మాగుంట రాక

ఒంగోలు కలెక్టరేట్, మే 10 (ఆంధ్రజ్యోతి): ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి రెండు రోజుల పాటు ఒంగోలులో జరిగే పలు కార్యక్రమాలకు హాజరుకానున్న ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు స్థానిక మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. అనంతరం నగరంలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. సోమవారం ఉదయం మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. ఉదయం 11 గంటలకు కలెక్టరేట్‌లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక హాలులో జరిగే జిల్లా సమీక్షా కమిటీ(డిఆర్‌సీ) సమావేశంలో పాల్గొంటారు.

విద్యార్థులకు సామాజిక స్పృహ అవసరం


శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయుడు

మద్దిపాడు మే10 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు సామాజిక స్పృహ అవసరమని కమ్యూనిజం మాస పత్రిక సంపాదకుడు ఏఎంసీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం మారెళ్లగుంటపాలెం ఆసరాలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను, అంతర్గత సామర్థ్యాలను గుర్తించి శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. 8,9,10వ తరగతి విద్యార్థులు దాదాపు 45 మంది తరగతులకు హాజరవుతున్నారని తెలిపారు. ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు గణితం, ఇంగ్లీష్‌లలో బోధన అందిస్తున్నామని ప్రధానోపాధ్యాయురాలు వసుంధరదేవి తెలిపారు. కేవీ వీ.ప్రసాద్ తదితరులు ప్రసంగించారు. అన్నపూర్ణమ్మ సహకారంతో విద్యార్థులకు భోజన వసతి కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

వైభవంగా చిన శేషవాహనోత్సవం


వీరబ్రహ్మేంద్రస్వామి గ్రామోత్సవం

నాగులుప్పలపాడు, మే 10 (ఆంధ్రజ్యోతి): నాగులుప్పలపాడులో వేంచేసిన శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధనోత్సవాల్లో భాగంగా శనివారం చినశేషవాహనోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి చినగంజాం కృష్ణ భక్త బృందం ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చినశేషవాహనంపై వీరబ్రహ్మేంద్ర స్వామి వార్లను పుర వీధుల్లో ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

విద్యార్థులకు డ్రాయింగ్‌పై శిక్షణ


గీసిన బొమ్మలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ఒంగోలు(రూరల్), మే10(ఆంధ్రజ్యోతి): కొప్పోలు గ్రామంలో విద్యార్థులకు శనివారం డ్రాయింగ్, పెయింటింగ్‌పై ఒంగోలు బాలోత్సవ్ వారిచే శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రాయింగ్, పెయింటింగ్‌లతో పాటు పేపర్‌లతో బొమ్మలు తయారీ, మెమరీ గేమ్స్, చేతిరాతపై శిక్షణ ఇస్తున్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమంలో లక్ష్మీప్రసాద్, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

కొండపమ్మకు ప్రత్యేక పూజలు


పూజల్లో పాల్గొన్న భక్తులు

కొండపి, మే10 (ఆంధ్రజ్యోతి): కొండపమ్మ ఆలయ 19వ వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా ఆలయ ప్రాంగణంలోని కొండపమ్మ, గంగమ్మ, నాగప్రతిమలకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకుడు మామిళ్లపల్లి కాళేశ్వరశర్మ గోత్ర నామార్చనలు చేశారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు భజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఆలయ నిర్మాతలు గుర్రం ప్రసాద్ పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి సరుకుల అందజేత

ఒంగోలు కలెక్టరేట్, మే 10 (ఆంధ్రజ్యోతి): కెనరా బ్యాంకు ఎంప్లాయీస్ యూనియన్ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక బలరాంకాలనీలోని ప్రకాశమయ్య వృద్ధాశ్రమానికి నిత్యావసర సరుకులను అందజేశారు. బ్యాంకు రీజనల్ కార్యాలయ అధికారి భీమా రాఘవేందర్, కమిటీ కార్యదర్శి హసన్, లక్ష్మీనారాయణ, బి.వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం దినదినాభివృద్ధి చెందుతున్న ప్రస్తుత డిజిటల్ యుగంలో సామాజిక మాధ్యమాలు సమాచార విప్లవానికి ఊపిరిలూదుతున్నాయి. ఎప్పుడో తెగిపోయిన బంధాలను మళ్లీ ముడివేసుకోవడానికి, కొత్త స్నేహితులను పెంచుకోవడానికి ఇంటర్నెట్‌లో ఫేస్‌బుక్, ట్విట్టర్, వాట్సాప్ వంటివి బాగా దోహదపడుతున్నాయి. ఇపుడు వాట్సాప్ స్మార్ట్‌ఫోన్ వినియోగదారులకు విడదీయరాని బంధంగా మారింది. ఏదైనా సమాచారాన్ని ఇతరులతో పంచుకోవాలన్నా, ఫొటోలు పంపాలన్నా క్షణాల్లో జరిగిపోతున్నాయి. మాట్లాడే వ్యక్తి ఎదుట లేకపోయినా, ఒకే సమయంలో స్నేహితులందరూ ఒకేచోట ఉన్నట్లుగా మాట్లాడుకోవడం ఇపుడు సర్వసాధారణమైంది.

- కూలీల నుంచి వ్యాపారుల వరకు వాట్సాప్ గ్రూపులు
- పోలీసు, పురపాలక, వ్యవసాయ రంగాలలో 'డ్రోన్'లు
- పనిలో వేగం, లక్ష్యాల సాధనకు సులభతరం

● నేడు అంతర్జాతీయ సాంకేతిక పరిజ్ఞాన దినోత్సవం

అరచేతిలో ఆధునిక సాంకేతికత



ఒంగోలు, కార్పొరేషన్, మే 10 (ఆంధ్రజ్యోతి) : చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు, ప్రత్యేకించి యువత అందరి చేతుల్లోనూ స్మార్ట్ ఫోన్ కామన్ అయిపోంది. మరోవైపు పురపాలకశాఖ ఆధ్వర్యంలో దోమల నివారణకు ఆయిల్స్ బాల్స్ విడుదల, ఫాగింగ్, ఇతరత్రా పారిశుధ్య పనుల కోసం డ్రోన్ల సహాయంతో ఆధునికతను అందిపుచ్చుకుంటుండగా, మరోవైపు నేరస్థుల కదలికలు, శివారు ప్రాంతాలలో జరిగే అసాంఘిక కార్యకలాపాలను గుర్తించేందుకు, నేర నియంత్రణకు డ్రోన్ విధానం సులభతరమైంది. ఇదిలా ఉంచితే అత్యంత ముఖ్యమైన వ్యవసాయ రంగంలో కూడా ఆధునిక విధానం అడుగు పెట్టేసింది. పంట పొలాలకు పురుగు మందు కొట్టే విధానం కూడా అందుబాటులోకి వచ్చేసింది. దీంతో ఆధునిక సాంకేతిక అరచితేలోకి చేరడంతో పనిలో వేగం, లక్ష్య సాధన సులభతరంగా మారిపోయింది. నేడు అంతర్జాతీయ సాంకేతిక దినోత్సవం సందర్భంగా ఆంధ్రజ్యోతి కథనం.

బిజినెస్ ప్రమోషన్ కోసం..

వాట్సాప్ ఇపుడు బిజినెస్ అవసరాలను కూడా తీర్చుతోంది. కూలీల వద్ద నుంచి ఉద్యోగుల వరకు ఇది పెద్ద సమాచార వారధిగా మారింది. కంపెనీలో సేల్ టీం దగ్గర నుంచి అన్నీ విభాగాల వారు వాట్సాప్‌ను చక్కగా ఉపయోగించుకుంటున్నారు. వాట్సాప్ గ్రూప్‌లో 250 మంది వరకు చోటు ఉంటుంది. దీంతో మేనేజర్ స్థాయి నుంచి కింది స్థాయి ఉద్యోగి వరకు ఒక గ్రూప్‌గా ఏర్పాటు చేసుకొని కమ్యూనికేట్ చేసుకుంటూ పనిలో వేగాన్ని, లక్ష్యాలను సాధిస్తున్నారు.

కస్టమర్లతో సంప్రదింపుల కోసం..

నేడు వాట్సాప్ వినియోగం వ్యాపార సంస్థలకూ ఉపయోగకరంగా మారింది. షాపులకు వచ్చే కస్టమర్లను, అందులో ముఖ్యమైన కస్టమర్ల నెంబర్లు స్వీకరించి, తమ దుకాణంలో కొత్త ఐటమ్స్, అదేవిధంగా ఆఫర్‌లు, పండుగలు, పబ్బాలకు శుభాకాంక్షలతో ఆకర్షించుకుంటున్నారు. దీంతో వారి మధ్య స్నేహభావం పెంపొందడమే కాకుండా వ్యాపారాభివృద్ధికి ఎంతో ఉపయోగకరంగా మారింది. మార్కెట్ ప్రమోషన్స్ కోసం, కస్టమర్ల అభిప్రాయాల సేకరణకు, ఉత్పత్తుల సమాచారాన్ని తెలియజేసేందుకు వీలుగా వాటిపై వాట్సాప్‌తో మరింత దగ్గరవుతున్నారు.



వైద్యసేవల కోసం..

డాక్టర్స్ అపాయింట్‌మెంట్ బుకింగ్‌కు వాట్సాప్ ఓ సాధనమైంది. అలాగే ఆరోగ్య సమస్యలపై వైద్యులసూచనలు, సలహాలకు కూడా వాట్సాప్ వేదికగా మారింది. ఫార్మసి స్టోర్స్‌కు సంబంధించి వాట్సాప్‌నెంబరు, ప్రిస్కిప్షన్ పంపితే చాలు కోరుకున్న మందులు ప్యాకింగ్‌తో ఇంటికి చేరుతున్నాయి.

ఫుడ్ ఆర్డర్ కోసం...

రెస్టారెంట్‌లలో ఫుడ్ ఆర్డర్స్, శుభకార్యాలలో క్యాటరింగ్‌కోసం అంతా ఇపుడు వాట్సాప్‌తో ముడిపడి ఉంది. సంబంధిత క్యాటరింగ్ యజమానిని నేరుగా కలిసి చెప్పడం పూర్వంరోజుల్లో ఉండేది. ఇపుడు అంతా స్పీడుఅయింది. కావలసిన ఆహారపదార్థాలను వాట్సాప్ ద్వారా మెసేజ్ చేస్తే చాలు. వాటి యొక్క ధర, ఎంతమందికి, ఎపుడు, ఎలా ? అనేవి వాట్సాప్‌లోనే సమాధానాలు దొరుకుతున్నాయి. ఇక రోజువారీ కూలీలపై ఆధారపడే చేతి వృత్తుల వారు సైతం వాట్సాప్‌ని విపరీతంగా ఉపయోగిస్తున్నారు. ఎలక్ట్రీషియన్, ఫ్లంబర్, గృహ నిర్మాణాలకు సంబంధించి బేల్దారిమేస్త్రీలు, వాట్సాప్ గ్రూప్‌లుగా తయారవుతున్నారు. సాధారణంగా మెట్టుమీద కూలీలు కుప్పలు తెప్పలుగా ఉంటూ, ఏ రోజు కూలీ కోసం ఆరోజు ఎదురుచూస్తుంటారు. అయితే ఇపుడు కాస్తంత పేరున్న బేల్దారి మేస్త్రీ తన వద్ద కూలీల కోసం ఓ వాట్సాప్ గ్రూప్‌ను ఏర్పాటు చేసుకుని, పని ఉందనుకుంటే అందులో సమాచారాన్ని పొందుపరచడం, పనిచేయాల్సిన ప్రదేశాన్ని తెలియజేస్తారు. దీంతో ఒకపుడు యువత ముచ్చట్లు, కాలక్షేపం కోసం కబుర్లకే ఉపయోగించే వాట్సాప్ ఓ ఉపయోగకరమైన సాధనంగా మారింది.

పూర్వ విద్యార్థుల కలయిక కోసం

ఎపుడో గడిచిపోయిన రోజులు.. 20, 30 సంవత్సరాల క్రితం కలిసి చదువుకున్న స్మృతులు.. అయితే అప్పట్లో సెల్‌ఫోన్‌లు లేవు, ఆండ్రాయిడ్ ఫోన్‌లు అంతకన్నా లేవు.. ఆ తర్వాత చదువులు ముగిశాక ఉద్యోగాలు, ఉపాధి కోసం స్కూలు, కాలేజీలను వదిలేసిన రోజులు గుర్తున్నాయే తప్ప ఎక్కడున్నారో తెలియదు. కానీ వారందరినీ ఒక్కటి చేస్తుంది వాట్సాప్ గ్రూప్ ఒకరు, ఇద్దరు కలిస్తే చాలు.. ఒకరి నుంచి ఒకరికి ఇలా అందరూ మళ్లీ ఒక్కటవుతున్న రోజులు ఇవీ.. అంతే కాదు పూర్వ స్నేహితులతో కలిసి వివిధ సమాజ సేవా కార్యక్రమాలు, వారి ఇళ్లలోని శుభకార్యాలకు అందరూ ఒకటై బంధువులుగా మిగులుతున్నారు.

ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో

ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లోనూ వాట్సాప్ వినియోగం పెరిగిపోయింది. ప్రభుత్వ జీవోలు, ఉత్తర్వులు, అదేవిధంగా అధికారుల క్యాంపులు, సమావేశాలకు వాట్సాప్ వినియోగం పెరిగిపోయింది. వాటితోపాటు వివిధ యూనియన్‌లు కూడా వాట్సాప్‌ను వినియోగిస్తూ తమ సంఘాలను మరింత బలోపేతం చేసుకుంటున్నారు. మొత్తంగా ప్రతి ఒక్కరి చేతిలో ఆండ్రాయిడ్ మొబైల్‌తో వాట్సాప్ ముచ్చట్లలో మునిగి తేలుతున్నారు.

మొదటి తప్పుగా పరిగణించి న్యాయం చేయండి

● కమిషనర్‌ను కోరిన వైద్యాధికారుల సంఘం నాయకులు


వైద్యశాఖ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ప్రాథమిక వైద్యాధికారుల సంఘం నాయకులు

ఒంగోలు కలెక్టరేట్, మే 10 (ఆంధ్రజ్యోతి) : ముఖ ఆధారిత హాజరుకు ఐఫోన్ ట్యాంపరింగ్‌ను మొదటి తప్పుగా పరిగణించి వైద్యాధికారులకు న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక వైద్యాధికారుల సంఘం నాయకులు కోరారు. వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ వీరపాండ్యన్‌ను కలిసి సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రాహుల్ ఆధ్వర్యంలో సమస్యను విన్నవించారు. ముఖహాజరులో కొంత మంది మెడికల్ ఆఫీసర్లు ట్యాంపరింగ్ చేశారని అన్నారు. దీన్ని మొదటి తప్పుగా భావించి మెడికల్ ఆఫీసర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని, అందువల్ల వైద్యాధికారులకు న్యాయం చేయాలన్నారు. అదే విధంగా మెడికల్ ఆఫీసర్లు, వైద్యాధికారులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, ఆయా సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని కమిషనర్‌ను కోరారు. ఆయాఅంశాలపై స్పందించిన కమిషనర్ వీరపాండ్యన్ సంఘం ఇచ్చిన వినతిని పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం హెల్త్ డైరెక్టర్ పద్మావతిని కూడా కలిసి సమస్యను వివరించారు.

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

● నిమిషం లేటైనా నో ఎంట్రీ ● పరీక్షా కేంద్రాల్లో సెల్‌ఫోన్లు నిషేధం

ఒంగోలు విద్య, మే 10 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో సోమవారం నుంచి జరగనున్న ఇంటర్మీడియెట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆర్ఐవో సైమన్ విక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల చీఫ్‌లు, సూపరింటెండెంట్లతో శనివారం జూమ్ మీటింగ్ ద్వారా పరీక్షల నిర్వహణపై దిశా నిర్దేశం చేశారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9నుంచి 12 గంటల వరకు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులకు 46 కేంద్రాలు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు 27 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు నిమిషం లేటైనా పరీక్షకు అనుమతించమన్నారు. విద్యార్థులు హాల్‌టిక్కెట్లను ఇంటర్ బోర్డు వెబ్‌సైట్ నుంచి, ఇంటర్నెట్ ద్వారా, మనమిత్ర యాప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీకెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అందువల్ల పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని సైమన్ విక్టర్ ఆదేశించారు. చీఫ్‌లు, డిపార్ట్‌మెంట్ అధికారులు, ఇన్విజిలేటర్లు, పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది, స్క్వాడ్ అధికారులు సెల్‌ఫోన్లను పరీక్షా కేంద్రాల్లోకి తీసుకెళ్లరాదన్నారు.

నగరంలో 'చెత్త బాదుడు'!

● ఇంటికి రూ.50 వసూలు చేస్తున్న ప్రైవేటు కార్మికులు ● అసహనం వ్యక్తం చేస్తున్న ప్రజలు

ఒంగోలు (కార్పొరేషన్), మే 10 : ఒంగోలు నగరంలో పారిశుధ్యం పెద్ద సమస్యగా మారింది. ఒకవైపు నగరంలోని వీధులు కంపుమయంగా మారగా, మరోవైపు ఇంటింటి చెత్త సేకరణకు ప్రైవేటు కార్మికులు అనధికారికంగా డబ్బులు వసూలు బాదుడు ఎక్కువైంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇంటింటి చెత్త సేకరణకు చెత్తపై పన్ను విధించగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెత్తపై పన్ను రద్దు చేసింది. దీంతో నగర ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అయితే తాజాగా నగరంలో అనధికారికంగా చెత్తపై డబ్బులు వసూలు చేయడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ అంశంపై ఇప్పటికే ఈనెల 6వ తేదీన జరిగిన కౌన్సిల్ పాలకవర్గ సమావేశంలో పలువురు కార్పొరేటర్లు సమావేశంలో లేవనెత్తారు. ఒంగోలు కార్పొరేషన్‌లో 708 మంది పారిశుధ్య కార్మికులు ఉండగా, అదనంగా మరో 150 మంది కార్మికులుగా పనిచేస్తున్నారు. నగరాన్ని సుందరంగా తీర్చి దిద్దాలని, పారిశుధ్యంపై ఎలాంటి ఫిర్యాదులూ రాకూడదని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సైతం ఆదేశించినా, కొందరి తీరు మారడం లేదు. ఇటీవల కర్నూలు రోడ్డులో కొందరు పారిశుధ్య కార్మికులు ఇంటింటి చెత్త సేకరణకు రావడంతో తమకు ఎలాంటి జీతాలు లేవని, ప్రతి ఇంటి నుంచి రూ.50 ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేయడంతో ప్రజలు మండిపడ్డారు. ఒకవైపు కార్పొరేషన్ అధికారులు చెత్త సేకరణకు డబ్బులు ఇవ్వాల్సిన పనిలేదని చెబుతుండగా, కొందరు కార్మికులు వసూలు చేయడం దారుణంగా ఉందని వాపోతున్నారు. కొందరు పేదల ఇళ్ల ఇంటి పన్ను ఏడాదికి రూ.400 ఉండగా, చెత్తపై రుసుము ఏడాదికి రూ.600 చెల్లించాల్సి పరిస్థితి ఉందని పలువురు వాపోతున్నారు.


కర్రసాములో శిక్షణ పొందుతున్న బాలికలు

యుద్ధవిద్యలతో బాలికలకు ఆత్మరక్షణ

తోటవారిపాలెం(చీరాల), మే 10 (ఆంధ్రజ్యోతి) : చీరాల మండలం తోటవారిపాలెంకు చెందిన బూదాటి బాలశంకర్ సాధారణ చేనేత కార్మికుడు. అయితే పిన్నవయసులో పూర్వీకుల తోడ్పాటుతో కర్రసాము, కత్తిసాము తదితర విలువిద్యలు అభ్యసించాడు. పలు మార్లు అవార్డులు సాధించాడు. కానీ అప్పట్లో కుటుంబ ఆర్థిక పరిస్థితి సహకరించక పోవడంతో అంతకు మించి ముందుకు సాగలేక పోయాడు. వివాహ జీవితంలోకి సాగాడు. చేనేత కార్మికుడుగా జీవనం సాగిస్తున్నాడు. అదేసమయంలో పలుచోట్ల లైంగిక దాడులు, సామాన్యులపై దాడులు చేయడం చూసి చలించాడు. ఈ నేపథ్యంలో తను నేర్చుకొన్న విద్యను వృథా పోనీయ కుండా అవకాశం ఉన్నమేరకు ఇతరులకు అందించి రక్షణ కల్పించాలనే ధృడంగా సంకల్పించాడు.

రెండు చోట్ల ఉచితంగా శిక్షణ

ఈ నేపథ్యంలోనే బండారు కాలనీ, ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలో రెండు వేసవి ఉచిత శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నాడు. రెండు చోట్ల కలుపుకుని సుమారు 100 మంది బాలబాలికలు శిక్షణ పొందుతున్నారు. బాహ్య ప్రపంచంలో దాడుల నుంచి రక్షణ పొందడా నికి ఆత్మరక్షణ విద్య నేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం

ప్రభుత్వ ఆశయాలకు ఈవోపీఆర్‌డీలు తిలోదకాలు


పన్నుల వసూళ్లు, ఇతర పథకాల అమలులో నిర్లిప్తత

ఏడు మండలాల్లో ఖాళీగా పోస్టులు

ఒంగోలు కలెక్టరేట్, మే 10 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామ పంచాయతీల బలోపేతంపై దృష్టి పెట్టగా అందుకు అనుగుణంగా పంచాయతీ కార్యదర్శులను సమన్వయం చేసి పనిచేయించాల్సిన మండల స్థాయిలో ఉండే విస్తరణాధికారులు(ఈవోపీఆర్‌డీ)లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఏదో పంచాయతీలకు మొక్కుబడిగా ఎప్పుడో ఒకసారి వెళ్లి హడావుడి చేయడం తప్ప ఇతర సమయాల్లో పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లాలో 38 మండలాలు ఉండగా 31 మండలాల్లో రెగ్యులర్ విస్తరణాదికారులు ఉండగా ఏడు మండలాలకు ఇన్‌చార్జీలతో కొనసాగుతున్నాయి. పక్క మండలాలకు చెందిన విస్తరణాధికారులకు ఇన్‌చార్జీలుగా బాధ్యతలు అప్పగించినా సరిగా స్పందిస్తున్న పరిస్థితి లేకుండా పోయింది. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలు నిర్వీర్యం కావడంతో వాటిని బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం అడుగులు వేసింది.

చెత్త సంపద కేంద్రాలు వినియోగంలోకి

పంచాయతీలకు ఆర్థికపరిపుష్టిని పెంపుదలతో పాటు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సంఘం నిధులతో పాటు ఆ పంచాయతీ పరిధిలో వివిధ రూపాల్లోరావాల్సిన పన్నులను వసూళ్లు చేసి గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. మరోవైపు గ్రామ పంచాయతీల్లో ఆదాయ వనరులను పెంపుదల చేసుకొనేందుకు వైసీపీ ప్రభుత్వంలో మూలనపడిన చెత్త సంపద కేంద్రాలను వినియోగంలోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకుంది. ఇలా పంచాయతీలకు పలు అంశాలపై ప్రభుత్వం దిశా నిర్దేశం చేసింది. ప్రధానంగా చెత్తతరలింపు, తాగునీరు, వాటర్ ట్యాంకులు శుభ్రం చేయడం, క్లోరినేషన్, రోడ్ల వెంట ఉండే చెత్త కుప్పలను తొలగింపు, ఆయా పంచాయతీలకు రావాల్సిన వివిధ రకాల పన్నులను వసూలు చేయడం వంటి వాటిని నిరంతరం పర్యవేక్షించి పంచాయతీ కార్యదర్శులకు దిశా నిర్దేశం చేయాల్సిన మండల విస్తరణాధికారులు అవేమీ తమకు పట్టవన్నట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. కలెక్టర్ తమీమ్ అన్సారియా గత నెల 25వతేదీన విస్తరణాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆ విషయం బహిర్గతమైందంటే ఇక స్థానికంగా పరిస్థితులు ఏ విధంగా ఉంటాయో అర్థం చేసుకోవచ్చు.



లక్షానికి దూరంగా పన్నుల వసూలు

ప్రధానంగా కూటమి ప్రభుత్వం పంచాయతీల్లో ఆదాయ వనరులు పెంచుకొని స్థానిక అభివృద్ధి పనులు చేసుకొనేందుకు పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశాలు జారీ చేసింది. తదనుగుణంగా పంచాయతీరాజ్ కమిషనర్‌తో పాటు కలెక్టర్‌తమీమ్ అన్సారియా, జిల్లా పంచాయతీ అధికారి వెంకటనాయుడు అనేక సార్లు టెలికాన్ఫరెన్స్‌లు, వీడియో కాన్ఫరెన్స్‌లు ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేశారు. అయినా అనుకున్న లక్ష్యం మేరకు ఆ పన్నులు వసూలు చేయలేని పరిస్థితి ఏర్పడింది. పన్నుల వసూళ్లలో ఆరేడు మండలాల్లో మరి తక్కువగా వసూలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. మండలస్థాయిలో ఉండే మండల విస్తరణాధికారులు ప్రతిరోజు పంచాయతీ కార్యదర్శులను సమన్వయం చేసుకొని అటు అభివృద్ధి కార్యక్రమాలను, ఇటు పంచాయతీలకు రావాల్సిన ఆదాయాన్ని పెంచుకొనే విధంగా దిశా నిర్దేశం చేయాల్సిన విస్తరణాధికారులు అవేమి తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారంటే మండల స్థాయిలో వారి పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చాక ప్రతి అంశానికి సంబంధించిన సమాచారాన్ని వాట్సాప్ గ్రూపుల ద్వారా ఎప్పటికప్పుడు ఫార్వర్డ్‌చేస్తుంటారు. అటువంటి సమాచారాన్ని సకాలంలో పరిశీలించి గ్రామ పంచాయతీల్లో ఉండే కార్యదర్శులకు దిశా నిర్దేశం చేయాల్సిన విస్తరణాధికారులు పట్టించుకొని పరిస్థితి ఏర్పడింది. ఇలా సుమారు పది మండలాల్లో ఇటువంటి సమాచారాన్ని కూడా చూసుకొని విస్తరణాధికారులు ఉన్నారనే ఆరోపణలు ఉన్నాయి.

ఏడు మండలాలను వేధిస్తున్న కొరత

జిల్లాలో 38 మండలాలు ఉండగా 31 మండలాల్లో రెగ్యులర్ మండల విస్తరణాధికారులు ఉన్నారు. మరో ఏడు మండలాలకు విస్తరణాధికారులు లేకపోవడంతో సమీపంలోని మండలాలకు చెందిన విస్తరణాధికారులకు అదనపు బాధ్యతలు అప్పగించారు. అటువంటి మండలాల్లో ప్రభుత్వం ఆశయాలను అమలు చేసే విషయంలో వెనుకబడి ఉన్నారనే ఆరోపణలు ఉన్నాయి. త్రిపురాంతకం, పుల్లలచెరువు, యర్రగొండపాలెం, సీఎస్‌పురం, దర్శి, పీసీపల్లి, కొమరోలు మండలాల్లో విస్తరణాధికారుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆయామండలాలకు సమీప మండలాల విస్తరణాధికారులు ఇన్‌చార్జీలుగా కొనసాగుతున్నారు. రెగ్యులర్ అధికారుల కొరత వేదిస్తున్నది.

ఆర్టీసీ బస్సులో బంగారం చోరీ

కందుకూరు, మే 10(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సులో ప్రయాణికురాలి బంగారం వస్తువులు చోరీకి గురైన ఘటన శనివారం కందుకూరు ఆర్టీసీ బస్టాండ్‌లో జరిగింది. పోలీసులు, బాధితురాలి వివరాల మేరకు.. ప్రకాశం జిల్లా కనిగిరికి చెందిన మానస కందుకూరు నుంచి కనిగిరి వేళ్లే బస్సులో బూదనంపాడుకు వెళ్లేందుకు బస్సులోకి ఎక్కారు. బస్సులో రద్దీగా ఉండడంతో తన వెంట తెచ్చిన తన లగేజీ బ్యాగులను సర్దుకునే సమయంలో బ్యాగ్ తెరచి ఉండటం గమనించి పరిశీలించగా అందులో ఉండాల్సిన మూడున్నర సవర్ల బంగారం వస్తులు కనిపించలేదు. దీంతో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ప్రయాణికులతో సహా బస్సును గ్యారేజీలోకి తీసుకెళ్లి ఒక్కొక్కరిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

నేర పరిశోధనలో నైపుణ్యతను పెంచుకోవాలి

- ఎస్పీ దామోదర్
- ఆధారాల సేకరణపై పోలీసు అధికారులకు అవగాహన

ఒంగోలు క్రైం, మే10(ఆంధ్రజ్యోతి): నేర పరిశోధనలో నైపుణ్యత ఎంతో అవసరమని, దీనివల్ల నేరస్థులు శిక్షల నుంచి తప్పించుకోలేరని ఎస్పీ ఏఆర్.దామోదర్ తెలిపారు. కేసుల దర్యాప్తులో ఫోరెన్సిక్ ఎవిడెన్స్ సేకరణపై పోలీసు అధికారులకు శనివారం ఒంగోలులోని ఎస్పీ కార్యాలయంలో ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ మాట్లాడుతూ నేర పరిశోధనలో ప్రాథమిక ఆధారాలు సేకరణ చాలా ముఖ్యమన్నారు. సాక్ష్యాధారాలు సేకరించడంతో పాటు భద్రపరచడంలోను చాలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేరస్థులకు శిక్షపడేవిధంగా పరిశోధన చేయాలని, అందుకు అవసరమైన నైపుణ్యతను పెంపొందించుకోవాలని కోరారు. నేరం చేసిన ప్రతిఒక్కరికి శిక్షపడాలని చెప్పారు. అప్పుడే నేరాలకు పాల్పడేందుకు భయం ఏర్పడుతుందని, దీంతో నేరాలు తగ్గుముఖం పడతాయని పేర్కొన్నారు. నేరస్థలంలో సాక్ష్యాధారాలు సేకరణలో మెలకువలు పాటించాలని ఎస్పీ సూచించారు. అనంతరం ఫోరెన్సిక్ ఎవిడెన్స్ మేనేజ్‌మెంట్‌పై మంగళగిరి ల్యాబ్ నుంచి వచ్చిన నిపుణులు పి.కల్పన, కె.రవికుమార్, కె.శిరీష పలు విషయాలను పోలీసు అధికారులకు వివరించారు. డీఎన్ఏ, రక్తనమూనాల సేకరణ, మానవ అవయవాలు, వెంట్రుకలు సేకరణ, భద్రపరిచే అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్పీ కె.నాగేశ్వరరావు, డీఎస్పీ శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, నాగరాజు, సాయిఈశ్వర్, ఎస్పీ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర, డీసీఆర్‌బీ సీఐ దేవప్రభాకర్, ఐటీకోర్ టీమ్ సీఐ సూర్యనారాయణ, సీఐలు, ఎస్ఐ పాల్గొన్నారు.


ఫోరెన్సిక్ ఎవిడెన్స్‌పై జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎస్పీ దామోదర్



శాస్త్రోక్తంగా అష్ట బంధన మహా సంప్రోక్షణ

మార్కాపురం వన్‌టౌన్, మే 10 (ఆంధ్రజ్యోతి) : గుండ్లకమ్మ నదీ తీరానా ఉన్న శ్రీలక్ష్మీ పద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో అష్ట బంధన మహా సంప్రోక్షణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఏవీకే నర సింహాచార్యులు మాట్లా డుతూ.. అష్ట బంధన మహా సంప్రోక్షణ 12 సంవత్సరాల కోసారి నిర్వహిస్తారని, స్వామివారికి దివ్య తేజస్సు కలగడం కోసం ప్రత్యేక అభి షేకాలు, పూజలు చేస్తామని చెప్పారు. వేంకటేశ్వరుని మూలవిరాట్‌కు ప్రత్యేక పూజల అనంతరం లక్ష్మీ పద్మావతి సమేత వేంకటేశ్వ రుని ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి వైభ వంగా శాంతి కల్యాణం నిర్వ హించారు. స్వామి మూలవి రాట్ నిజరూప పాదస్పర్శ దర్శనానిన భక్తులకు కల్పిం చారు. ఆలయ కమిటీ అధ్య క్షుడు చెక్కా మాలకొండ నర సింహారావు ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిం చారు.


కల్యాణంలో లక్ష్మీపద్మావతి సమేత వేంకటేశ్వరుడు
సంప్రోక్షణ నిర్వహిస్తున్న అర్చకులు






పొలాల్లో దొంగలు చోరీ చేస్తున్న సోలార్ బ్యాటరీలు

దొంగల పాలవుతున్న సోలార్ బ్యాటరీలు

రైతుల ఆందోళన

కంభం, మే 10 (ఆంధ్రజ్యోతి) : కంభం మండలం లోని పలు గ్రామాలలో రాత్రివేళ పంట రక్షణ కోసం ఏర్పాటు చేస్తున్న సోలార్ బ్యాటరీలను దొంగలు చోరీ చేస్తుండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. కంభం మండలం మదా రుపల్లి, నర్సిరెడ్డి పల్లి, తురిమెళ్ల పంచాయతీల పరిధిలో రైతులు తమ పొలాల్లో వేసిన పంట రక్షణ కోసం రాత్రి వేళ అడవి పందులు, ఇతర జంతువులు రాకుండా చుట్టూ కంచె వేసి, దానికి రూ.6వేల విలువ చేసే సోలార్ బ్యాటరీకికి కనెక్ష న్ ఇస్తారు. ఏవైనా జంతువులు పొలాల్లోకి వెళ్లేట ప్పుడు కంచెకు తగల గానే ఆ జంతువుకు చిన్నపాటి షాక్ తగు లుతుందని, దాంతో జంతువుకు ప్రాణహాని ఉండదని రైతులు చెప్తున్నారు. దీంతో పొలాల్లోకి రాకుండా జంతువులు వెళ్లిపోతా యని తెలిపారు. తాము ఒక్కో బ్యాటరీ రూ.6వేలకు తెచ్చి తమ పొలాల్లో ఏర్పాటు చేసుకుంటే రాత్రివేళ దొంగలు ఆ బ్యాటరీలను ఎత్తు కెళ్తున్నారని మదారు పల్లె గ్రామ రైతులు పార్శ రమణ, ఆరవీటి మౌలాలి, కాకర్ల రోశయ్య ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొలాలకు రక్షణ కంచె లేకుండా తాము పంటలు పండించలే మన్నారు. మదారు పల్లి, నర్సిరెడ్డిపల్లి, పెద్దనల్లకాల్వ, తురి మెళ్ల గ్రామాలలోని పొలాల్లో ఏర్పాటు చేసిన 30కి పైగా బ్యాటరీలను దొంగలు ఎత్తుకెళ్లారని రైతులు తెలిపారు. అర్థవీడు పోలీసులు ఆయా గ్రామాల పరిధిలోని రోడ్ల వెంట సీసీ కెమె రాలను ఏర్పాటు చేస్తే బ్యాటరీలను దొంగి లించే వ్యక్తులను గుర్తించవచ్చన్నారు. సీసీ కెమెరాలకు అయ్యే ఖర్చును తామే ఇస్తామని, పోలీసులు సహకరించాలని రైతులు కోరారు.

















హుండీని పగులగొట్టిన దొంగలు

ఆలయంలో చోరీ

పొదిలి, మే 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఈగలపాడు గ్రామంలో వెలసిన పురాతన కూడలి సంగమేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు హుండీని పగులగొట్టారు. హుండీలో సుమారు రూ.20వేల నగదు దొంగిలించినట్లు గ్రామస్థులు తెలిపారు. గతంలో ఎప్పుడు ఇలా జగరలేదని, మండలంలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతండడంపై వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

18 నుంచి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

కంభం, మే 10 (ఆంధ్రజ్యోతి) : కంభం మండలం రావిపాడులో వెలసిన శ్రీరుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి తిరునాళ్ల సందర్భంగా ఈనెల 18 నుంచి 21వ తేదీ వరకు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శనివారం ప్రకటనలో తెలిపారు. పురుషుల ఓపెన్ ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలో గెలుపొందిన జట్లకు ప్రథమ బహుమతిగా రూ.40వేలు, ద్వితీయ బహుమతిగా రూ.30వేలు, తృతీయ బహుమతిగా రూ.20వేలు, నాల్గవ బహుమతిగా రూ.10వేలు అందజేస్తారన్నారు. ఉత్తమ రైడర్‌కు రూ.1116, ఉత్తమ డిఫెండర్‌కు రూ.1116 ఇవ్వనున్నారు. పోటీలో పాల్గొనే కబడ్డీ జట్లు ఈనెల 15వ తేదీ సాయంత్రం 8గంటలలోపు రూ.500 సభ్యత్వ రుసుము చెల్లించాలని, వివరాలకు 8184855244, 7036064032 సంప్రదించాలన్నారు.

నేడు కోదండ రామస్వామి ఆలయంలో ప్రతిష్ఠోత్సవం

పెద్దారవీడు, మే 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సానికవరంలో ఉన్న శ్రీ కోదండ రామస్వామి దేవస్థానంలో ఆదివారం ప్రతిష్ఠ ఉత్సవాలు జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా శ్రీపట్టాభి రామస్వామి ఆలయ ధ్వజస్తంభం, విమాన గోపుర శిఖర కలిశం, బలిపీఠం, భక్తాంజనేయస్వామి, శ్రీ అభయాంజనేయస్వామి నాభిశిల (బొడ్రాయి), మహా శీతల గమిడి శిలా యంత్రం ప్రతిష్ఠించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బహ్మశ్రీ పోతులూరి శివరామాచార్య సిద్ధాంతి పర్యవేక్షణలో ప్రభాత సేవ, గణపతి పూజ, పుణ్యహవాచనం, ప్రసాద వాస్తు పూజ, గర్తన్యాస, దాతున్యాస, బీజన్యాసం, సుమూహూర్త యంత్ర స్థాపన, శాంతి కల్యాణం తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఎంపీజే పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎంపీజే నాయకులు

మార్కాపురం వన్‌టౌన్, మే 10 (ఆంధ్రజ్యోతి) : ఎంపీజే కార్యాలయంలో ఈనెల 25న గుంటూరులో జరిగే ఎంపీజే ప్రాంతీయ మహాసభ పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీజే రాష్ట్ర అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రజాక్, నాయకులు రసూల్, కాశిం, మీరావలి, మస్తాన్ వలి, అమీర్ పాల్గొన్నారు.

పిడుగుపడి వ్యక్తి మృతి



గాలెయ్య మృతదేహం

పెద్దారవీడు, మే 10 (ఆంధ్రజ్యోతి) : పిడుగుపడి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని పోతంపల్లిలో శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. పోతంపల్లి ఎస్సీ కాలనీకి చెందిన వలపర్ల పెద్ద గాలెయ్య(50) ఇంటికి గేదెలను వెతుకుతూ తన బావమర్ది బెజవాడ రామయ్యతో కలిసి పొలాలకు వెళ్లారు. సమీపంలోని కర్రోల గ్రామ సమీపంలో పశువులు మంద కనబడడంతో గాలెయ్య వేగంగా అక్కడకు వెళుతున్న సమయంలో ఈదురు గాలులు వచ్చాయి. ఆ క్రమంలో బావమర్ది రామయ్య వెనుకబడ్డాడు. ముందుగా వెళుతున్న గాలెయ్యపై పిడుగుపడి మృతి చెందారు. అతనికి భార్య, నలుగురు సంతానం ఉన్నారు.

కర్ణాటకవాసి ఆత్మహత్య

పెద్దారవీడు, మే 10(ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వ్యక్తి మండలంలోని చాటమడ వద్ద గుంటూరు-కర్నూలు జాతీయ రహదారి వద్ద ఆత్మహత్య చేసుకున్నట్లు శనివారం ఉదయం పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు వారు వెళ్లి చాట్లమడ వద్ద నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి ఇనుప రాడ్లకు గుర్తు తెలియని వ్యక్తి టవలుతో ఉరివేసుకొని ఉన్నారు. మృతదేహాన్ని పరిశీలించగా అతని జేబులో కర్ణాటక రాష్ట్రానికి చెందిన కేఏ 4420160001511 నెంబరు గల డ్రైవింగ్ లైసెన్స్‌ను గుర్తించారు. విచారణలో కర్ణాటకకు చెందిన ఓ లారీ క్లీనర్ లోకేష్ అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి నుంచి వచ్చినట్లు నిర్ధారించారు. ఎస్సై అనిల్‌కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు విచారణలో వెల్లడవుతాయని ఎస్సై తెలిపారు.



నిరుపయోగంగా పశు వైద్యశాలలు

పలుచోట్ల అద్దె భవనాల్లో కార్యకలాపాలు



ఏళ్లుగా నిరుపయోగంగా ఉన్న కంభం పశు వైద్యశాల

కంభం, మే 10 (ఆంధ్రజ్యోతి) : కంభం, అర్ధవీడు మండలాల్లో నిర్మాణం పూర్తయిన పలు పశు వైద్యశాలలు ప్రారంభానికి నోచుకోక అలంకార ప్రాయంగా మిగిలితే మరికొన్ని గ్రామాలలో పశు వైద్యశాలలు అద్దె భవనాలలో కొనసాగుతున్నాయి. కంభం పట్టణంలో 5 సంవత్సరాల కిందట నిర్మించిన పశువైద్యశాల ప్రారంభానికి నోచుకోలేదు. 5 సంవత్సరాల క్రితం 3 లక్షల పంచాయతీ నిధులతో పశువైద్యశాలను నిర్మించారు. అయితే అక్కడ పశువైద్యాధికారిని నియమించక పోవడంతో నిరుపయోగంగా ఉన్నది. దీనితో చుట్టుపక్కల వారు వినియోగించుకుంటున్నారు. తిప్పవీధి, కాపవీధి, తెలుగువీధి పశుపోషకులు తమ పశువులకు జబ్బు చేస్తే 3 కిలోమీటర్ల దూరంలోని కందులాపురం పశువైద్యశాలకు తీసుకువెళ్లాలి. అంతదూరం జబ్బుతో ఉన్న పశువులను తీసుకురాలేక తమకు తోచిన నాటువైద్యాన్ని నమ్ముకుంటున్నారు. అందుబాటులో పశువైద్యశాల ఉంటే బాగుంటుందన్న ఉద్దేశ్యంతో నిర్మించిన పశువైద్యశాలకు డాక్టర్ లేకపోవడంతో నేటికీ ప్రారంభానికి నోచుకోలేదు. ఇక పశుసంపద ఎక్కువగా ఉన్న రావిపాడు గ్రామంలో అద్దెభవనంలో పశువైద్యశాలను ఏర్పాటు చేశారు. అర్ధవీడు మండలంలో అర్ధవీడు, పాపినేనిపల్లి గ్రామాలలో తప్ప మిగిలిన ఏ గ్రామంలో పశువైద్యశాలలు లేవు. అటవీ ప్రాంతంలోని పాపినేనిపల్లి, వెలగలపాయ లోయలోని గ్రామాల్లో అత్యధిక మంది పశుపోషణ మీద జీవిస్తున్నారు. అటవీ ప్రాంతంలో పచ్చికబయళ్ళు ఎక్కువగా ఉన్నందున ప్రతి ఇంటిలో రెండు, మూడు పాడిగేదెలను పెంచుతుంటారు. ఆయా ప్రాంతాలలో పశువైద్యశాలలు లేకపోవడంతో నాటువైద్యం చేసుకుంటారు. వైసీపీ 5 సంవత్సరాల పాలనలో పశువైద్యశాలలపై దృష్టి పెట్టకపోవడంతో ఈ దుస్థితి నెలకొన్నది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందున అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పశువైద్యాధికారులను నియమించి అందుబాటులోకి తీసుకుని రావాలని పశుపోషకులు కోరుతున్నారు.

సిందూర్‌కు మద్దతుగా బీజేపీ నాయకుల పూజలు



చెన్నకేశవస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

మార్కాపురం వన్‌టౌన్, మే 10 ఆంధ్రజ్యోతి: ఉగ్రవాదులపై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా బీజేపీ నాయకులు శనివారం చెన్నకేశవస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కృష్ణారావు మాట్లాడుతూ.. భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం అవ్వాలని, ఉగ్రవాదులను మట్టుబెట్టే శక్తి, మనోధైర్యం భారత్ సైనికులకు ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొంతల కృష్ణ, శాసనాల సరోజిని, మద్దెల లక్ష్మీ, దేవిశెట్టి చంద్రశేఖర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



తల్లులకు పూజలు చేస్తున్న చిన్నారులు

అమ్మకు వందనం

మార్కాపురం వన్‌టౌన్, మే 10 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లికి వందనం కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రాలలో తల్లులకు పిల్లలతో సంప్రదాయబద్ధంగా పుష్పాలతో వందనం చేయించినట్లు సూపర్‌వైజర్ రవికుమారి తెలిపారు. కార్యకర్తలు టి.మధుమతి, కేవీ సరోజిని, పార్వతి, సూపర్‌వైజర్ బుజ్జి, ఆయాలు పాల్గొన్నారు.

తల్లిదండ్రులను గౌరవించాలి

ఎర్రగొండపాలెం రూరల్ : ప్రతి కుమారుడు, కూమార్తె తల్లిదండ్రులను గౌరవించి వారిని ప్రేమించాలని ఎర్రగొండపాలెం ఐసీడీఎస్ సీడీపీవో ఎం.పద్మావతి అన్నారు. శనివారం మండలంలోని గురిజేపల్లి, బోయలపల్లి గ్రామాలలోని అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లికి వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో 6 ఏళ్ల పిల్లలచే తల్లుల పాదాలను కడిగించి పాదాభివందనం చేయించారు. తల్లుల గొప్పతనాన్ని పిల్లలకు వివరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు కేవీ సుబ్బమ్మ, సూజత, ఎం.పద్మజ, కార్యకర్తలు సుబ్బమ్మ, రమణమ్మ, విజయమ్మ, ఆయాలు, తల్లులు, గర్భిణులు పాల్గొన్నారు.

రమేష్ మృతి పార్టీకి తీరని లోటు



రమేష్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కందుల

మార్కాపురం వన్‌టౌన్, మే 10 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ఏటీఎం కాంపౌండ్‌కు చెందిన టీడీపీ నాయకుడు దారివేముల కిరణ్‌కుమార్ బాబీ తండ్రి రమేష్ అనారోగ్యంతో మృతి చెం దారు. ఈ సందర్భంగా శనివారం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి రమేష్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షుడు వక్కలగడ్డ మల్లికార్జున్, కౌన్సిలర్ నాలి కొండయ్య, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఎన్‌వీ రమణ పాల్గొని నివాళులర్పించారు.

ఆన్‌కాల్ డ్రైవర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ఆర్టీసీ డిపో మేనేజర్ చంద్రశేఖర్

గిద్దలూరు, మే 10 (ఆంధ్రజ్యోతి) : గిద్దలూరు ఆర్టీసీ డిపోలో పని చేసేందుకు ఆన్ కాల్ డ్రైవర్స్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆర్టీసి డిపో మేనేజర్ బి.చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం 10 మంది డ్రైవర్లను రిక్రూట్ చేసుకుంటామని, హెవీ లైసెన్సు కలిగి 2 ఏళ్ల అనుభవం ఉండాలని పేర్కొన్నారు. ఈనెల 17 లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విలేకరుల సమావేశంలో ఆర్టీసీ సీఐ మౌనిక పాల్గొన్నారు.

రూ.9.41లక్షల ఆదాయం

బ్రహ్మంగారి మఠంలో జరిగిన ఆరాధన మహోత్సవాలకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సుల వలన రూ.9.41 లక్షల ఆదాయం లభించినట్లు డిపో మేనేజర్ చంద్రశేఖర్ తెలిపారు. 3 రోజులపాటు గిద్దలూరు నుంచి 20 ప్రత్యేక బస్సులను మఠంకు నడుపగా ఈ ఆదాయం వచ్చినట్లు తెలిపారు.

సత్యదేవునికి గరుడ వాహన సేవ



గరుడవాహనంపై కొలువుదీరిన సత్యదేవుడు

మార్కాపురం వన్‌టౌన్, మే 10 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని 9వ వార్డులోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వా మి ఆలయంలో స్వామి కల్యా ణ మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా అర్చకులు రెంటచింతల గౌరీశంకర శర్మ సత్యనారాయణ స్వామి మూలవిరాట్‌కు అభిషేకాలు, అలంకరణ, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం సత్యదేవునికి గరుడ వాహనంపై నగరోత్సవం నిర్వహించారు. భక్తులు అడుగడుగున స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు బాసాని సుధాకర్, ఉపాధ్యక్షుడు డి.శ్రీనివాసులు, డి.కోటేశ్వరరావు, కార్యదర్శి పొత్తంశెట్టి చిన్నసుబ్బారావు, సహాయ కార్యదర్శులు నూనె రామిరెడ్డి, బాసాని ఉమా, కోశాధికారి కేవీ సుధాకర్ రావు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కార్యక్రమాలను పర్యవేక్షించారు.



పూజల్లో పాల్గొన్న భక్తులు

వైభవంగా ప్రతిష్ఠ వేడుకలు

పెద్ద దోర్నాల, మే 10 (ఆంధ్రజ్యోతి) : శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ఆవరణలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ గోపుర కలశ, శిఖర ప్రతిష్ఠా మహోత్సవాన్ని శనివారం వైభోపేతంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాలలో మొదటి రోజు ఆలయ అర్చకులు మణిస్వామి పర్యవేక్షణలో పలువురు దంపతులు ఉభయదాతలుగా పాల్గొన్నారు. వేద పండితులు గణపతి పూజ, గోపూజ, ఆరాధన, పుణ్యాహవాచనం, ప్రధాన కలశ ఆవాహనం, అఖండ స్థాపన, కంకణ ధారణ, మన్యసూక్త పారాయణ హోమాలు తదితర క్రతువులు నిర్వహించారు. భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కందుల

హనుమాన్ శోభాయాత్రను జయప్రదం చేయాలి

మార్కాపురం వన్‌టౌన్, మే 10 (ఆంధ్రజ్యోతి) : మార్కాపురంలో ఈనెల 22న జరిగే హనుమాన్ శోభాయాత్రను జయప్రదం చేయాలని కమిటీ సభ్యులు కోరారు. చెన్నకేశవస్వామి ఆలయంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి శనివారం శోభాయాత్ర పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో యాత్ర కన్వీనర్లు ఇమ్మడి వీరారావు, గుంటక వనజాక్షి, కృష్ణారావు, రంగస్వామి గౌడ్, గుంటక సుబ్బారెడ్డి, ఈవో గొలమారి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

అమరవీరుడు మురళీనాయక్‌కు నివాళి





టీడీపీ కార్యాలయంలో మురళీనాయక్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వైపాలెం నాయకులు, దోర్నాలలో శాంతి ర్యాలీ

ఎర్రగొండపాలెం, మే 10 (ఆంధ్రజ్యోతి) : భారత సైనికుడు మురళీనాయక్ మృతికి శనివారం ఎర్రగొండపాలెం టీడీపీ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు, టీడీపీ నాయకులు నివాళులర్పించారు. జోహార్ మురళీనాయక్ అంటూ ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గిరిజన సంఘం ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ


మురళీనాయక్ ఆత్మకు శాంతి కలగాలని నియోజకవర్గ గిరిజన సంఘం నాయకులు శనివారం శాంతి ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు మాజీ ఎంపీపీ మంత్రునాయక్, సర్పంచి అరుణాబాయ్, గిరిజన ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పెద్ద దోర్నాల : యుద్ధంలో అసువులు బాసిన అమరవీరుడు మురళీనాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని నాయకులు శనివారం శాంతి ర్యాలీ నిర్వహించారు. తెలుగు వీర జవాన్ మురళీ నాయక్ జోహార్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో మహంత్ నాయక్, కాశీరాం నాయక్, లాలూ నాయక్ గాలే నాయక్, బీజేపీ నాయకులు టీ శ్రీరాంరెడ్డి, ఎంఆర్‌పీఎస్ నాయకులు నాగభూషణం పాల్గొన్నారు.

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ఆదివారం, 11 మే 2025 | ప్రకాశం | 4 పేజీలు



దర్శి అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను సీఎంకు వివరిస్తున్న డాక్టర్ లక్ష్మి

ఏడాదిలోనే డాక్టర్ లక్ష్మి సాధించిన వాటిలో మచ్చుకు కొన్ని..

- మొగిలిగుండాల రిజర్వాయర్ పనులు ప్రారంభం
- ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ నిర్మాణ అంశాన్ని గాడిలో పెట్టడం
- కురిచేడు మండలానికి బయోగ్యాస్ ప్లాంటు మంజూరు
- దొనకొండ పారిశ్రామిక కారిడార్‌లో కదలిక వచ్చి సోలార్ పార్కు మంజూరు
- జలజీవన్ మిషన్‌లో దొనకొండ మండలంలోని 25 గ్రామాల చేర్పు
- సాగర్ కాలువల మరమ్మతు పనులకు రూ.3.5 కోట్లు మంజూరు
- తాళ్లూరు మండలంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులు పునఃప్రారంభం
- ఊరూరా సీసీ రోడ్ల నిర్మాణాలు
- ఇంటింటికీ సంక్షేమ ఫలాలు
- మెగా జాబ్ మేళా నిర్వహణ ద్వారా 562 మందికి ఉద్యోగ అవకాశాలు
- మెడికల్ క్యాంపు ద్వారా ఉచిత వైద్యసేవలు



మంత్రి లోకేశ్‌తో డాక్టర్ లక్ష్మి

లక్ష్మీకటాక్షం ప్రదర్శించి..

రాజకీయ నాయకులకు మింగుడు పడని ఏకైక అంశం ఎన్నికలలో ఓటమి. అందునా కొత్తగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన వారైతే అసలు జీర్ణించుకోలేరు. పదవి రాకపోగా డబ్బు పోయిందంటూ అప్పటి వరకూ ఇచ్చిన ఊకదంపుడు హామీలను పక్కన పెట్టి కనిపించకుండా పోయే వారు అనేక మంది. అందులో కొందరు ఎన్నికల సమయానికి మేమున్నామంటూ మళ్లీ ముందుకు వస్తారు. అలాంటి నాయకుల గురించి దర్శి ప్రజలకైతే ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అన్ని ప్రధాన పార్టీలలోనూ అలాంటి వారిని చూసిన అనుభవం వారికి ఉంది. అయితే డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆ సంప్రదాయానికి ఫుల్ స్టాప్ పెట్టారు. ఓటమి బాధను క్షణాల్లో దిగమింగి తనలోని సేవా గుణానికి పదును పెట్టారు. 'రాజకీయాలు ఎన్నికల వరకే. ఆ తరువాత ప్రజాసేవ, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగాలి' అన్న చంద్రబాబు నాయుడు మాటలే స్ఫూర్తిగా ముందుకు సాగుతున్నారు. చిన్నతనంలోనే తాత, తండ్రి ద్వారా అలవర్చుకున్న సేవాగుణం.. ఆపై మెట్టినింటి నుంచి లభించిన అండదండలు.. నేనున్నంటూ నారా లోకేష్ నుంచి లభిస్తున్న ప్రోత్సాహం.. వీటన్నింటికీ మించి ఇచ్చిన మాటపై నిలబడాలి.. నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడపాలి.. తద్వారా దర్శిలోనే విజయబావుటా ఎగురవేసి అసెంబ్లీలో అడుగుపెట్టాలి.. అనే తపనతో ఆమె ముందడుగు వేస్తున్నారు. ఆమెలోని పట్టుదల, నిబద్ధత, సేవాగుణం, నాయకత్వ పటిమను గుర్తించి ఇటు పాలక పక్షనేతలు.. అటు పార్టీ నాయకత్వం ఆమెకు అన్ని విధాలా వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. అందుకే ఏడాది తిరగకుండానే అపరిష్కృతంగా ఉన్న అభివృద్ధి పనులకు ప్రాణం పోయగలిగారు. సిమెంటు రోడ్లతో గ్రామాల రూపురేఖలు మారుస్తున్నారు. తాగు, సాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. రాజకీయాలకతీతంగా సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇలా తొలి ఏడాది పూర్తయ్యే లోపే టీడీపీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు.



ఎన్నికల పర్యటనలో గర్భిణికి కాన్పు చేసిన అనంతరం శిశువుతో డాక్టర్ లక్ష్మి

టీడీపీ దర్శి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తొలి అడుగు ఫలప్రదం

నిర్దిష్ట లక్ష్యంతో ముందడుగు

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

ప్రజా సేవలో విజయం సాధించాలంటే ఆసక్తి ఒక్కటే చాలదు. ముందు ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులపై అవగాహన ఏర్పరచుకోవాలి. ఆపై నిర్దిష్ట లక్ష్యాన్ని ఎంచుకోవాలి. దాని సాధనకు పక్కా ప్రణాళికతో విరామం లేకుండా ముందుకు సాగాలి. అటు ముఖ్యమంత్రి, మంత్రులు.. ఇటు అధికారులను విసుగు లేకుండా కలవగలగాలి. పెద్దలు హామీ ఇచ్చినా కిందిస్థాయిలో ఫైలు కదిలేవిధంగా ప్రతి శాఖతోనూ సంప్రదింపులు చేయాలి. అప్పుడే అనుకున్న అభివృద్ధి లక్ష్యాన్ని సాధించగలుగుతారు. ఈ విషయంలో టీడీపీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ లక్ష్మి వేసిన తొలి అడుగులు విజయవంతమయ్యాయి. అభివృద్ధి పనుల సాధన విషయంలో ఆమె కార్యాచరణ ఔరా! అనిపిస్తోంది. ఎన్నికలకు నెల ముందే నియోజకవర్గానికి వచ్చిన ఆమె ప్రచార సమయంలోనే ప్రజలను ఓట్లు అడగడమే కాక వారి సమస్యలు, నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై అవగాహనకు రాగలిగారు. పూర్తిగా గ్రామీణ ప్రాంతంతో నిండిన నియోజకవర్గంలో ప్రజల తాగు, సాగునీటి సమస్యలే కాక ఇతర మౌలిక సమస్యలను పసిగట్టారు. అదేసమయంలో నియోజకవర్గం పారిశ్రామిక అభివృద్ధిలో ఆమడదూరంలో ఉండటాన్ని గుర్తించారు. గతంలో మంజూరై ముందుకు సాగని అభివృద్ధి పనులను అవగాహన చేసుకున్నారు. అంతకు మించి

టాప్‌టెన్ అంశాలపై ప్రధాన దృష్టి

నాయకులు ప్రజలకు, పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉండరనే ప్రజల భావనను అర్థంచేసుకున్నారు. తదనుగుణంగా ఇటు పాలన, అటు పార్టీ పరమైన అంశాలలో ఎలా ముందుకు వెళ్లాలన్న విషయంపై కార్యాచరణ రూపొందించుకున్నారు. ఆమేరకు కనీసం పది అంశాలను ప్రత్యేక ప్రాధాన్యతగా తీసుకున్నట్లు డాక్టర్ లక్ష్మి వెల్లడించారు.



చిన్నారిని పరీక్షిస్తున్న డాక్టర్ లక్ష్మి

పార్టీ శ్రేణులకు అండగా..

కష్టాలలో ఉన్న పార్టీ శ్రేణులకు నేనున్నాంటూ డాక్టర్ లక్ష్మి అండగా నిలుస్తున్నారు. ఈ మధ్య కాలంలో ఒక ప్రమాదంలో తెలుగుదేశం పార్టీకి చెందిన నలుగురు మృతి చెందారు. వారి కుటుంబాలను ఓదార్చడమే కాక.. పార్టీ, ప్రభుత్వంతో మాట్లాడి ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున రూ.20 లక్షలు ఇప్పించగలిగారు. అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రెండు రైతు కుటుంబాలకు చేయూతనిచ్చారు. ఒక్కో కుటుంబానికి రూ.7 లక్షల చొప్పున రూ.14 లక్షలు అందించగలిగారు. ఎన్నికల సమయంలో సామాన్యులపై పెట్టిన కేసులను ఎత్తివేయించడంలో సఫలీకృతులయ్యారు. వైద్యచికిత్స కోసం ఇబ్బందిపడ్డ 153 మంది పేద ప్రజల చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.1.58 కోట్లను అందజేసి వారి కళ్లలో ఆనందాన్ని చూశారు. వేసవిలో ప్రజల కోసం దర్శిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడంలోనూ ముందున్నారు.



వారంలో ఐదు రోజులు నియోజకవర్గంలోనే..

తొలుత ప్రజలకు, పార్టీ శ్రేణులకు నిరంతరం అందుబాటులో ఉండాలని నిర్ణయించుకున్నారు. అందులో భాగంగానే సొంత ఇంటి నిర్మాణాన్ని చేపడుతున్నారు. ప్రస్తుతం వారంలో ఐదు రోజులు నియోజకవర్గంలో ఉంటూ, ఒకరోజు సచివాలయానికి వెళ్తూ మరో రోజు వైద్యపరమైన వ్యవహారాలు చూసుకుంటూ ముందుకు సాగుతున్నారు. నియోజకవర్గంలో ఎక్కడ ఎవరికి ఏవిపత్కర పరిస్థితులు ఎదురైనా అక్కడ ప్రత్యక్షమవుతున్నారు. పార్టీ నిర్వహించే ప్రతి కార్యక్రమంలోనూ భాగస్వామ్యం అవుతున్నారు. పార్టీ సభ్యత్వ నిర్వహణలో లోకేష్ ద్వారా శభాష్ అనిపించుకోగలిగారు.

యానాది కాలనీకి విద్యుత్ సౌకర్యం

స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు గడచినా మండల కేంద్రంలోని ఓ యానాది కాలనీకి విద్యుత్ సౌకర్యం లేకపోవడాన్ని ఎన్నికల ప్రచారంలోనే డాక్టర్ లక్ష్మి దంపతులు గుర్తించారు. ముండ్లమూరు శివారులో ఉన్న ఆ కాలనీలో సుమారు 60 కుటుంబాల వారు జీవిస్తున్నారు. ఆ కాలనీ ఏర్పడి 30 ఏళ్లు గడిచింది. ప్రతి ఎన్నికల సమయంలో నాయకులు రావడం, విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇవ్వడం పరిపాటైంది. కానీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని గుర్తుంచుకుని ప్రభుత్వం ఏర్పడిన తొలి నెలలోనే ఆ కాలనీకి విద్యుత్ సౌకర్యం కల్పించి ఔరా! అనిపించుకున్నారు డాక్టర్ లక్ష్మి.



దీపం-2 పథకం లబ్ధిదారులతో డాక్టర్ లక్ష్మి

పది అంశాలకు ప్రాధాన్యం

ప్రజలకు, పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉండటమే కాక కొన్ని శాశ్వత అభివృద్ధి పనులు, ఇతర దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి సంబంధించి పదికిపైగా అంశాలను డాక్టర్ లక్ష్మి ప్రాధాన్యతగా తీసుకున్నారు. అందులో భాగంగా ముందుకు సాగని మొగిలిగుండాల రిజర్వాయర్ నిర్మాణానికి రూ. 10కోట్లు మంజూరు చేయించి పనులు ప్రారంభింపజేశారు. ఆగిపోయిన డ్రైవింగ్ స్కూల్ పనులకు సంబంధించి రూ.22 కోట్ల వరకూ మంజూరు చేయించేందుకు ప్రభుత్వం ద్వారా హామీ పొందారు. మరో రూ.6 కోట్లు అవసరమవుతాయని అధికారులు అంచనావేయడంతో ఆ నిధుల కోసం ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రుల చుట్టూ తిరుగుతున్నారు. అన్న క్యాంటీన్ నిర్మాణాన్ని చాలెంజ్‌గా తీసుకుని మంజూరు చేయించారు. సోలార్ పార్కు నిర్మాణానికి అసెంబ్లీ సాక్షిగా హామీ పొందారు. రిలయన్స్ సంస్థ బయోగ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్న విషయాన్ని గుర్తించి ఒక ప్లాంటును మంజూరు చేయించగలిగారు. అలాగే దర్శి మునిసిపాలిటీకి సొంతభవనం, డిగ్రీ కాలేజీకి భవన నిర్మాణం, మండల కేంద్రమైన దొనకొండ నుంచి దర్శికి రోడ్డు, రైతుల కోసం కోల్డ్ స్టోరేజీ ఏర్పాటు అంశాలను ప్రాధాన్యతగా తీసుకుని ముందుకు సాగుతున్నారు. తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించారు. జలజీవన్ తొలి విడతలోనే నియోజకవర్గానికి చెందిన 25 గ్రామాలను చేర్పించగలిగారు. ఇలా ప్రత్యేక ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపట్టడం ద్వారా అనతికాలంలోనే విజయాలు లభిస్తున్నట్లు లక్ష్మి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఉదాహరణకు తూర్పు గంగవరం నుంచి తాళ్లూరు వరకు 6 కి.మీ పొడవున రోడ్డు నిర్మాణానికి రూ.4.5 కోట్లు మంజూరు చేయించి పూర్తి చేయించిన విషయాన్ని లక్ష్మి వివరించారు. ఇదేతరహాలో ప్రాదాన్యత క్రమంలో మిగిలిన పనులను కూడా పూర్తి చేసి విజయం సాధిస్తానన్న నమ్మకాన్ని ఆమె వ్యక్తం చేశారు.

రాజకీయాలకతీతంగా సేవ

ప్రజా సేవలోనూ రాజకీయ జోక్యం పెరిగిన ప్రస్తుత తరుణంలో రాజకీయలకతీతంగా డాక్టర్ లక్ష్మి ముందడుగు వేయగలుగుతున్నారు. సొంత పార్టీ శ్రేణుల నుంచి ఒత్తిడి వచ్చినా వారికి నచ్చచెప్పుకుని పార్టీ రహితంగా ప్రజలకు అటు తనకు వచ్చిన వైద్యంపరంగా, ఇటు ప్రభుత్వ పరంగా సేవ చేస్తున్నారు. అందులో కూడా దశాబ్దాల కాలంగా కనీసం విద్యుత్ సౌకర్యం, ఇంటి పట్టా పొందలేకపోయిన అభాగ్యులను అక్కున చేర్చుకుని వారికి చేయూతనిస్తున్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ఓ గర్భిణి పురిటినొప్పులతో విలవిల్లాడుతుండటాన్ని చూసి ఆమె సకాలంలో వైద్య సేవలందించి తల్లీబిడ్డను కాపాడి ప్రశంసలందుకున్నారు. ఆ తరువాత అలాంటి వైద్యసేవలతో ఎందరికో అండగా నిలిచారు.

- దొనకొండ మండలం రామాపురం గ్రామానికి చెందిన ఓ మహిళ గర్భందాల్చి సమస్యాత్మక వ్యాధితో ఇబ్బందిపడగా ఆమె ప్రాణాలను కాపాడగలిగారు. ఎన్నో అస్పత్రుల చుట్టూ తిరిగి వైద్య చికిత్సకు రూ.4 లక్షల నుంచి రూ.5లక్షల వరకూ ఖర్చవుతుందని చెప్పడంతో అంత ఆర్థిక స్తోమత లేక ఆ మహిళ నరసరావుపేటలోని కడియాల వైద్యశాలకు వెళ్లారు. తాము దర్శి నియోజకవర్గం నుంచి వచ్చామని చెప్పగానే వైద్య సిబ్బంది డాక్టర్ లక్ష్మికి సమాచారం ఇచ్చారు. వెంటనే ఆమె రంగంలోకి వచ్చి చికిత్స చేపట్టారు. అదే సమయంలో ఆ ప్రాంతానికి చెందిన కొందరు టీడీపీ నాయకులు ఆ మహిళ వైసీపీ కుటుంబానికి చెందిన వారని, గతంలో తమను ఇబ్బంది పెట్టిన ఫీల్డ్ అసిస్టెంట్ మేనకోడలు అని చెప్పారు. కానీ లక్ష్మి ఇక్కడ రాజకీయాలు అనవసరమని, ఆమెను కాపాడడమే తన లక్ష్యమని వైద్య చికిత్స అందించారు. రూ.లక్షలు కాకుండా రూ.వేల ఖర్చుతోనే ఆమెను సురక్షితంగా ఇంటికి పంపారు.
- తాళ్లూరు మండలం సోమరవప్పాడు గ్రామంలో గిరిజనులైన 42 కుటుంబాల వారు ఇంటి స్థలాల కోసం దశాబ్దాల నుంచి ఎదురు చూస్తున్నారు. వారిలో 22 కుటుంబాల వారు టీడీపీ పక్షాన, ఇతరులు ఇంకో రాజకీయ పార్టీవైపు ఉన్నారు. ప్రతిసారీ పాలక పెద్దలు ఒకవైపు వారికి పట్టాలు ఇప్పించే పనిచేయడం, గిరిజనులు విభేదాలతో రచ్చకెక్కడం, ఆపని మధ్యలో నిలిచిపోవడం జరుగుతూ వస్తోంది. ప్రస్తుతం డాక్టర్ లక్ష్మి, ఆమె భర్త లలిత్‌సాగర్ ఆ గ్రామస్థులతో ఒకటికి పలుమార్లు సమావేశమై సొంత పార్టీ వారిని ఒప్పించి 42 కుటుంబాల వారికి నివేశన స్థలాలు ఇప్పించే కార్యక్రమాన్ని చేపట్టారు. రాజకీయంగా పార్టీకి ప్రాధాన్యం ఇస్తూనే సేవలో పార్టీలకతీతంగా ముందుకు సాగుతున్న వారి విధానాన్ని సాధారణ ప్రజలు అభినందిస్తున్నారు.
- కురిచేడు మండలంలో పడమర నాయుడుపాలెం అనే గ్రామం ఉంది. అక్కడ బలహీనవర్గాలకు చెందిన వారు టీడీపీ పక్షాన, దళిత వర్గానికి చెందిన వారు అప్పట్లో కాంగ్రెస్, అనంతరం వైసీపీ పక్షాన ఉన్నారు. అందులో దళిత కుటుంబీకులు 54 మంది ఇంటి స్థలాల కోసం అనాదిగా ఎదురుచూస్తున్నారు. గతంలో ఓ నాయకుడు హడావుడిగా పట్టాలు ఇచ్చారు. కానీ స్థలాలు అప్పగించ లేదు. ప్రతి ఎన్నికల సమయంలో హామీ ఇస్తున్నారు తప్ప పనులు కావడం లేదు. వారి సమస్యను గుర్తించిన డాక్టర్ లక్ష్మి దంపతులు వారికి ఇంటి స్థలాలు అప్పగించేందుకు శ్రీకారం చుట్టారు. ఆ వెంటనే స్థానిక టీడీపీ నాయకులు జోక్యం చేసుకుని వారు మన పార్టీ కాదు, ఆ పని విషయం వదిలి వేయాలంటూ ఒత్తిడి తెచ్చారు. కానీ రాజకీయ అంశాలకు అతీతంగా ముందగుడు వేస్తున్న లక్ష్మి తహసీల్దార్‌తో మాట్లాడి వారికి ఇంటి స్థలాలు ఇచ్చే ఏర్పాటు చేశారు.

టీడీపీ దర్శి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి జన్మదినోత్సవ ప్రత్యేక సంచిక



నేను ఉన్నాను.. ఉంటాను..!

మాట మీద నిలబడటం నాతత్వం
ఓటమి బాధించింది..
లోకేష్ విధానం స్ఫూర్తినిచ్చింది
అభివృద్ధిలో తొలి అడుగు సంతృప్తికరం
స్థానిక ఎన్నికలపై ప్రత్యేక దృష్టి
కూటమి పార్టీలతో సమన్వయంతో ముందడుగు
'ఆంధ్రజ్యోతి'తో డాక్టర్ లక్ష్మి

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

'గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందడం బాదేసింది. కానీ నెల ముందు నియోజకవర్గానికి వచ్చిన నన్ను కూటమి పార్టీల శ్రేయోభిలాషులు గౌరవించి లక్ష మందికి పైగా ఓట్లు వేశారు. ఆ విషయాన్ని విస్మరించకూడదు. ఈ విషయంలో ఓటమి అనంతరం మంగళగిరిలో అద్భుత విజయం సాధించిన రాష్ట్ర మంత్రి నారా లోకేష్ విధానమే నాకు స్ఫూర్తి. దానికితోడు మాట మీద నిలబడటం, నిరంతర ప్రజాసేవ ద్వారా ప్రజలకు మరింత దగ్గరవడం నా విధానం. అందుకు అనుగుణంగా ఇటు ప్రజాసేవ, అటు అభివృద్ధి సాధన ద్వారా అందరి మెప్పు పొందాలని నిర్ణయించుకున్నాను. గత ఎన్నికల్లో వచ్చిన లక్ష ఓట్లను లక్షన్నర ఓట్లుగా మార్చుకొని వచ్చే ఎన్నికల్లో తప్పనిసరిగా విజయం సాధించాలని నిర్ణయించుకున్నా. వచ్చే పాతికేళ్లు రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తా. అందుకే ఇక్కడే ఉన్నాను' అని దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి స్పష్టం చేశారు. ఆమె ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగు పెట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు అంశాలపై స్పష్టమైన అభిప్రాయాలను వెల్లడించారు. ఒక ప్రశ్నకు బదులుగా నిజమే..! నియోజకవర్గంలో టీడీపీకి 1999 నుంచి ఎన్నికలప్పుడు ఒక నాయకుడు రావడం అనంతరం వెళ్లిపోవడం జరిగిందన్నారు. అంతెందుకు గెలిచినా ఓడినా ఇతర పార్టీల నాయకులు కూడా అదే తరహాలో ముందుకు సాగారన్నారు. ఆ సంప్రదాయానికి తాను ఫుల్‌స్టాప్ పెట్టానన్నారు. అభివృద్ధిలో నియోజకవర్గం రూపురేఖలు మారుస్తానని ప్రకటించారు. పార్టీ శ్రేణులతోపాటు ప్రజలందరికీ తోబుట్టువుగా అందుబాటులో ఉండి పని చేస్తానని డాక్టర్ లక్ష్మి స్పష్టం చేశారు.

తొలి అడుగు సంతృప్తికరం

అభివృద్ధి సాధన, ప్రజలకు అందుబాటులో ఉండటంలో తన తొలి అడుగు సంతృప్తికరంగానే సాగిందని డాక్టర్ లక్ష్మి చెప్పారు. తాను ఏరోజూ, ఏ విషయంలోనూ ప్రజలకు, పార్టీ శ్రేణులకు అందుబాటులో లేనో చెప్పాలని ఎదురు ప్రశ్న వేశారు. సాధారణ ప్రజలెవ్వరు పిలిచినా పలికానన్నారు. ప్రభుత్వపరంగానే గాక తన కుటుంబ పరంగా, వైద్య సేవాపరంగా సహాయపడ్డానని ఆమె తెలిపారు. సేవా కార్యక్రమాల విషయంలో టీడీపీ శ్రేణులు అసంతృప్తిగా లేరా అన్న ప్రశ్నకు బదులిస్తూ ఈ విషయంలో చంద్రబాబు మాటలే నాకు స్ఫూర్తి అన్నారు. సాధారణ ప్రజలకు సేవ చేయడంలో రాజకీయాలు చూడనని కరాఖండితంగా వెల్లడించారు.

మా నాయకుల గెలుపే ముఖ్యం

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నా గెలుపు ఎంత ముఖ్యమో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మా కూటమి పార్టీల నాయకుల విజయం అంతే ముఖ్యమని డాక్టర్ లక్ష్మి అన్నారు. అందుకు అనుగుణంగా గ్రామాల వారీగా ప్రణాళికలు రూపొందించుకుని సమష్టిగా ముందుకు సాగుతున్నామన్నారు.

జనసేనకు సముచిత ప్రాధాన్యం

కూటమి పార్టీల్లో స్థానికంగా ఉన్న పరిస్థితులను బట్టి జనసేన, అలాగే అన్ని సామాజికవర్గాల వారికి నామినేటెడ్, పార్టీ పదవుల్లో సముచిత స్థానం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఏఎంసీ చైర్మన్ పదవిని కాపు సామాజికవర్గం వారికి, వైస్ చైర్మన్ పదవిని బీసీలకు, రెండు డైరెక్టర్ పదవులను జనసేనకు కేటాయించడాన్ని ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారు.

కురిచేడుకు వరం సీబీజీ ప్లాంటు

పట్టుబట్టి సాధించిన డాక్టర్ లక్ష్మి

కురిచేడు, మే 10 (ఆంధ్రజ్యోతి) : కురిచేడు మండలం గంగదొనకొండ గ్రామం వద్ద రిలయన్స్ కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ప్లాంట్ ఏర్పాటుకు దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి ఎనలేని కృషి చేశారు. దాన్ని పట్టుబట్టి సాధించారు. ఈ ప్లాంటు ఏర్పాటు వలన అనేక ప్రయోజనాలు చేకూరనున్నాయి. ఇటు రైతులకు ఆర్థిక ప్రయోజనంతోపాటు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. పరిశ్రమల స్థాపన విషయంలో కూటమి ప్రభుత్వం దూకుడు మీద ఉంది. అందులో భాగంగా రిలయన్స్ సంస్థతో రాష్ట్రంలో 500 సీబీజీ ప్లాంట్‌ల ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకుంది. తొలిగా కనిగిరి నియోజకవర్గంలోని పీసీపల్లి మండలంలో ఒక ప్లాంట్‌కు భూమి పూజ కూడా చేశారు. అదేసమయంలో కురిచేడు మండలం గంగదొనకొండ గ్రామంలో ప్లాంటు ఏర్పాటుకు గొట్టిపాటి లక్ష్మి తనవంతు కృషి చేసి సాధించారు. రెవెన్యూ అధికారులు 799.40 ఎకరాల భూమిని కేటాయించారు. అందులో వెంటనే రిలయన్స్ సంస్థ పనులు ప్రారంభించింది. భూమిని చదును చేసింది. సీబీజీ ప్లాంట్ ఏర్పాటు ద్వారా కురిచేడు, దొనకొండ మండలాల రైతులకు ఎంతో మేలు చేకూరనుంది. ప్రభుత్వం ఇచ్చిన భూమితోపాటు రైతులు సైతం తమ సొంత పొలంలో రిలయన్స్ సంస్థ వారు సూచించిన విధంగా సాగు చేస్తే ఎకరాకు సంవత్సరానికి రూ.31వేలు, అసైన్డ్ భూమికి ఎకరాకు రూ.15 వేలు కంపెనీ చెల్లించనుంది. అంతేకాక రైతుల వద్ద నుంచి ఆవులు, గేదెల పేడను సైతం కొనుగోలు చేస్తారు. ఇలా రెండు విధాలుగా కర్షకులకు మేలు చేకూరుతుంది. అందుకే రైతులకు చేయూత ఇచ్చేవిధంగా ప్లాంటు ఏర్పాటుకు డాక్టర్ లక్ష్మి తనవంతు సహకారాన్ని అందించారు. దీంతో ఆమెకు మండలంలోని రైతులు, నిరుద్యోగులు ధన్యవాదాలు తెలుపుతున్నారు.


























టీడీపీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పుట్టినరోజు సందర్భంగా శనివారం రాత్రి తాడేపల్లిలో జరిగిన కార్యక్రమంలో ముందస్తు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఒంగోలు, కనిగిరి, గిద్దలూరు, మార్కాపురం ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, కందుల నారాయణరెడ్డి, ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎరిక్షన్‌బాబు, పొగాకు బోర్డు మాజీ వైస్‌చైర్మన్ గుత్తా వాసు తదితరులు









శాస్త్రోక్తంగా అష్ట బంధన మహా సంప్రోక్షణ





కల్యాణంలో లక్ష్మీపద్మావతి సమేత వేంకటేశ్వరుడు
సంప్రోక్షణ నిర్వహిస్తున్న అర్చకులు

మార్కాపురం వన్‌టౌన్, మే 10 (ఆంధ్రజ్యోతి) : గుండ్లకమ్మ నదీ తీరానా ఉన్న శ్రీలక్ష్మి పద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో అష్ట బంధన మహా సంప్రోక్షణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఏవీకే నరసింహాచార్యులు మాట్లాడుతూ.. అష్ట బంధన మహా సంప్రోక్షణ 12 సంవత్సరాలకోసారి నిర్వహిస్తారని, స్వామివారికి దివ్య తేజస్సు కలగడం కోసం ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేస్తామని చెప్పారు. వేంకటేశ్వరుని మూలవిరాట్‌కు ప్రత్యేక పూజల అనంతరం లక్ష్మీ పద్మావతి సమేత వేంకటేశ్వరుని ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి వైభవంగా శాంతి కల్యాణం నిర్వహించారు. స్వామి మూలవిరాట్ నిజరూప పాదస్పర్శ దర్శనానిన భక్తులకు కల్పించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు చెక్కా మాలకొండ నరసింహారావు ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.







పొలాల్లో దొంగలు చోరీ చేస్తున్న సోలార్ బ్యాటరీలు

దొంగల పాలవుతున్న సోలార్ బ్యాటరీలు

రైతుల ఆందోళన

కంభం, మే 10 (ఆంధ్రజ్యోతి) : కంభం మండలంలోని పలు గ్రామాలలో రాత్రివేళ పంట రక్షణ కోసం ఏర్పాటు చేస్తున్న సోలార్ బ్యాటరీలను దొంగలు చోరీ చేస్తుండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కంభం మండలం మదారుపల్లి, నర్సిరెడ్డి పల్లి, తురిమెళ్ల పంచాయతీల పరిధిలో రైతులు తమ పొలాల్లో వేసిన పంట రక్షణ కోసం రాత్రి వేళ అడవి పందులు, ఇతర జంతువులు రాకుండా చుట్టూ కంచె వేసి, దానికి రూ.6వేల విలువ చేసే సోలార్ బ్యాటరీకికి కనెక్షన్ ఇస్తారు. ఏదైనా జంతువులు పొలాల్లోకి వెళ్లేటప్పుడు కంచెకు తగలగానే ఆ జంతువుకు చిన్నపాటి షాక్ తగులుతుందని, దాంతో జంతువుకు ప్రాణహాని ఉండదని రైతులు చెప్తున్నారు. దీంతో పొలాల్లోకి రాకుండా జంతువులు వెళ్లిపోతాయని తెలిపారు. తాము ఒక్కో బ్యాటరీ రూ.6వేలకు తెచ్చి తమ పొలాల్లో ఏర్పాటు చేసుకుంటే రాత్రివేళ దొంగలు ఆ బ్యాటరీలను ఎత్తుకెళ్తున్నారని మదారుపల్లె గ్రామ రైతులు పార్శ రమణ, ఆరవీటి మౌలాలి, కాకర్ల రోశయ్య ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొలాలకు రక్షణ కంచె లేకుండా తాము పంటలు పండించలేమన్నారు. మదారుపల్లి, నర్సిరెడ్డిపల్లి, పెద్దనల్లకాల్వ, తురిమెళ్ల గ్రామాలలోని పొలాల్లో ఏర్పాటు చేసిన 30కి పైగా బ్యాటరీలను దొంగలు ఎత్తుకెళ్లారని రైతులు తెలిపారు. అర్ధవీడు పోలీసులు ఆయా గ్రామాల పరిధిలోని రోడ్ల వెంట సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తే బ్యాటరీలను దొంగిలించే వ్యక్తులను గుర్తించవచ్చన్నారు. సీసీ కెమెరాలకు అయ్యే ఖర్చును తామే ఇస్తామని, పోలీసులు సహకరించాలని రైతులు కోరారు.
















తూర్పుగంగవరంలో చెత్తసంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీపీవో గొట్టిపాటి వెంకటనాయుడు

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలి

» డీపీవో గొట్టిపాటి వెంకటనాయుడు

తాళ్లూరు, మే 10(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలతో పాటు తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టిసారించాలని జిల్లా పంచాయతీ అధికారి గొట్టిపాటి వెంకటనాయుడు అన్నారు. శనివారం మండలంలోని తూర్పు గంగవరం, రామభద్రాపురం, నాగంబొట్లపాలెం, బొద్దికూరపాడు, లక్కవరం, దోసకాయలపాడు, బెల్లంకొండవారిపాలెం, మాధవరం, తాళ్లూరు, శివరాంపురం, కొర్రపాటివారిపాలెం గ్రామపంచాయతీల్లో చెత్త తయారీకేంద్రాలను ఆయన పరిశీలించారు.

ఈకేంద్రాలు నిరుపయోగంగా ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తాళ్లూరులో దోర్నపు వాగు ఒడ్డున చెత్తా, చెదారం పెద్ద కుప్పలుగా వేసి ఉండటంపై ఎంపీడీవో హనుమంతరావుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దోర్నపు వాగునీరు సమీపాన గల గుండ్లకమ్మ రిజర్వాయర్‌కు చేరి నీరు కలుషితమవుతుందన్నారు. పూడికతో పేరుక పోయే ప్రమాదమున్నందున తక్షణమే తొలగించాలని ఆదేశించారు. చెత్తసంపద తయారీ కేంద్రాల ప్రాధాన్యతను ఎన్నిసార్లు వివరించినా ఎందుకు శ్రద్ధ చూపటంలేదన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు ఏం చేస్తున్నారని ఎంపీడీవోను ప్రశ్నించారు. పన్ను వసూళ్లను వేగవంతం చేయాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో హనుమంతరావు, పంచాయతీ కార్యదర్శులు అజయ్‌కీర్తి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు తాళ్లూరులో విద్యుత్‌కు అంతరాయం

తాళ్లూరు, మే 10 (ఆంధ్రజ్యోతి): తాళ్లూరులో విద్యుత్ టవర్ లైన్ల నిర్మాణం జరుగుతున్నందున ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకు విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందని దర్శి డీఈ శ్రీనివాసరావు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

కురిచేడులో వర్షం

కురిచేడు, మే 10(ఆంధ్రజ్యోతి): కురిచేడులో శనివారం సాయంత్రం వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండప్రచండంగా కాని సాయంత్రానికి వర్షం కురవడంతో చల్లబడింది. పెద్ద వర్షం కురవకపోయినా వాతావరణం చల్లబడటంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

పీసీపల్లి, మే 10(ఆంధ్రజ్యోతి): కిశోరి బాలికలు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ షేక్ జరీన అన్నారు. మండలంలోని నేరేడుపల్లి 2 అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కిశోరి వికాస కార్యక్రమం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని అన్నారు. ఆదివారం మదర్స్‌డే సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో తల్లికి వందనం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, కిశోరి బాలికలు, గర్భిణులు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

తాళ్లూరు, మే 10(ఆంధ్రజ్యోతి): తాళ్లూరులోని ఏబీసీ స్కూల్‌లో ఆదివారం ఒంగోలు జిమ్స్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీటీపీయా మర్తి ప్రభుదాసు తెలిపారు. తాళ్లూరు ప్రాంత ప్రజలు సద్వినియోగించుకోవాలని కోరారు.

అద్దె భవనాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు

» ఇరుకు గదుల్లో చిన్నారుల అవస్థలు
» పట్టించుకోని అధికారులు

పామూరు, మే 10 (ఆంధ్రజ్యోతి): పామూరు, సీఎస్‌పురం మండలాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు చాలిచాలనీ అద్దె భవనాల్లో నిర్వహిస్తుండటంతో చిన్నారులతోపాటు సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. పామూరు మండలంలో పామూరు, వగ్గంపల్లి, బొట్లగూడూరు సెక్టార్ల పరిధిలో 79 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో 44 అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. సీఎస్‌పురం మండలంలో డీజీపేట, సీఎస్‌పురం, ఆర్‌కేపల్లి సెక్టార్ల పరిధిలో 73 కేంద్రాలు ఉన్నాయి. వీటిలో 20 అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న కేంద్రాలకు ప్రభుత్వం ప్రతినెలా అద్దెలు చెల్లిస్తున్నది. పామూరు, సీఎస్‌పురం లాంటి పట్టణ కేంద్రాలలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం చెల్లిస్తున్న నామమాత్రపు అద్దెలకు విశాలమైన భవనాలు దొరకటం కష్టతరంగా మారుతుందని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


అద్దె భవనంలో నడుస్తున్న అంగన్‌వాడీ కేంద్రం

గత వైసీపీ ప్రభుత్వం నాడు- నేడు కింద అంగన్‌వాడీ కేంద్రాలను విస్మరించింది. ప్రభుత్వం చెల్లించే అద్దెలకు చిన్నపాటి గదులు మాత్రమే దొరుకుతున్నాయి. వాటిల్లో చిన్నారులకు విద్యాబోధన, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం తయారు చేసి వడ్డించడం, సరుకులను నిల్వచేయడం ఇబ్బందిగా ఉంది. పామూరు పట్టణంలో మండల కాంప్లెక్స్ ఆవరణలో భవనాన్ని నిర్మించి ప్రారంభించారు. అయితే, ఆర్‌అండ్‌బీ రోడ్డును దాటి చిన్నారులు కేంద్రానికి రావడం కష్టతరంగా ఉంది. ప్రమాదాలకు భయపడి కేంద్రాన్ని మూసివేసి స్థానికంగా అద్దింట్లో కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ఖాళీగా ఉన్న ఆ భవనంలో గ్రామ సచివాలయ, రైతు భరోసా, విలేజ్ క్లినిక్ కేంద్రాల నిర్మాణ పనులకోసం వచ్చిన సిమెంట్ బస్తాలు, ఇతర సామగ్రిని పెట్టుకోవడానికి గోడౌన్‌గా మార్చారు. గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలు ఉన్నప్పటికీ అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణాలకు రెవెన్యూ అధికారులు తగిన స్థలాలు మంజూరు చేయడంలో అలసత్వం వహిస్తున్నారనే ఆరోపణలు వినివస్తున్నాయి. కూటమి పాలకులు స్పందించి పక్కా భవనాల నిర్మించి చిన్నారుల ఇబ్బందులను తొలగించాలని పలువురు కోరుతున్నారు.


నిరుపయోగంగా ఉన్న అంగన్‌వాడీ భవనం

వివాదాస్పద స్థలంలో నిర్మాణాలు

కురిచేడు, మే 10(ఆంధ్రజ్యోతి): కురిచేడు - దర్శి రోడ్డులో ఓ వివాదాస్పద స్థలంలో నిర్మాణాలు చేస్తుండటంతో ఆ నిర్మాణాలను ఒకవర్గం వారు అడ్డుకున్నారు. పంచాయతీ కార్యాలయానికి దగ్గరలో రెండు సెంట్ల ప్రభుత్వ భూమి ఉంది. ఆ భూమి గత కొంతకాలంగా వివాదాస్పదంగా మారింది. ఈభూమి ప్రభుత్వానికి చెందినదని ఎవరూ నిర్మాణాలు చేయవద్దని రెవెన్యూ అధికారులు బోర్డు పెట్టారు. ఆ స్థలంలో శనివారం ఆక్రమించిన వారు నిర్మాణాలు చేస్తుంటే రెండోవర్గం వారు అడ్డుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. రెండు రోజుల క్రితం దర్శి డీఎస్పీ సైతం ఆ భూమిని పరిశీలించి ఎవరూ నిర్మాణాలు చేయవద్దని సూచించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో నిర్మాణాలను నిలిపివేశారు.

బాల్యవివాహాలతో అనారోగ్య సమస్యలు

పామూరు, మే 10 (ఆంధ్రజ్యోతి): బాల్యవివాహాలు చేయడం ద్వారా బాలికలకు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని బొట్లగూడూరు ప్రభుత్వ వైద్యశాల అధికారి డాక్టర్ హరిబాబు అన్నారు. శనివారం మండలంలోని బోడవాడ గ్రామంలోగల అంగన్‌వాడీ కేంద్రంలో కిశోరి వికాసం, పునరుత్పత్తి, ఆరోగ్యం, బాల్యవివాహాలతో కలిగే దుష్ప్రభావాలు అనే అంశంపై సూపర్‌వైజర్ పద్మజ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ హరిబాబు మాట్లాడుతూ చిన్న వయసులో గర్భం దాల్చడం వల్ల అనేక ఆరోగ్యపర సమస్యలు వస్తాయన్నారు. కార్యక్రమంలో ఆశ, ఆరోగ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు, కిశోరి బాలికలు, తల్లులు పాల్గొన్నారు.

పొగాకు రైతులకు మెరుగైన ధర కల్పిస్తాం

మద్దిపాడు, మే 10(ఆంధ్రజ్యోతి): పొగాకు రైతులకు మెరుగైన ధర కల్పించి సకాలంలో అమ్మకాలు పూర్తి చేయడానికి కృషి చేస్తామని బోర్డు ఆర్‌ఎం లక్ష్మణరావు పేర్కొన్నారు. శనివారం వెల్లంపల్లి వేలం కేంద్రాన్ని ఆయన సందర్శించి వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌ఎం మాట్లాడుతూ 160 మిలియన్ కిలోలు లక్ష్యం కాగా 220 మిలియన్ కిలోలు పొగాకు పంట సాగు చేశారని అంచనాలు వస్తున్నాయని, ధరల విషయం వ్యాపారులతో సంప్రదింపులు చేస్తున్నామన్నారు. వ్యాపారులకు ఆర్డర్లు ఖరారు కావడానికి ఈ నెల మూడో వారం వరకు సమయం పడుతుందని చెప్పారు. అవి ఖరారు అయితే అన్ని రకాల పొగాకు కొనుగోలు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. రానున్న 15 రోజుల్లో నోబిడ్ బేళ్లు తగ్గించాలని సూచించారు. కార్యక్రమంలో వేలం కేంద్రం కార్యనిర్వహణాధికారి కోవి రామకృష్ణ, రైతు సంఘం అధ్యక్షులు అబ్బూరి శేషగిరిరావు, రావి ఉమామహేశ్వరరావు, మండువ గోవిందరాజులు, మండవ శ్రీరామమూర్తి, నారిపెద్ది వరహాలచౌదరి, బోయపాటి వెంకట్య, జజ్జర శరత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సీహెచ్‌వోల దీక్షలు

ఒంగోలు కలెక్టరేట్, మే 10 (ఆంధ్రజ్యోతి): కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక కలెక్టరేట్ ఎదుట చేపట్టిన దీక్షలు శనివారం కూడా కొనసాగాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సంఘం నాయకులు మాట్లాడుతూ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యల పరిష్కారం కోసం గత 12 రోజులుగా దీక్షలు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధకరమన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఆరు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న సీహెచ్‌వోలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. 23శాతం ఇంక్రిమెంట్‌తో పాటు పెండింగ్ జీతాలను చెల్లించాలన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్, ప్రసన్న, జీవనజ్యోతి, జయశ్రీ, రమేష్, కామేష్, రామాంజనేయులు పాల్గొన్నారు.

సైనికుల ధైర్యసాహసాలు అనిర్వచనీయం

ఒంగోలు కలెక్టరేట్, మే 10 (ఆంధ్రజ్యోతి): భారత సైన్యం విజయాన్ని కాంక్షిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో శనివారం పూజలు నిర్వహించారు. ఒంగోలు నగరం కొత్తపట్నం బస్టాండులోని శివాలయంలో ఆపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి యోగయ్యయాదవ్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు శెగ్గం శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షుడు పీవీ శివారెడ్డి, నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సైనికుల ధైర్యసాహసాలను కీర్తించారు. కార్యక్రమంలో రాయపాటి అజయ్‌కుమార్, సీతారామయ్య, జె.రమాదేవి, బి.విజయారావు, రాజశేఖర్, దామోదర్, రాజేష్ వర్మ, గుర్రం రంగనాథ్, ధనిశెట్టి రాము, తదితరులు పాల్గొన్నారు.

కొండపి: దేశం కోసం పాకిస్తాన్‌పై పోరాడు తున్న వీర జవాన్లకు మద్దతుగా బీజేపీ ఆధ్వర్యంలో కొండపిలో ర్యాలీ, మానవహారం శనివారం సాయంత్రం నిర్వహించారు. బీజేపీ సీనియర్ నాయకుడు, పొగాకు బోర్డు వైస్ చైర్మన్ బొడ్డపాటి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



ముండ్లమూరు ఎంపీడీవోగా సునీత

ముండ్లమూరు, మే 10 (ఆంధ్రజ్యోతి): ముండ్లమూరు ఎంపీడీవోగా సునీతను నియమిస్తూ జడ్పీ సీఈవో చిరంజీవి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆమె బాపట్ల జిల్లాలో ఈవోపీఆర్‌డీగా పనిచేస్తూ పదోన్నతిపై ఇక్కడికి వస్తున్నారు.










www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ఆదివారం, 11 మే 2025 | ప్రకాశం | 8 పేజీలు


దర్శి అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను సీఎంకు వివరిస్తున్న డాక్టర్ లక్ష్మి

ఏడాదిలోనే డాక్టర్ లక్ష్మి సాధించిన వాటిలో మచ్చుకు కొన్ని..

- మొగిలిగుండాల రిజర్వాయర్ పనులు ప్రారంభం
- ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ నిర్మాణ అంశాన్ని గాడిలో పెట్టడం
- కురిచేడు మండలానికి బయోగ్యాస్ ప్లాంటు మంజూరు
- దొనకొండ పారిశ్రామిక కారిడార్‌లో కదలిక వచ్చి సోలార్ పార్కు మంజూరు
- జలజీవన్ మిషన్‌లో దొనకొండ మండలంలోని 25 గ్రామాల చేర్పు
- సాగర్ కాలువల మరమ్మతు పనులకు రూ.3.5 కోట్లు మంజూరు
- తాళ్లూరు మండలంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులు పునఃప్రారంభం
- ఊరూరా సీసీ రోడ్ల నిర్మాణాలు
- ఇంటింటికీ సంక్షేమ ఫలాలు
- మెగా జాబ్ మేళా నిర్వహణ ద్వారా 562 మందికి ఉద్యోగ అవకాశాలు
- మెడికల్ క్యాంపు ద్వారా ఉచిత వైద్యసేవలు


మంత్రి లోకేష్‌తో డాక్టర్ లక్ష్మి

రాజకీయ నాయకులకు మింగుడు పడని ఏకైక అంశం ఎన్నికలలో ఓటమి. అందునా కొత్తగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన వారైతే అసలు జీర్ణించుకోలేరు. పదవి రాకపోగా డబ్బు పోయిందంటూ అప్పటి వరకూ ఇచ్చిన ఊకదంపుడు హామీలను పక్కన పెట్టి కనిపించకుండా పోయే వారు అనేక మంది. అందులో కొందరు ఎన్నికల సమయానికి మేమున్నామంటూ మళ్లీ ముందుకు వస్తారు. అలాంటి నాయకుల గురించి దర్శి ప్రజలకైతే ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అన్ని ప్రధాన పార్టీలలోనూ అలాంటి వారిని చూసిన అనుభవం వారికి ఉంది. అయితే డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆ సంప్రదాయానికి ఫుల్ స్టాప్ పెట్టారు. ఓటమి బాధను క్షణాల్లో దిగమింగి తనలోని సేవా గుణానికి పదును పెట్టారు. 'రాజకీయాలు ఎన్నికల వరకే. ఆ తరువాత ప్రజాసేవ, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగాలి' అన్న చంద్రబాబు నాయుడు మాటలే స్ఫూర్తిగా ముందుకు సాగుతున్నారు. చిన్నతనంలోనే తాత, తండ్రి ద్వారా అలవర్చుకున్న సేవాగుణం.. ఆపై మెట్టినింటి నుంచి లభించిన అండదండలు.. నేనున్నంటూ నారా లోకేష్ నుంచి లభిస్తున్న ప్రోత్సాహం.. వీటన్నింటికీ మించి ఇచ్చిన మాటపై నిలబడాలి.. నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడపాలి.. తద్వారా దర్శిలోనే విజయబావుటా ఎగురవేసి అసెంబ్లీలో అడుగుపెట్టాలి.. అనే తపనతో ఆమె ముందడుగు వేస్తున్నారు. ఆమెలోని పట్టుదల, నిబద్ధత, సేవాగుణం, నాయకత్వ పటిమను గుర్తించి ఇటు పాలక పక్షనేతలు.. అటు పార్టీ నాయకత్వం ఆమెకు అన్ని విధాలా వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. అందుకే ఏడాది తిరగకుండానే అపరిష్కృతంగా ఉన్న అభివృద్ధి పనులకు ప్రాణం పోయగలిగారు. సిమెంటు రోడ్లతో గ్రామాల రూపురేఖలు మారుస్తున్నారు. తాగు, సాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. రాజకీయాలకతీతంగా సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇలా తొలి ఏడాది పూర్తయ్యే లోపే టీడీపీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు.

లక్ష్మీకటాక్షం ప్రదర్శించి..


ఎన్నికల పర్యటనలో గర్భిణికి కాన్పు చేసిన అనంతరం శిశువుతో డాక్టర్ లక్ష్మి

రాజకీయాలకతీతంగా సేవ

ప్రజా సేవలోనూ రాజకీయ జోక్యం పెరిగిన ప్రస్తుత తరుణంలో రాజకీయలకతీతంగా డాక్టర్ లక్ష్మి ముందడుగు వేయగలుగుతున్నారు. సొంత పార్టీ శ్రేణుల నుంచి ఒత్తిడి వచ్చినా వారికి నచ్చచెప్పుకుని పార్టీ రహితంగా ప్రజలకు అటు తనకు వచ్చిన వైద్యంపరంగా, ఇటు ప్రభుత్వ పరంగా సేవ చేస్తున్నారు. అందులో కూడా దశాబ్దాల కాలంగా కనీసం విద్యుత్ సౌకర్యం, ఇంటి పట్టా పొందలేకపోయిన అభాగ్యులను అక్కున చేర్చుకుని వారికి చేయూతనిస్తున్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ఓ గర్భిణి పురిటినొప్పులతో విలవిల్లాడుతుండటాన్ని చూసి ఆమె సకాలంలో వైద్య సేవలందించి తల్లీబిడ్డను కాపాడి ప్రశంసలందుకున్నారు. ఆ తరువాత అలాంటి వైద్యసేవలతో ఎందరికో అండగా నిలిచారు.

- దొనకొండ మండలం రామాపురం గ్రామానికి చెందిన ఓ మహిళ గర్భందాల్చి సమస్యాత్మక వ్యాధితో ఇబ్బందిపడగా ఆమె ప్రాణాలను కాపాడగలిగారు. ఎన్నో అస్పత్రుల చుట్టూ తిరిగి వైద్య చికిత్సకు రూ.4 లక్షల నుంచి రూ.5లక్షల వరకూ ఖర్చవుతుందని చెప్పడంతో అంత ఆర్థిక స్తోమత లేక ఆ మహిళ నరసరావుపేటలోని కడియాల వైద్యశాలకు వెళ్లారు. తాము దర్శి నియోజకవర్గం నుంచి వచ్చామని చెప్పగానే వైద్య సిబ్బంది డాక్టర్ లక్ష్మికి సమాచారం ఇచ్చారు. వెంటనే ఆమె రంగంలోకి వచ్చి చికిత్స చేపట్టారు. అదే సమయంలో ఆ ప్రాంతానికి చెందిన కొందరు టీడీపీ నాయకులు ఆ మహిళ వైసీపీ కుటుంబానికి చెందిన వారని, గతంలో తమను ఇబ్బంది పెట్టిన ఫీల్డ్ అసిస్టెంట్ మేనకోడలు అని చెప్పారు. కానీ లక్ష్మి ఇక్కడ రాజకీయాలు అనవసరమని, ఆమెను కాపాడడమే తన లక్ష్యమని వైద్య చికిత్స అందించారు. రూ.లక్షలు కాకుండా రూ.వేల ఖర్చుతోనే ఆమెను సురక్షితంగా ఇంటికి పంపారు.

- తాళ్లూరు మండలం సోమరవప్పాడు గ్రామంలో గిరిజనులైన 42 కుటుంబాల వారు ఇంటి స్థలాల కోసం దశాబ్దాల నుంచి ఎదురు చూస్తున్నారు. వారిలో 22 కుటుంబాల వారు టీడీపీ పక్షాన, ఇతరులు ఇంకో రాజకీయ పార్టీవైపు ఉన్నారు. ప్రతిసారీ పాలక పెద్దలు ఒకవైపు వారికి పట్టాలు ఇప్పించే పనిచేయడం, గిరిజనులు విభేదాలతో రచ్చకెక్కడం, ఆపని మధ్యలో నిలిచిపోవడం జరుగుతూ వస్తోంది. ప్రస్తుతం డాక్టర్ లక్ష్మి, ఆమె భర్త లలిత్‌సాగర్ ఆ గ్రామస్థులతో ఒకటికి పలుమార్లు సమావేశమై సొంత పార్టీ వారిని ఒప్పించి 42 కుటుంబాల వారికి నివేశన స్థలాలు ఇప్పించే కార్యక్రమాన్ని చేపట్టారు. రాజకీయంగా పార్టీకి ప్రాధాన్యం ఇస్తూనే సేవలో పార్టీలకతీతంగా ముందుకు సాగుతున్న వారి విధానాన్ని సాధారణ ప్రజలు అభినందిస్తున్నారు.

- కురిచేడు మండలంలో పడమర నాయుడుపాలెం అనే గ్రామం ఉంది. అక్కడ బలహీనవర్గాలకు చెందిన వారు టీడీపీ పక్షాన, దళిత వర్గానికి చెందిన వారు అప్పట్లో కాంగ్రెస్, అనంతరం వైసీపీ పక్షాన ఉన్నారు. అందులో దళిత కుటుంబీకులు 54 మంది ఇంటి స్థలాల కోసం అనాదిగా ఎదురుచూస్తున్నారు. గతంలో ఓ నాయకుడు హడావుడిగా పట్టాలు ఇచ్చారు. కానీ స్థలాలు అప్పగించ లేదు. ప్రతి ఎన్నికల సమయంలో హామీ ఇస్తున్నారు తప్ప పనులు కావడం లేదు. వారి సమస్యను గుర్తించిన డాక్టర్ లక్ష్మి దంపతులు వారికి ఇంటి స్థలాలు అప్పగించేందుకు శ్రీకారం చుట్టారు. ఆ వెంటనే స్థానిక టీడీపీ నాయకులు జోక్యం చేసుకుని వారు మన పార్టీ కాదు, ఆ పని విషయం వదిలి వేయాలంటూ ఒత్తిడి తెచ్చారు. కానీ రాజకీయ అంశాలకు అతీతంగా ముందగుడు వేస్తున్న లక్ష్మి తహసీల్దార్‌తో మాట్లాడి వారికి ఇంటి స్థలాలు ఇచ్చే ఏర్పాటు చేశారు.

నిర్దిష్ట లక్ష్యంతో ముందడుగు

టాప్‌టెన్ అంశాలపై ప్రధాన దృష్టి

టీడీపీ దర్శి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తొలి అడుగు ఫలప్రదం

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

ప్రజా సేవలో విజయం సాధించాలంటే ఆసక్తి ఒక్కటే చాలదు. ముందు ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులపై అవగాహన ఏర్పరచుకోవాలి. ఆపై నిర్దిష్ట లక్ష్యాన్ని ఎంచుకోవాలి. దాని సాధనకు పక్కా ప్రణాళికతో విరామం లేకుండా ముందుకు సాగాలి. అటు ముఖ్యమంత్రి, మంత్రులు.. ఇటు అధికారులను విసుగు లేకుండా కలవగలగాలి. పెద్దలు హామీ ఇచ్చినా కిందిస్థాయిలో ఫైలు కదిలేవిధంగా ప్రతి శాఖతోనూ సంప్రదింపులు చేయాలి. అప్పుడే అనుకున్న అభివృద్ధి లక్ష్యాన్ని సాధించగలుగుతారు. ఈ విషయంలో టీడీపీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ లక్ష్మి వేసిన తొలి అడుగులు విజయవంతమయ్యాయి. అభివృద్ధి పనుల సాధన విషయంలో ఆమె కార్యాచరణ ఔరా! అనిపిస్తోంది. ఎన్నికలకు నెల ముందే నియోజకవర్గానికి వచ్చిన ఆమె ప్రచార సమయంలోనే ప్రజలను ఓట్లు అడగడమే కాక వారి సమస్యలు, నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై అవగాహనకు రాగలిగారు. పూర్తిగా గ్రామీణ ప్రాంతంతో నిండిన నియోజకవర్గంలో ప్రజల తాగు, సాగునీటి సమస్యలే కాక ఇతర మౌలిక సమస్యలను పసిగట్టారు. అదేసమయంలో నియోజకవర్గం పారిశ్రామిక అభివృద్ధిలో ఆమడదూరంలో ఉండటాన్ని గుర్తించారు. గతంలో మంజూరై ముందుకు సాగని అభివృద్ధి పనులను అవగాహన చేసుకున్నారు. అంతకు మించి నాయకులు ప్రజలకు, పార్టీ శ్రేణులకు, అందుబాటులో ఉండరనే ప్రజల భావనను అర్థంచేసుకున్నారు. తదనుగుణంగా ఇటు పాలన, అటు పార్టీ పరమైన అంశాలలో ఎలా ముందుకు వెళ్లాలన్న విషయంపై కార్యాచరణ రూపొందించుకున్నారు. ఆమేరకు కనీసం పది అంశాలను ప్రత్యేక ప్రాధాన్యతగా తీసుకున్నట్లు డాక్టర్ లక్ష్మి వెల్లడించారు.


చిన్నారిని పరీక్షిస్తున్న డాక్టర్ లక్ష్మి



వారంలో ఐదు రోజులు నియోజకవర్గంలోనే..

తొలుత ప్రజలకు, పార్టీ శ్రేణులకు నిరంతరం అందుబాటులో ఉండాలని నిర్ణయించుకున్నారు. అందులో భాగంగానే సొంత ఇంటి నిర్మాణాన్ని చేపడుతున్నారు. ప్రస్తుతం వారంలో ఐదు రోజులు నియోజకవర్గంలో ఉంటూ, ఒకరోజు సచివాలయానికి వెళ్తూ మరో రోజు వైద్యపరమైన వ్యవహారాలు చూసుకుంటూ ముందుకు సాగుతున్నారు. నియోజకవర్గంలో ఎక్కడ ఎవరికి ఏవిపత్కర పరిస్థితులు ఎదురైనా అక్కడ ప్రత్యక్షమవుతున్నారు. పార్టీ నిర్వహించే ప్రతి కార్యక్రమంలోనూ భాగస్వామ్యం అవుతున్నారు. పార్టీ సభ్యత్వ నిర్వహణలో లోకేష్ ద్వారా శభాష్ అనిపించుకోగలిగారు.

యానాది కాలనీకి విద్యుత్ సౌకర్యం

స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు గడచినా మండల కేంద్రంలోని ఓ యానాది కాలనీకి విద్యుత్ సౌకర్యం లేకపోవడాన్ని ఎన్నికల ప్రచారంలోనే డాక్టర్ లక్ష్మి దంపతులు గుర్తించారు. ముండ్లమూరు శివారులో ఉన్న ఆ కాలనీలో సుమారు 60 కుటుంబాల వారు జీవిస్తున్నారు. ఆ కాలనీ ఏర్పడి 30 ఏళ్లు గడిచింది. ప్రతి ఎన్నికల సమయంలో నాయకులు రావడం, విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇవ్వడం పరిపాటైంది. కానీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని గుర్తుంచుకుని ప్రభుత్వం ఏర్పడిన తొలి నెలలోనే ఆ కాలనీకి విద్యుత్ సౌకర్యం కల్పించి ఔరా! అనిపించుకున్నారు డాక్టర్ లక్ష్మి.

పార్టీ శ్రేణులకు అండగా..

కష్టాలలో ఉన్న పార్టీ శ్రేణులకు నేనున్నానంటూ డాక్టర్ లక్ష్మి అండగా నిలుస్తున్నారు. ఈ మధ్య కాలంలో ఒక ప్రమాదంలో తెలుగుదేశం పార్టీకి చెందిన నలుగురు మృతి చెందారు. వారి కుటుంబాలను ఓదార్చడమే కాక.. పార్టీ, ప్రభుత్వంతో మాట్లాడి ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున రూ.20 లక్షలు ఇప్పించగలిగారు. అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రెండు రైతు కుటుంబాలకు చేయూతనిచ్చారు. ఒక్కో కుటుంబానికి రూ.7 లక్షల చొప్పున రూ.14 లక్షలు అందించగలిగారు. ఎన్నికల సమయంలో సామాన్యులపై పెట్టిన కేసులను ఎత్తివేయించడంలో సఫలీకృతులయ్యారు. వైద్యచికిత్స కోసం ఇబ్బందిపడ్డ 153 మంది పేద ప్రజల చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.1.58 కోట్లను అందజేసి వారి కళ్లలో ఆనందాన్ని చూశారు. వేసవిలో ప్రజల కోసం దర్శిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడంలోనూ ముందున్నారు.


దీపం-2 పథకం లబ్ధిదారులతో డాక్టర్ లక్ష్మి

పది అంశాలకు ప్రాధాన్యం

ప్రజలకు, పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉండటమే కాక కొన్ని శాశ్వత అభివృద్ధి పనులు, ఇతర దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి సంబంధించి పదికిపైగా అంశాలను డాక్టర్ లక్ష్మి ప్రాధాన్యతగా తీసుకున్నారు. అందులో భాగంగా ముందుకు సాగని మొగిలిగుండాల రిజర్వాయర్ నిర్మాణానికి రూ. 10కోట్లు మంజూరు చేయించి పనులు ప్రారంభింపజేశారు. ఆగిపోయిన డ్రైవింగ్ స్కూల్ పనులకు సంబంధించి రూ.22 కోట్ల వరకూ మంజూరు చేయించేందుకు ప్రభుత్వం ద్వారా హామీ పొందారు. మరో రూ.6 కోట్లు అవసరమవుతాయని అధికారులు అంచనావేయడంతో ఆ నిధుల కోసం ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రుల చుట్టూ తిరుగుతున్నారు. అన్న క్యాంటీన్ నిర్మాణాన్ని చాలెంజ్‌గా తీసుకుని మంజూరు చేయించారు. సోలార్ పార్కు నిర్మాణానికి అసెంబ్లీ సాక్షిగా హామీ పొందారు. రిలయన్స్ సంస్థ బయోగ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్న విషయాన్ని గుర్తించి ఒక ప్లాంటును మంజూరు చేయించగలిగారు. అలాగే దర్శి మునిసిపాలిటీకి సొంతభవనం, డిగ్రీ కాలేజీకి భవన నిర్మాణం, మండల కేంద్రమైన దొనకొండ నుంచి దర్శికి రోడ్డు, రైతుల కోసం కోల్డ్ స్టోరేజీ ఏర్పాటు అంశాలను ప్రాధాన్యతగా తీసుకుని ముందుకు సాగుతున్నారు. తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించారు. జలజీవన్ తొలి విడతలోనే నియోజకవర్గానికి చెందిన 25 గ్రామాలను చేర్పించగలిగారు. ఇలా ప్రత్యేక ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపట్టడం ద్వారా అనతికాలంలోనే విజయాలు లభిస్తున్నట్లు లక్ష్మి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఉదాహరణకు తూర్పు గంగవరం నుంచి తాళ్లూరు వరకు 6 కి.మీ పొడవున రోడ్డు నిర్మాణానికి రూ.4.5 కోట్లు మంజూరు చేయించి పూర్తి చేయించిన విషయాన్ని లక్ష్మి వివరించారు. ఇదేతరహాలో ప్రాదాన్యత క్రమంలో మిగిలిన పనులను కూడా పూర్తి చేసి విజయం సాధిస్తానన్న నమ్మకాన్ని ఆమె వ్యక్తం చేశారు.

టీడీపీ దర్శి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి జన్మదినోత్సవ ప్రత్యేక సంచిక



నేను ఉన్నాను.. ఉంటాను..!

మాట మీద నిలబడటం నాతత్వం
ఓటమి బాధించింది..
లోకేష్ విధానం స్ఫూర్తినిచ్చింది
అభివృద్ధిలో తొలి అడుగు సంతృప్తికరం
స్థానిక ఎన్నికలపై ప్రత్యేక దృష్టి
కూటమి పార్టీలతో సమన్వయంతో ముందడుగు
'ఆంధ్రజ్యోతి'తో డాక్టర్ లక్ష్మి

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

'గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందడం బాదేసింది. కానీ నెల ముందు నియోజకవర్గానికి వచ్చిన నన్ను కూటమి పార్టీల శ్రేయోభిలాషులు గౌరవించి లక్ష మందికి పైగా ఓట్లు వేశారు. ఆ విషయాన్ని విస్మరించకూడదు. ఈ విషయంలో ఓటమి అనంతరం మంగళగిరిలో అద్భుత విజయం సాధించిన రాష్ట్ర మంత్రి నారా లోకేష్ విధానమే నాకు స్ఫూర్తి. దానికితోడు మాట మీద నిలబడటం, నిరంతర ప్రజాసేవ ద్వారా ప్రజలకు మరింత దగ్గరవడం నా విధానం. అందుకు అనుగుణంగా ఇటు ప్రజాసేవ, అటు అభివృద్ధి సాధన ద్వారా అందరి మెప్పు పొందాలని నిర్ణయించుకున్నాను. గత ఎన్నికల్లో వచ్చిన లక్ష ఓట్లను లక్షన్నర ఓట్లుగా మార్చుకొని వచ్చే ఎన్నికల్లో తప్పనిసరిగా విజయం సాధించాలని నిర్ణయించుకున్నా. వచ్చే పాతికేళ్లు రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తా. అందుకే ఇక్కడే ఉన్నాను' అని దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి స్పష్టం చేశారు. ఆమె ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగు పెట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు అంశాలపై స్పష్టమైన అభిప్రాయాలను వెల్లడించారు. ఒక ప్రశ్నకు బదులుగా నిజమే..! నియోజకవర్గంలో టీడీపీకి 1999 నుంచి ఎన్నికలప్పుడు ఒక నాయకుడు రావడం అనంతరం వెళ్లిపోవడం జరిగిందన్నారు. అంతెందుకు గెలిచినా ఓడినా ఇతర పార్టీల నాయకులు కూడా అదే తరహాలో ముందుకు సాగారన్నారు. ఆ సంప్రదాయానికి తాను ఫుల్‌స్టాప్ పెట్టానన్నారు. అభివృద్ధిలో నియోజకవర్గం రూపురేఖలు మారుస్తానని ప్రకటించారు. పార్టీ శ్రేణులతోపాటు ప్రజలందరికీ తోబుట్టువుగా అందుబాటులో ఉండి పని చేస్తానని డాక్టర్ లక్ష్మి స్పష్టం చేశారు.

తొలి అడుగు సంతృప్తికరం

అభివృద్ధి సాధన, ప్రజలకు అందుబాటులో ఉండటంలో తన తొలి అడుగు సంతృప్తికరంగానే సాగిందని డాక్టర్ లక్ష్మి చెప్పారు. తాను ఏరోజూ, ఏ విషయంలోనూ ప్రజలకు, పార్టీ శ్రేణులకు అందుబాటులో లేనో చెప్పాలని ఎదురు ప్రశ్న వేశారు. సాధారణ ప్రజలెవ్వరు పిలిచినా పలికానన్నారు. ప్రభుత్వపరంగానే గాక తన కుటుంబ పరంగా, వైద్య సేవాపరంగా సహాయపడ్డానని ఆమె తెలిపారు. సేవా కార్యక్రమాల విషయంలో టీడీపీ శ్రేణులు అసంతృప్తిగా లేరా అన్న ప్రశ్నకు బదులిస్తూ ఈ విషయంలో చంద్రబాబు మాటలే నాకు స్ఫూర్తి అన్నారు. సాధారణ ప్రజలకు సేవ చేయడంలో రాజకీయాలు చూడనని కరాఖండితంగా వెల్లడించారు.

మా నాయకుల గెలుపే ముఖ్యం

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నా గెలుపు ఎంత ముఖ్యమో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మా కూటమి పార్టీల నాయకుల విజయం అంతే ముఖ్యమని డాక్టర్ లక్ష్మి అన్నారు. అందుకు అనుగుణంగా గ్రామాల వారీగా ప్రణాళికలు రూపొందించుకుని సమష్టిగా ముందుకు సాగుతున్నామన్నారు.

జనసేనకు సముచిత ప్రాధాన్యం

కూటమి పార్టీల్లో స్థానికంగా ఉన్న పరిస్థితులను బట్టి జనసేన, అలాగే అన్ని సామాజికవర్గాల వారికి నామినేటెడ్, పార్టీ పదవుల్లో సముచిత స్థానం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఏఎంసీ చైర్మన్ పదవిని కాపు సామాజికవర్గం వారికి, వైస్ చైర్మన్ పదవిని బీసీలకు, రెండు డైరెక్టర్ పదవులను జనసేనకు కేటాయించడాన్ని ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారు.

కురిచేడుకు వరం సీబీజీ ప్లాంటు

పట్టుబట్టి సాధించిన డాక్టర్ లక్ష్మి

కురిచేడు, మే 10 (ఆంధ్రజ్యోతి) : కురిచేడు మండలం గంగదొనకొండ గ్రామం వద్ద రిలయన్స్ కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ప్లాంట్ ఏర్పాటుకు దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి ఎనలేని కృషి చేశారు. దాన్ని పట్టుబట్టి సాధించారు. ఈ ప్లాంటు ఏర్పాటు వలన అనేక ప్రయోజనాలు చేకూరనున్నాయి. ఇటు రైతులకు ఆర్థిక ప్రయోజనంతోపాటు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. పరిశ్రమల స్థాపన విషయంలో కూటమి ప్రభుత్వం దూకుడు మీద ఉంది. అందులో భాగంగా రిలయన్స్ సంస్థతో రాష్ట్రంలో 500 సీబీజీ ప్లాంట్‌ల ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకుంది. తొలిగా కనిగిరి నియోజకవర్గంలోని పీసీపల్లి మండలంలో ఒక ప్లాంట్‌కు భూమి పూజ కూడా చేశారు. అదేసమయంలో కురిచేడు మండలం గంగదొనకొండ గ్రామంలో ప్లాంటు ఏర్పాటుకు గొట్టిపాటి లక్ష్మి తనవంతు కృషి చేసి సాధించారు. రెవెన్యూ అధికారులు 799.40 ఎకరాల భూమిని కేటాయించారు. అందులో వెంటనే రిలయన్స్ సంస్థ పనులు ప్రారంభించింది. భూమిని చదును చేసింది. సీబీజీ ప్లాంట్ ఏర్పాటు ద్వారా కురిచేడు, దొనకొండ మండలాల రైతులకు ఎంతో మేలు చేకూరనుంది. ప్రభుత్వం ఇచ్చిన భూమితోపాటు రైతులు సైతం తమ సొంత పొలంలో రిలయన్స్ సంస్థ వారు సూచించిన విధంగా సాగు చేస్తే ఎకరాకు సంవత్సరానికి రూ.31వేలు, అసైన్డ్ భూమికి ఎకరాకు రూ.15 వేలు కంపెనీ చెల్లించనుంది. అంతేకాక రైతుల వద్ద నుంచి ఆవులు, గేదెల పేడను సైతం కొనుగోలు చేస్తారు. ఇలా రెండు విధాలుగా కర్షకులకు మేలు చేకూరుతుంది. అందుకే రైతులకు చేయూత ఇచ్చేవిధంగా ప్లాంటు ఏర్పాటుకు డాక్టర్ లక్ష్మి తనవంతు సహకారాన్ని అందించారు. దీంతో ఆమెకు మండలంలోని రైతులు, నిరుద్యోగులు ధన్యవాదాలు తెలుపుతున్నారు.






















జన్మదిన శుభాకాంక్షలు
డా॥ కడియాల లలిత్‌సాగర్ గారు
తెలుగుదేశం పార్టీ నాయకులు, దర్శి
దర్శి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేస్తూ అన్ని వర్గాల ప్రజల మన్ననలు అందుకుంటున్న దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి
డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ గారికి
జన్మదిన శుభాకాంక్షలు...
వజ్జా శ్రీనివాసరావ్
టీడీపీ నాయకులు, సొసైటీ మాజీ చైర్మన్ - రాజంపల్లి
ఫణిదపు వెంకట్రామయ్య
దర్శి మాజీ ఎం.పి.పి - రాజంపల్లి
దామా కృష్ణ
టిడిపి నాయకులు - రాజంపల్లి
రూపనేని రామారావు
దర్శి మండల రూరల్ టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జ్ - త్రిపురాసుందరీపురం
వరికుంట్ల హరిబాబు
టీడీపీ నాయకులు - రాజంపల్లి
తోట ఏడుకొండలు
టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు - రాజంపల్లి
దామా రవి
టీడీపీ నాయకులు - రాజంపల్లి
డా॥ గొట్టిపాటి లక్ష్మీ గారు
దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి


జన్మదిన శుభాకాంక్షలు
సహృదయులు, డాక్టర్ వృత్తితో పాటు రాజకీయరంగంలో రాణిస్తూ దర్శి నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషిచేస్తూ అందరికి అందుబాటులో ఉండి ప్రజా సేవ చేస్తున్న
డా॥ కడియాల లలిత్ సాగర్ గారు
తెలుగుదేశం పార్టీ నాయకులు, దర్శి
మా ప్రియతమ నేత, దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి
డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మేడమ్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు..
ఆయురారోగ్యాలతో నూరు వసంత వేడుకలు జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ...
డా॥ గొట్టిపాటి లక్ష్మీ గారు
దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి
తాళ్ళూరు మండల రేషన్ డీలర్లు
పిన్నిక రమేష్‌బాబు - నాగంబొట్లపాలెం
ముప్పనేని తిరుపతిస్వామి - శివరాంపురం
మారిశెట్టి హనుమంతరావు - శివరాంపురం
నాదెండ్ల శ్రీను - తాళ్లూరు
వంగపల్లి నాగేశ్వరరావు - విరలాపురం
కూటాల ప్రసాదరావు - తోటవెంగన్నపాలెం
ముత్తానూరి సుబ్బారెడ్డి - తురకపాలెం
బొందలగుంట రాంబాబు - దోసకాయలపల్లి
కార్రపాటి శేఖర్ - కొర్రపాటివారిపాలెం
కొత్తమారం పేరిరెడ్డి - లక్కవరం
యత్తపు అంజిరెడ్డి - తూర్పుగంగవరం
షేక్ మహబూబ్‌సుభాని - రమణాలవారిపాలెం
గోరంట్ల శ్రీను - మాధవరం
శింగం రామచంద్రారెడ్డి - రాజానగరం
పేరం వెంకటరమణారెడ్డి - రామభద్రాపురం
మంచాల కృష్ణారెడ్డి - దారంవారిపాలెం
తూము సాయికుమార్ - తూర్పుగంగవరం
సన్నిబోయిన కృష్ణారావు - తురకపాలెం
రావులపల్లి శ్రీను - లక్కవరం
శ్రీనివాసరెడ్డి - వెలుగువారిపాలెం


డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మేడమ్‌కు
జన్మదిన శుభాకాంక్షలు
డా॥ కడియాల లలిత్‌సాగర్ గారు
తెలుగుదేశం పార్టీ నాయకులు, దర్శి
నిత్య కృషీవలురు, సేవాతత్పరులు, మంచి మనసున్న మారాణి, సేవే పరమావధిగా భావించి దర్శి నియోజకవర్గ అభివృద్ధికి మార్గ దర్శకులుగా ఉన్న మా ప్రియతమ డైనమిక్ మేడమ్, దర్శి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కడియాల గారికి జన్మదిన శుభాకాంక్షలు.
భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని కోరుతూ...ఆయురారోగ్యాలతో నూరు వసంత వేడుకలు జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ....
తాళ్లూరు మండల తెలుగు తమ్ముళ్లు, పార్టీ నాయకులు
బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి - మండల టీడీపీ అధ్యక్షులు, తురకపాలెం
తాటికొండ శ్రీనివాసరావు - ఎంపిపి, టీడీపీ బిసి నేత, మాధవరం
మానం రమేష్‌బాబు - ఒంగోలు పార్లమెంట్ టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి, విరలాపురం
శాగం కొండారెడ్డి - ఒంగోలు పార్లమెంట్ టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి, వెలుగువారి పాలెం
షేక్ కాలేషావలి - రమణావారి పాలెం టీడీపీ ముస్లిం మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి
గొల్లపూడి వేణు బాబు - రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు కొర్రపాటివారిపాలెం
మేడగం వెంకటేశ్వరరెడ్డి - ఒంగోలు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి, లక్కవరం
పిన్నిక రమేష్‌బాబు - టీడీపీ బిసి సెల్ నేత నాగంబొట్ల పాలెం
ఇడమకంటి శ్రీనివాసరెడ్డి - టీడీపీ యువనేత తాళ్లూరు
రాచకొండ వెంకట్రావు - మండల టీడీపీ క్లస్టర్ ఇంచార్జి బెల్లంకొండవారి పాలెం
కైపు నాగార్జున రెడ్డి - మండల టీడీపీ క్లస్టర్ ఇంచార్జి కొత్తపాలెం
కైపు రామకోటి రెడ్డి - టీడీపీ సీనియర్ నేత కొత్తపాలెం
కె.శ్రీదేవి రామయ్య - టీడీపీ సర్పంచ్ కొర్రపాటివారి పాలెం
సిహెచ్ వీరనాగిరెడ్డి - టీడీపీ యువనాయకులు వెలుగువారిపాలెం
డా॥ గొట్టిపాటి లక్ష్మీ గారు
దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి


జన్మదిన శుభాకాంక్షలు
Happy Birthday
డా॥ కడియాల లలిత్ సాగర్ గారు
తెలుగుదేశం పార్టీ నాయకులు, దర్శి
దర్శి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న
మా ప్రియతమ నాయకురాలు, దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి
డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ గారికి
హార్థిక జన్మదిన శుభాకాంక్షలు..
మొఘల్ మస్తాన్‌వలి
మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు
గద్దం బాలయ్య యాదవ్
మాజీ సర్పంచ్ పడమర నాయుడుపాలెం
దాసరి ఏడుకొండలు
మాజీ సర్పంచ్ పడమర గంగవరం
గొట్టిపాటి వెంకటేశ్వర్లు
నీటి సంఘం మాజీ అధ్యక్షులు ఆవులమంద
కమతం నాగిరెడ్డి
సొసైటి మాజీ అధ్యక్షులు కురిచేడు
దాసరి రవి
మండల టీడీపీ సీనియర్ నాయకులు
పావులూరి కోటిలింగయ్య
మండల టీడీపీ సీనియర్ నాయకులు, కల్లూరు
షేక్ సునీల్
డాక్టర్ సెల్ కురిచేడు
రావిపాటి శ్రీనివాసరావు
మాజీ సర్పంచ్, పడమర వీరాయపాలెం
కొలిశెట్టి కాశీ విశ్వనాధరావు
సయ్యద్ మహబూబ్ సుభాని
మేడా నాగేశ్వరరావు
కుర్చిచేడు టౌన్ పార్టీ అధ్యక్షులు
మర్రి సుబ్బారావు
కురిచేడు టౌన్ పార్టీ మాజీ అధ్యక్షులు
షేక్ మస్తాన్
గంధం కోటేశ్వరరావు
కురిచేడు టౌన్ పార్టీ ప్రధాన కార్యదర్శి
షేక్ దాదా సాహెబ్
మాజీ కో ఆపరేటీవ్ సభ్యులు కురిచేడు
కురంగి శ్రీనివాసులు (బద్రి)
కురిచేడు
పిక్కిలి వెంకటచెన్నయ్య
మండల బిసి సెల్ అధ్యక్షులు
గణపర్తి పాపారావు
వెంగాయపాలెం
మాచవరపు నాగేంద్ర
డా॥ గొట్టిపాటి లక్ష్మీ గారు
దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి
బారిగర్ల బాలవెంకటయ్య
గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు, కురిచేడు
మక్కెన లక్ష్మీనారాయణ
సొసైటి మాజీ అధ్యక్షులు, పడమర వీరాయపాలెం
సత్తెనపల్లి శివనాగులు
పేరుంబొట్లపాలెం
తుపాకుల యల్లమంద
బొమ్మిశెట్టి చెన్నకేశవులు
నారిపెద్ది విజయక్రిష్ణ
మూలె శ్రీనివాసరెడ్డి
బారిగార్ల బిక్షాలు
ఉన్నం వెంకటేశ్వర్లు
మారెళ్ళ వెంకి
నక్కా నాగపెద్దిరాజు
పల్లె ఇశ్రాయేలు
సోమేపల్లి ఏడుకొండలు
మేటికాయల శ్రీను
మోరబోయిన నరసింహారావు
చేతంశెట్టి సుందరయ్య
షేక్ మస్తాన్
మామిడాల సురేష్
వనిపెంట వెంకటేశ్వరరెడ్డి
తెల్లమేకల మల్లిఖార్జున
వైఆర్ జడ్పీ హైస్కూల్ కమిటి అధ్యక్షులు
మూలె రమణారెడ్డి
యేసయ్య
పంగు అంకిరెడ్డి
కురంగి అయ్యప్ప
కొలూరి తిరుపతయ్య (పండు)
పిడికిటి సీతారామయ్య
ఆవులమంద
గొట్టిపాటి వెంకటేశ్వర్లు
ఫీల్డ్, ఆవులమంద
నల్లమడుగు నాగేశ్వరరావు
రేషన్ డీలర్, ఆవులమంద
రావి రవి
ఆవులమంద

ముండ్లమూరుకు మహర్దశ

మండలాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్న డాక్టర్ లక్ష్మి

పురోగతిలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ హాస్టల్ భవన నిర్మాణం



- ఆగిపోయిన ఏపీ మోడల్ స్కూల్, హాస్టల్ నిర్మాణానికి నిధులు మంజూరు
- రూ.3.50 కోట్ల ఉపాధి నిధులతో 32 సిమెంట్ రోడ్లు, కాలువల నిర్మాణం
- పలు గ్రామాల్లో జల జీవన్ పథకం ద్వారా ఇంటింటికీ కొళాయిలు

ముండ్లమూరు, మే 10 (ఆంధ్రజ్యోతి) : ముండ్లమూరు మండలానికి మహర్దశ పట్టింది. టీడీపీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రత్యేక చొరవతో గ్రామాల రూపురేఖలు మారుతున్నాయి. పెద్దఎత్తున నిధులు మంజూరు చేయించడంతో ప్రజలు, రైతుల సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారమవుతున్నాయి. గ్రామాలు సీసీ రోడ్లతో కళకళలాడుతున్నాయి. పెండింగ్ పనులు కూడా పునఃప్రారంభమై శరవేగంగా సాగుతున్నాయి. మండలంలోని వివిధ గ్రామాల్లో సిమెంటు రోడ్లు, కాలువల నిర్మాణానికి డాక్టర్ లక్ష్మి రూ.3.50 కోట్ల ఉపాధి నిధులు మంజూరు చేయించారు. వీటితో 32 సిమెంటు రోడ్లు, కాలువల నిర్మాణం జరిగింది.

ముండ్లమూరులోని ఏపీ మోడల్ స్కూల్‌కు 2009లో హాస్టల్ భవనం మంజూరైంది. కొన్ని కారణాల వలన పనులు ప్రారంభంకాకపోవడంతో నిధులు కూడా రద్దయ్యాయి. దాదాపు 16 సంవత్సరాల తర్వాత విద్యార్థుల కష్టాలు తెలుసుకొని డాక్టర్ లక్ష్మి ఇటీవలే ఆర్ఎంఎస్ ద్వారా రూ.87 లక్షలు మంజూరు చేయించారు. టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు ముమ్మరంగా చేస్తున్నారు.

మండల కేంద్రమైన ముండ్లమూరులోని గిరిజన కాలనీకి కొన్ని దశాబ్దాలుగా విద్యుత్ సౌకర్యం లేక కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీన్ని గుర్తించిన గొట్టిపాటి లక్ష్మి మూడు నెలల క్రితం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో మాట్లాడి వెంటనే ఆ కాలనీకి విద్యుత్ సౌకర్యాన్ని కల్పించారు. మండలంలోని జమ్మలమడక నుంచి ఎస్సీ కాలనీ వరకు తారు రోడ్డు నిర్మించేందుకు ఎస్సీ సబ్‌ప్లాన్ నుంచి రూ.1.20 కోట్లు మంజూరు చేయించారు. ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. చినఉల్లగల్లు ఎస్సీ కాలనీలో రూ.50 లక్షలతో సీసీ రోడ్డు, మెటల్ రోడ్డు పనులు జరుగుతున్నాయి.

ముండ్లమూరులోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో రూ.1.60 కోట్లతో అదనపు గదుల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఇక మూగజీవాల దాహార్తిని తీర్చేందుకు ఉపాధి హామీ నిధులతో నీటి తొట్టెల నిర్మాణం పూర్తయ్యింది. ఒక్కో తొట్టికి రూ.45వేలు మంజూరయ్యాయి. పసుపుగల్లుతోపాటు పలు గ్రామాల్లో జలజీవన్ పథకంలో భాగంగా ఇంటింటికీ కొళాయిలు ఏర్పాటు చేయించి ప్రజల దాహార్తిని తీర్చారు.

రూ.2కోట్లతో సాగర్ కాలువల ఆధునికీకరణ

సాగర్ కాలువల ఆధునికీకరణలో భాగంగా మోదేపల్లి మేజర్‌కు రూ.2 కోట్లను డాక్టర్ లక్ష్మి మంజూరు చేయించారు. ఆ నిధులతో ప్రస్తుతం ముమ్మరంగా పనులు చేపట్టారు. వీటితోపాటు వేంపాడు, ఈదర, ముండ్లమూరు, సింగనపాలెం, మారెళ్ల, జమ్మలమడక రహదారుల మరమ్మతులకు నిధులు మంజూరు చేయించారు. వాటితో సదరు రోడ్లను చక్కగా తీర్చిదిద్దారు. ఇలా మండలాలోని గ్రామాల్లో అభివృద్ధి పనులు పరుగులు పెట్టించిన గొట్టిపాటి లక్ష్మి అనతి కాలంలోనే తనదైన ముద్ర వేసుకున్నారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారించడంతోపాటు పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగవంతం చేసి ప్రజల మన్ననలందుకుంటున్నారు.



పసుపుగల్లులోని ఓ వీధిలో రూ.5 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్డు

దొనకొండ దశమారుతోంది!

అభివృద్ధిలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ముద్ర

- సీసీ రోడ్లతో కళకళలాడుతున్న గ్రామాలు
- రైతులకు చేయూత
- భారీ సోలార్ ప్రాజెక్టు మంజూరు

దొనకొండ, మే 10 (ఆంధ్రజ్యోతి) : దొనకొండ మండలం దశ మారుతోంది. రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పరుగులు పెడుతోంది. ముఖ్యంగా టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కృషి, పట్టుదలతో గ్రామాలు సరికొత్త రూపు సంతరించుకుంటున్నాయి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఆమె నెరవేరుస్తూనే, ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అహరహం శ్రమిస్తున్నారు. మండలంలోని 18 పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో రూ.3 కోట్లతో



దొనకొండలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే వైపు నిర్మించిన సిమెంట్ రోడ్డు

అవసరమైన ప్రాంతాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణాలు పూర్తి చేయించారు. మండలంలోని కొచ్చెర్లకోట పంచాయతీ పరిధిలోని గ్రామాలకు చెందిన రైతుల అభ్యున్నతి, సంక్షేమాన్ని గుర్తించి రూ.1.30కోట్లతో సేద్యపు నీటి కుంటలు, చెక్‌డ్యాంల నిర్మాణాలు చేపట్టారు. మరో రూ.30 లక్షలతో రైతులకు వ్యవసాయ పనిముట్లు అందించేలా చర్యలు చేపట్టి రైతు శ్రేయోభిలాషిగా గుర్తింపు పొందారు. గ్రామాల్లోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ, పేద ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించేలా దొనకొండ ప్రాంతంలో భారీ సోలార్ ప్రాజెక్టు మంజూరు చేయించారు. త్వరలో ప్రాజెక్టు పూర్తచేయించేందుకు కృషి చేస్తున్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటున్నారు. గ్రామాల్లో జరిగే ప్రతి కార్యక్రమానికి హాజరవుతున్నారు. ప్రభుత్వం అందించే అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా ప్రత్యేక చొరవతో ముందుకు సాగుతూ అందరి మన్ననలందుకుంటున్నారు.



సీఎం చంద్రబాబుతో డాక్టర్ లక్ష్మి, డాక్టర్ లలిత్‌సాగర్

నిస్వార్థ ప్రజాసేవకు అంకితమైన డాక్టర్లు

- దర్శి అభివృద్ధే లక్ష్యంగా నిరంతర కృషి
- రాజకీయాలకు అతీతంగా పథకాలు అందజేత
- అన్ని వర్గాల ప్రజల మన్ననలు అందుకుంటున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దంపతులు

దర్శి, మే 10(ఆంధ్రజ్యోతి): ఆ ఇరువురు ప్రముఖ వైద్య నిపుణులు... ఆదర్శ దంపతులు. ఎన్నో సంవత్సరాలుగా వారి కుటుంబం వైద్య సేవలో కొనసాగుతోంది. ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో యువ డాక్టర్లు అయిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్‌సాగర్ దంపతులు రాజకీయాల్లో అడుగుపెట్టారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు దర్శి రాజకీయాల్లోకి వచ్చారు. గత ఎన్నికల్లో పోటీ చేసినప్పటి నుంచి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నిస్వార్థ సేవలందిస్తున్నారు. దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి రాజకీయ కుటుంబం నుంచే వచ్చారు. ఆమె తాత గొట్టిపాటి హనుమంతరావు ఎమ్మెల్యేగా, జడ్పీ చైర్మన్‌గా, రాష్ట్ర మంత్రిగా సుదీర్ఘకాలం ప్రజలకు సేవలందించి మచ్చలేని నాయకుడిగా నిలిచిపోయారు. లక్ష్మి తండ్రి గొట్టిపాటి నర్సయ్య ఆ తర్వాత రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన కూడా పలుదఫాలు ఎమ్మెల్యేగా ప్రజలకు ఎనలేని సేవలందించి గొట్టిపాటి కుటుంబానికి మరింత గుర్తింపు తెచ్చారు. తాత, తండ్రి ఆశయాలను పుణికిపుచ్చుకున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అదే స్ఫూర్తితో ప్రజాసేవ చేస్తున్నారు. ఆమె భర్త డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ ఆమెకు వెన్నంటి ఉంటూ ఎంతో ప్రోత్సాహం అందిస్తున్నారు. ఆయన కూడా వైద్య వృత్తిని వదిలి నిత్యం ప్రజల్లో మమేకమై పనిచేస్తున్నారు. దర్శి నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా నిధుల సాధన కోసం, అభివృద్ధి పథకాల నిర్వహణ కోసం నిరంతరం పాటుపడుతున్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌లను స్ఫూర్తిగా తీసుకొని వీరు ముందుకు సాగుతున్నారు. దర్శి నియోజకవర్గంలో గతంలో నిలిచిపోయిన పలు పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు సాధించి పనులు ప్రారంభింపజేశారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అన్నివర్గాల ప్రజల అవసరాలు తీరుస్తున్నారు. ఒకవైపు రాజకీయాల్లో తీరికలేకుండా పనిచేస్తున్నప్పటికీ మరోవైపు అవసరమైనప్పుడు వైద్య సేవలందిస్తున్నారు. ఫీజులతో నిమిత్తం లేకుండా పేదలకు ఎన్నో ఆపరేషన్లు చేసి వారి ప్రాణాలు నిలబెట్టారు. సొంత నిధులతో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి నియోజకవర్గంలోని పేదలను ఆదుకుంటున్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు. పరిశ్రమల ఏర్పాటు కోసం పోరాడుతున్నారు. ఇప్పటికే దొనకొండ, కురిచేడు మండలాల్లో ఎంతో ప్రతిష్టాత్మకమైన సోలార్ ప్లాంట్, సీబీజీ ప్లాంట్ల నిర్మాణాలు ఆరంభమయ్యాయి. మరికొన్ని ప్రాజెక్టులు త్వరలో వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. దర్శి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజల మన్ననలు పొందుతున్నారు.



అభివృద్ధిలో దర్శి దౌడు

దర్శిలో టీటీడీ కల్యాణ మండపం నిర్మాణానికి ఎంపీ మాగుంటతో కలిసి భూమిపూజ చేస్తున్న లక్ష్మి



- భారీగా నిధులు సాధిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ లక్ష్మి
- ప్రజా సంక్షేమానికీ ప్రాధాన్యం
- కార్యకర్తలతో మమేకం
- వెన్నంటి సహకారం అందిస్తున్న డాక్టర్ కడియాల లలిత్‌సాగర్

దర్శి, మే 10 (ఆంధ్రజ్యోతి) : దర్శి నియోజకవర్గాన్ని టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నారు. అటు అభివృద్ధి, ఇటు సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. భారీగా నిధులు సాధించి ప్రజల మన్ననలందుకుంటున్నారు. నాయకులు, కార్యకర్తలను ఆమె సమన్వయం చేసుకొని దూసుకెళ్తున్నారు. రాజకీయాలకతీతంగా అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నారు. లక్ష్మి భర్త డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ అన్ని విషయాల్లో వెన్నంటి ఉంటూ సహకారం అందిస్తున్నారు. గత వైసీపీ పాలకుల నిర్లక్ష్యం వలన నిలిచిపోయిన అనేక ప్రాజెక్టులను పునఃప్రారంభించి గాడిలో పెట్టారు. గత ప్రభుత్వంలో టీటీడీ కల్యాణ మండపం శంకుస్థాపనకే పరిమితమైంది. దాతలు అవసరమైన ఆర్థిక చేయూత అందించినప్పటికీ పనులు జరగలేదు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి సహకారంతో కల్యాణ మండపం నిర్మాణానికి డాక్టర్ లక్ష్మి నిధులు సాధించారు. కొద్దినెలల క్రితం భూమిపూజ కూడా చేశారు. ప్రస్తుతం నిర్మాణం చాలావరకు పూర్తయ్యింది. జాతీయస్థాయి డ్రైవింగ్ శిక్షణ, పరిశోధన కేంద్రం పనులు గత టీడీపీ హయాంలో ప్రారంభమయ్యాయి. వైసీపీ పాలకుల నిర్లక్ష్యం వలన అది మూలనపడింది. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి చొరవతీసుకొని విషయాన్ని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు వివరించారు. సంబంధిత మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ద్వారా నిధుల విడుదలకు అంగీకారం పొందారు. పాత అంచనాలను సవరించి కొత్తరేట్లతో రూ.28 కోట్ల మంజూరుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. త్వరలో పనులు ప్రారంభంకానున్నాయి. కస్తూర్బా పాఠశాలలో హాస్టల్ భవనం లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేయించారు.

దర్శిలో నిర్మించిన బస్‌షెల్టర్



డిగ్రీ కళాశాల భవనాలకు నిధులు

దర్శికి నాలుగు సంవత్సరాల క్రితం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ మంజూరైనప్పటికీ సొంత భవనాలు సమకూరలేదు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఒక చిన్న భవనంలో కొనసాగుతోంది. పూర్తిస్థాయి వసతులు లేక విద్యార్థులు సంఖ్య పెరగడం లేదు. ఈ విషయాన్ని గుర్తించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి డిగ్రీ కళాశాల భవనాల నిర్మాణానికి నిధులు విడుదల చేయించారు. ఆరు ఎకరాల స్థలం కూడా రెవెన్యూ అధికారులు కేటాయించారు. త్వరలో పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. చందలూరులో తాజాగా ఎంఎస్ఎంఈ పార్క్‌ను ప్రారంభించారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ఇక్కడ చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించారు. దర్శి-దొనకొండ డబుల్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధుల విడుదలకు కృషి చేస్తున్నారు. దర్శిలో ప్రయాణికుల సౌకర్యార్థం అధునాతనంగా బస్ షెల్టర్లు నిర్మింపజేశారు. పట్టణంలో అన్నక్యాంటీన్ ఏర్పాటుకు ప్రభుత్వం నిధులు విడుదల చేసేందుకు అంగీకరించింది. త్వరలో పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

నిరంతరం ప్రజలతోనే..

నియోజకవర్గ ప్రజలకు డాక్టర్ లక్ష్మి నిరంతరం అందుబాటులో ఉంటూ నిస్వార్థ సేవలందిస్తున్నారు. దీంతో అన్ని వర్గాల ప్రజలు ఆమె పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ద్వారా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించడంతోపాటు సొంత నిధులతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దర్శిలో మెగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి ఐదు వేల మందికిపైగా ఉచిత వైద్య సేవలు, మందులు అందజేశారు. దర్శిలో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేసి 562 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ఆర్అండ్‌బీ, పంచాయితీ రాజ్ రోడ్ల నిర్మాణం, అభివృద్ధి పనులు పూర్తి చేశారు. కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉండి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారు. డాక్టర్ లక్ష్మి భర్త డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ కూడా నిరంతరం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధిలో భాగస్వాములవుతున్నారు. పార్టీ కేడర్‌తో మాట్లాడుతూ సమన్వయ పరుస్తున్నారు. అన్ని విధాలా ముందుచూపుతో ప్రణాళికాబద్ధంగా సాగుతుండటంతో వారి పనితీరు పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

తాళ్లూరు తళతళ

- మారిన రోడ్ల రూపురేఖలు
- తీరిన ప్రయాణికుల కష్టాలు
- శరవేగంగా మొగిలిగుండాల రిజర్వాయర్ పనులు
- విద్యుత్ సబ్‌స్టేషన్ పనులు పునఃప్రారంభం
- డాక్టర్ గొట్టిపాటి కృషితో పరిష్కారమవుతున్న సమస్యలు

తాళ్లూరు, మే 10 (ఆంధ్రజ్యోతి) : దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి చొరవతో తాళ్లూరు మండలంలో దీర్ఘకాలం నుంచి అపరిష్కృతంగా ఉన్న సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారమవుతున్నాయి. ప్రధాన రోడ్లతోపాటు, గ్రామీణ రహదారులు సరికొత్త శోభను సంతరించుకున్నాయి. ప్రజల సాగు, తాగునీటికి ఉద్దేశించిన మొగిలిగుండాల రిజర్వాయర్ పనులు పునఃప్రారంభమయ్యాయి. 132/33 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణం శరవేగంగా జరుగుతోంది.

మొగిలిగుండాల రిజర్వాయర్ నిర్మాణానికి 2019లో అప్పటి టీడీపీ ప్రభుత్వం రూ.10.40కోట్లు మంజూరు చేసింది. ఎన్నికల కోడ్ రావడంతో పనులు ప్రారంభించలేకపోయింది. తదుపరి అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో కాంట్రాక్టర్ పనులు మొదలుపెట్టినా నిధులు విడుదల కాకపోవడంతో అర్ధంతరంగా ఆపేసి వెళ్లిపోయాడు. మొగలిగుండాల చెరువుకట్టనంతా కాంట్రాక్టర్ పూర్తిగా తీసివేయడంతో చుక్క నీరు నిల్వలేక రైతులు ఇబ్బందులు పడ్డారు. ఎన్నికల ప్రచారంలో ఈ ప్రాంత రైతులు, ప్రజల సాగు, తాగునీటి సమస్య పరిష్కారానికి మొగిలిగుండాల రిజ్వాయర్ పనులు పూర్తయ్యేలా చూస్తానని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి హామీ ఇచ్చారు. ఎన్నికల్లో ఓటమి చెందినా టీడీపీ ఇన్‌చార్జి బాధ్యతలు తీసుకున్న డాక్టర్ లక్ష్మి.. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ మొగలిగుండాల రిజర్వాయర్‌పై దృష్టి సారించారు. సంబంధిత శాఖ ఉన్నతాధికారులు, పార్టీ పెద్దలతో సంప్రదించారు. గతంలో కొంతమేర పనులు చేసిన కాంట్రాక్టర్‌కు బిల్లులు అందేలా చర్యలు తీసుకున్నారు. అనంతరం పనులు పునఃప్రారంభింపజేశారు. గత రెండు నెలలుగా రిజర్వాయర్ కట్ట నిర్మాణ పనులు వేగవంతంగా సాగుతున్నాయి.


చురుగ్గా సాగుతున్న మొగిలిగుండాల రిజర్వాయర్ నిర్మాణ పనులు



ఆగస్టులోపు సబ్‌స్టేషన్ పనులు పూర్తి

తాళ్లూరు ప్రాంతంలో బోర్ల కింద పంటల సాగు అధికం. తరచూ లోఓల్టేజీ సమస్యతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పలు విధాల నష్టపోతున్నారు. గత టీడీపీ ప్రభుత్వంలోనే 132/33 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరైంది. స్థల సేకరణలో జాప్యంతో పనులు చేపట్టలేదు. అనంతరం వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో శివరాంపురం శివారున స్థలాన్ని సమీకరించి హడావుడిగా శంకుస్థాపన చేశారు. బిల్లులు రావన్న కారణంతో కాంట్రాక్టర్ పనులను చేపట్టలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విషయాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్, ఆశాఖ ఉన్నతాధికారుల దృష్టికి డాక్టర్ లక్ష్మి తీసుకెళ్లారు. మంత్రి రవికుమార్ ఆదేశాలతో అధికారులు ఒత్తిడి పెంచడంతో కాంట్రాక్టర్ పనులను ప్రారంభించారు. ఆగస్టు నాటికి పూర్తి చేయాలన్న లక్ష్యంతో శరవేగంగా చేస్తున్నారు. ఈ సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయితే తాళ్లూరు, చీమకుర్తి, దర్శి మండలాలకు చెందిన 60 గ్రామాలకు లోఓల్టేజీ సమస్య తీరుతుంది.

శివరాంపురం వద్ద శరవేగంగా నిర్మిస్తున్న 132/33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్



ఎస్సీ కాలనీలకు సీసీ, బీటీ రోడ్లు

మండలంలో పలుగ్రామాల నుంచి ఎస్సీ కాలనీలకు వెళ్లేందుకు సరైన రోడ్డు వసతి లేక కాలనీ వాసులు పడుతున్న కష్టాలను డాక్టర్ లక్ష్మి గుర్తించారు. దారంవారిపాలెం, తురకపాలెం, లక్కవరం కాలనీలకు సీసీ, బీటీ రోడ్ల నిర్మాణానికి రూ.1.74కోట్లు మంజూరు చేయించి పనులను పూర్తి చేయించారు. గత వైసీపీ ప్రభుత్వంలో తాళ్లూరు-తూర్పుగంగవరం ఆర్అండ్‌బీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనా పనులు చేపట్టకపోవడంతో గుంతలమయమై ప్రజలు, ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్న విషయాన్ని ఎన్నికల సమయంలో స్వయంగా డాక్టర్ లక్ష్మి చూశారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే అధికారులతో మాట్లాడి రోడ్డు నిర్మాణం పూర్తి చేయించారు. దీంతో ప్రయాణికులు కష్టాల నుంచి బయట పడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, సైడుకాలువలు లేక ప్రజలు అవస్థలు పడుతుండగా పల్లెపండుగ కార్యక్రమంలో 58 పనులకు రూ.3 కోట్లు మంజూరు చేయించి 98 శాతం పూర్తిచేయించారు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అభివృద్ధిని పరుగులెత్తించడంతోపాటు పార్టీశ్రేణులకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నారు.



జన్మదిన శుభాకాంక్షలు
దర్శి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, కార్యకర్తలకు, ప్రజలకు నేనున్నానంటూ అండగా ఉంటూ ముందుకు సాగుతున్న దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి
డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గారికి
జన్మదిన ప్రత్యేక శుభాకాంక్షలు
డా॥ కడియాల లలిత్‌సాగర్ గారు
తెలుగుదేశం పార్టీ నాయకులు, దర్శి
వీరపనేని వెంకన్న చౌదరి
మండల టీడీపీ నాయకులు, ఆరవళ్లిపాడు, దొనకొండ (మం)
కామేపల్లి చెంచయ్య చౌదరి
మండల టీడీపీ సీనియర్ నాయకులు, రామాపురం, దొనకొండ (మం)
రాచగొర్ల వెంకటయ్య
దర్శి ఏఎమ్‌సీ మాజీ చైర్మెన్, మంగినపూడి, దొనకొండ (మం)
బత్తుల గాలయ్య
మాజీ ఎంపీటీసీ, పెద్దన్నపాలెం, దొనకొండ (మం)
తోటా కోటేశ్వరరావు
మాజీ సర్పంచ్, వెంకటాపురం దొనకొండ (మం)
వల్లపునేని వెంకటస్వామి
మాజీ సర్పంచ్, మల్లంపేట, దొనకొండ (మం)
దుగ్గెంపూడి కోటేశ్వరరావు
మండల టీడీపీ నాయకులు, రుద్రసముద్రం, దొనకొండ (మం)
నూనె విజయకుమారి
మాజీ ఎంపీపీ చందవరం
వల్లపునేని ఆదినారాయణ
సర్పంచ్, లక్ష్మీపురం, దొనకొండ (మం)
సింగమనేని హనుమంతు
మండల టీడీపీ నాయకులు, ఆరవళ్లిపాడు, దొనకొండ (మం)
షేక్ ముసా మియా
మండల మాజీ కోప్షన్ సభ్యులు, దొనకొండ
విప్పర్ల శేషు
మండల టీడీపీ నాయకులు, భూమనపల్లి, దొనకొండ (మం)
మోడి వెంకటేశ్వర్లు
టీడీపీ దర్శి నియోజకవర్గ బిసీ సెల్ అధ్యక్షులు, దొనకొండ
కుందుర్తి లక్ష్మణ్
టీడీపీ దర్శి నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి
వైకె చౌదరి
మండల ఐ టీడీపీ అధ్యక్షులు, వెంకటాపురం, దొనకొండ (మం)
జలసూత్రం శ్రీను
మండల టీడీపీ నాయకులు, పెద్దన్నపాలెం, దొనకొండ (మం)
బోయపాటి సుబ్బయ్య
టీడీపీ నాయకులు, ఇండ్లచెరువు, దొనకొండ (మం)
తాండ్ర వెంకటేశ్వర్లు
టీడీపీ నాయకులు, రాజుపాలెం
పురుషోత్తం సత్యానందం
మండల టీడీపీ నాయకులు, నరసింహనాయునిపాలెం, దొనకొండ (మం)
శృంగారపు బాలిరెడ్డి
మండల టీడీపీ నాయకులు, నరసింహనాయునిపాలెం, దొనకొండ (మం)
చీరాల యోహన్
మండల టీడీపీ నాయకులు, కొచ్చెర్లకోట, దొనకొండ (మం)
గుమ్మా శేఖర్
మండల టీడీపీ నాయకులు, వద్దిపాడు, దొనకొండ (మం)
గండవరం పెద్దన్న
మండల టీడీపీ నాయకులు, ఇండ్లచెరువు, దొనకొండ (మం)
డా॥ గొట్టిపాటి లక్ష్మి గారు
దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి



జన్మదిన శుభాకాంక్షలు
Happy Birthday
డా॥ కడియాల లలిత్‌సాగర్ గారు
తెలుగుదేశం పార్టీ నాయకులు, దర్శి
దర్శి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ... ప్రజా సంక్షేమమే ధ్యేయంగా
కార్యకర్తలకు, ప్రజలకు నేనున్నానంటూ అండగా ఉంటూ
ముందుకు సాగుతున్న మా డైనమిక్ లీడర్,
దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ రథసారధి
డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గారికి
జన్మదిన శుభాకాంక్షలు
నాగులపాటి శివకోటేశ్వరరావు
మండల టీడీపీ అధ్యక్షులు
అరవల్లిపాడు, దొనకొండ(మం)
వడ్లమూడి వెంకటాద్రి
మండల టీడీపీ నాయకులు
మల్లంపేట, దొనకొండ(మం)
పత్తి వెంకటేశ్వర్లు
మండల టీడీపీ నాయకులు
ఇండ్లచెరువు, దొనకొండ(మం)
కందుల నారపురెడ్డి
మండల టీడీపీ నాయకులు
పోలేపల్లి, దొనకొండ(మం)
బండ్లా వెంకటనారాయణ
టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి
దొనకొండ(మం)
దుగ్గెంపూడి చెంచయ్య
దర్శి ఎఎంసి మాజీ డైరెక్టర్
ఇండ్లచెరువు, దొనకొండ(మం)
మన్నెం గాలయ్య
మండల టీడీపీ నాయకులు
లక్ష్మీపురం, దొనకొండ(మం)
డా॥ గొట్టిపాటి లక్ష్మి గారు
దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి
విప్పర్ల లక్ష్మీరావు
మండల టీడీపీ నాయకులు
భూమనపల్లి, దొనకొండ(మం)
మోడి ఆంజనేయులు
మండల టీడీపీ నాయకులు
ఎర్రబాలెం, దొనకొండ(మం)
రూపినేని ఓబయ్య
మండల టీడీపీ నాయకులు
అరవల్లిపాడు, దొనకొండ(మం)



ఉష్ణోగ్రత (అంచనా)

11-5-2025	గరిష్టం	కనిష్టం
గుంటూరు	41	27
తెనాలి	40	28
నరసరావుపేట	40	27
బాపట్ల	38	28
రెంటచింతల	40	28
చీరాల	38	28

ఆరంచెలపై అసంతృప్తి



- రేషన్ కార్డులకు పాత విధానంలోనే మూల్యాంకనం
- గతంలో వివిధ కారణాలతో రద్దు అయిన వారే మళ్లీ దరఖాస్తు
- గతంలో ఏ ప్రభుత్వం ఇలా మూల్యాంకనం చేయలేదంటున్న పేదలు

గుంటూరు, మే 10 (ఆంధ్రజ్యోతి): ఎన్నో నెలలుగా రేషన్‌కార్డుల కోసం పలువురు ఎదురు చూస్తున్నారు. దీంతో వందల సంఖ్యలో పేదలు దరఖాస్తులతో గ్రామ, వార్డు సచివాలయాల బాట పడుతున్నారు. అయితే కొత్తగా రేషన్‌కార్డుల దరఖాస్తులు స్వీకరించే విషయంలో సిక్స్ స్టెప్ వ్యాలిడేషన్ (ఆరు అంచెల మూల్యాంకనం)ని ప్రభుత్వం యధాతథం గా కొనసాగిస్తున్నది. గ్రామ/ వార్డు సచివాల యాల్లో ఈ నెల 7 నుంచి సెక్రటరీలు రేషన్‌కార్డు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. నూతన రేషన్ కార్డుల జారీ, కార్డులో సభ్యుల విభజన, చిరు నామా మార్పు, కొత్త సభ్యులను చేర్చడం, ఉన్న వారిని తొలగించడం, కార్డులను సరెండర్ చేసే సర్వీసులకు అప్లికేషన్లు తీసుకోవాలని ప్రభుత్వం సచివాలయాల కార్యదర్శులను ఆదేశించింది. అయితే వాటిని ఆన్ లైన్‌లో అప్‌లోడ్ చేయడానికి నవశకం బెనిఫీషియరీ మేనేజ్‌మెంట్ (ఎన్‌బీఎం) లాగిన్‌లోకి వెళ్లి ఈ మూల్యాంకనంలో అర్హత సాధించారా, లేదా అనేది పరిశీలిస్తున్నారు. ఆ తర్వాతనే దరఖాస్తుని అప్‌లోడ్ చేస్తున్నారు. వైసీపీ హయాంలో జరిగిన తప్పులను సరి చేయడం లేదు. అదేమంటే సంబంధిత డిపార్టు మెంట్‌కు వెళ్లి లేఖ తెచ్చుకోవాలని సెక్ర టరీలు సల హా ఇస్తున్నారు. అప్పుడు ఆ లెటర్‌తో పాటు అప్లికేష న్‌ని ప్రభుత్వానికి ఆన్‌లైన్‌లో పంపుతా మంటున్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఇలాంటి మూల్యాంకనం చేయలేదు. కేవలం ఆదాయం ధ్రువీకరించుకుని కార్డు జారీ చేసే వారు. ఇప్పటి వరకు దారిద్ర్య రేఖకు దిగువున ఉంటూ రేషన్ కార్డు లేని కుటుంబాలు లేవు. ప్రస్తుతం వస్తున్న దరఖాస్తులన్నీ గతంలో వివిధ కారణాలతో రద్దు చేసిన వాటిల్లోని సభ్యులే తా జాగా దరఖాస్తులు పెడుతున్నారు. సిటిజన్ హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ డేటాలో చనిపోయిన వారి వివరాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆయా పేర్లను తొలగిస్తున్నారు. ఇప్పుడు సచివాలయాల్లో సిబ్బంది చేస్తున్నదల్లా కొత్తగా సభ్యులు చేర్పులు, చనిపోయిన వారి పేర్ల తొలగింపు, చిరునామాల మార్పు దరఖాస్తులను మాత్రమే ప్రాసెసింగ్ చేస్తున్నారు.

తప్పులను సవరించకుండానే..

గతంలో ఆరు అంచెల మూల్యాంకనంతో గుం టూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో వందల సంఖ్యలో కార్డులను తొలగించారు. అనర్హులుగా తేల్చిన అంశాలు తమకు వర్తించవని ఆయా కార్డుదారులు అప్పట్లో సచివాలయాల చుట్టూ తిరిగినా ఫలితం లేకుండా పోయింది. ప్రస్తుతం రేషన్ కార్డులకు అవకాశం వచ్చిందని.. ఆ తప్పులను సవరించి కొత్తగా కార్డులు ఇస్తారని పలువురు భావించారు. అయితే ఆ తప్పుల సవరణలకు అవకాశం ఇవ్వకుండా.. పాత విధానంలోనే మూల్యాంకనంపై పేదలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ బిల్లు ఆరు నెలల సగటు వాడకం 300 యూనిట్ల కంటే అధికంగా ఉందని, ఆదాయ పన్ను చెల్లిస్తున్నారని, కారు ఉందని, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఆస్తులున్నాయని, ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్నారని వంటి కారణాలు చూపించి పెద్దసంఖ్యలో రేషన్ కార్డులు తొలగించారు. దీంతో వివిధ సంక్షేమ పథకాలకు కూడా వారంతా అనర్హులయ్యారు. దీని వల్ల అప్పట్లో గందర గోళం తలెత్తింది. ముఖ్యంగా ఒకే పేరుతో రెండు, మూడు విద్యుత్ మీటర్లుంటే వాటిని ఒకటిగా లెక్కించి అనర్హత వేటు వేశారు. బ్యాంకు రుణం కోసం ఐటీ కడితే అనర్హులుగా చేశారు. పట్టణ ప్రాంతాల్లో రెండు అంతస్తుల ఇల్లు ఉంటే కింద, పైన కలిపి ఎస్ఎఫ్‌టీని లెక్కించి ప్రభుత్వం అనుమతించిన దాని కంటే ఎక్కువ విస్తీర్ణంలో ఇల్లు ఉందని పేర్కొంటూ కార్డులు తొలగించారు. వీటిని సరి చేసుకునేందుకు అవకాశం లేకుండా పాత విధానాన్ని ప్రభుత్వం అవలంబిస్తుం డటంపై దరఖాస్తుదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తు న్నారు. ఇన్‌కం ట్యాక్స్ కట్టే పిల్లలు పెళ్లి చేసుకుని వేరుపడిపోయారని, ఇప్పుడు వారి పేర్లను తొలగించమని దరఖాస్తు చేస్తే ఆమోదించడం లేదని పలువురు తెలిపారు. ఇన్‌కంట్యాక్స్ విషయంలో సంబంధిత శాఖ నుంచి లెటర్ తీసుకురమ్మంటు న్నారని, ఆ డిపార్టు మెంట్‌లోకి అడుగు పెట్టడమే కష్టమైతే, అక్కడి నుంచి లెటర్ ఎలా తీసుకురాగలమని ప్రశ్నిస్తున్నారు.



చురుగ్గా ఇంటీరియర్ పనులు

సీఆర్డీఏ కార్యాలయ భవనం వెలుపల పనులకు సమాంతరంగా లోపల పనులు కూడా పూర్తవుతున్నాయి. ఇప్పటికే అన్ని ఫ్లోర్లలో విద్యుత్ కనెక్షన్లు, ఫైర్‌సేఫ్టీ పైపులు, సెంట్రల్ ఏసీ ఏర్పాటు, ఉద్యోగుల గ్లాస్ ఛాంబర్ల పనులు దాదాపుగా పూర్తయ్యాయి. భవనంలోని 3, 4 ఫ్లోర్లలో సీలింగ్ పనులు జరుగుతున్నాయి. భవనంలో వృత్తాకారంలో మెట్ల వరుస పూర్తయింది. కాగా ప్రతి ఫ్లోర్లో హాలు భాగంలో సీలింగును కలపతో అందంగా తీర్చిదిద్దుతున్నారు. అన్ని ఫ్లోర్లలో ఫ్లోరింగ్ కూడా పూర్తయింది.

అనుబంధ నిర్మాణాలు

సీఆర్డీఏ కార్యాలయానికి వెనుక భాగంలో ఇనుప స్తంబాలు, రేకులతో భారీ నిర్మాణాన్ని చేపట్టారు. అది దాదాపుగా పూర్తయింది. భవనానికి ముందు భాగాన కూడా ఇలాంటి నిర్మాణాలు చేపడుతున్నారు. లింగాయపాలెం సరిహద్దుల్లో సీడ్ యాక్సిస్ రోడ్డు పక్కన ఈ నిర్మాణాలను ఒక్కొక్కటి 3 వేల చదరపు మీటర్ల విస్తీర్ణం ఉండేలా విశాలంగా నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణాల్లో ఫ్లోరింగ్ పనులు వేగంగా జరుగుతున్నా యి. ఇనుము, కాంక్రీటుతో ఫ్లోరింగ్ వేస్తున్నారు. ఇప్పటికే ఆ నిర్మాణం పూర్తి కావస్తుండగా, మరో నిర్మాణాన్ని ప్రారంభించారు.



కార్యాలయంలో జరుగుతున్న ఇంటీరియర్ వర్క్

తుది దశకు.. సీఆర్డీఏ కార్యాలయం

- శరవేగంగా ఇంటీరియర్ పనులు
- 3000 చ.మీ. విస్తీర్ణంలో కాన్ఫరెన్స్ హాలు
- కార్యాలయానికి అనుబంధంగా మూడు భారీ నిర్మాణాలు
- మరో నెలలో అమరావతి నుంచి సీఆర్డీఏ కార్యకలాపాలు

గుంటూరు, మే 10 (ఆంధ్రజ్యోతి): దాదాపు ఆరేళ్ల క్రితం ఆగిపోయిన సీఆర్డీఏ కార్యాలయం త్వరలో అందుబాటులోకి రానుంది. మరో నెలలో రాజధాని అమరావతి నుంచే సీఆర్డీఏ కార్యకలాపాలు కొనసాగనున్నాయి. రాజధానిలో ముమ్మరంగా పనులు ప్రారంభమైన నేపథ్యంలో విజయవాడలోని కార్యాలయం నుంచి కార్యకలాపాలు చేయడం అధికారులకు కొంచెం కష్టతరంగా మారింది. ఈ నేపథ్యంలో శరవేగంగా కార్యాలయ పనులు పూర్తి చేసేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో గడిచిన నెల రోజులుగా రోజుకు 500 మందికి పైగా కార్మికులు నిర్విరామంగా పనిచేస్తుండడంతో భవన నిర్మాణం దాదాపు తుది దశకు చేరింది. రాజధాని నిర్మాణంలో అత్యంత కీలకమైన సీఆర్డీఏ కార్యాలయ పనులు వైసీపీ ప్రభుత్వ హయాంలో నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం సీఆర్డీఏ కార్యాలయ నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. దీంతో సీఆర్డీఏ కార్యాలయాన్ని ఈ నెలాఖరులోగా అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో నిర్మాణ సంస్థకు పనులు పురమాయించింది. ప్రతి రోజూ 500 మందికి పైగా కార్మికులు, ఇంజనీర్లు, టెక్నీషియన్లు పనిచేసి బిల్డింగు నిర్మాణాన్ని తుది దశకు తీసుకువచ్చారు. బిల్డింగు వెలుపల భాగంలో అద్దాల ఏర్పాటు దాదాపుగా పూర్తయింది. పై భాగంలో జరిగే పనుల కోసం భారీ క్రేన్‌ను రప్పించి పనులు చేస్తున్నారు.



కార్యాలయంలో జరుగుతున్న సీలింగ్ పనులు

19న శింగరకొండలో మహాకుంభాభిషేకం

- రూ.6.85 కోట్లతో ఆలయంలో రాతి మండపం
- 50 వేల మంది భక్తులు హాజరవుతారని అంచనాతో ఏర్పాట్లు




ఈవో తిమ్మానాయుడు

అద్దంకి, మే 10 (ఆంధ్రజ్యోతి): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో 19న మహాకుంభాభిషేకం నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దేవదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్, ఈవో తిమ్మానాయుడు తెలిపారు. శృంగేరి పీఠం ఉత్తరాధికారి విధుశేఖర భారతీస్వామి ఆధ్వర్యంలో జరిగే మహాకుంభాభిషేకం వివరాలను శనివారం ఆయన తన చాంబర్‌లో తెలిపారు. రూ.6.85 కోట్లతో రాతి మండపం నిర్మాణం చేసినట్లు చెప్పారు. జీవధ్వజ ప్రతిష్ఠ పూర్తయిన తర్వాత భక్తులు ఉచితంగా నూతన ఆలయంలో స్వామి వారిని దర్శించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మహాకుం భాభిషేకం పురస్కరించుకుని 14 నుంచి పూజలు ప్రారంభమవుతా యన్నారు. 19న ఉదయం సుమారు వెయ్యి మందికి పైగా మహిళలు కలశాలతో గుండ్లకమ్మ నదీ జలాలను ఊరేగింపుగా తీసుకొచ్చి ప్రసన్నాం జనేయస్వామికి అభిషేకం చేయనున్నట్లు తెలిపారు. మహాకుంభాభిషేక ఉత్సవాలకు సుమారు 50 వేల మంది భక్తులు హాజరవుతారని అంచనాతో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో 30 వేల మందికి, మరో 20 వేల మందికి అన్నదాన సత్రాలలో అన్నదానం ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భక్తుల కోసం తాగునీరు, మజ్జిగ అందుబాటులో ఉంచుతున్నామన్నారు. 1970 సంవత్సరం నుంచి దేవాలయ అభివృద్ధికి సహకరించిన 10 వేల మంది భక్తులు, దాతలకు ఆహ్వానపత్రికలు పంపినట్లు తెలిపారు.

సైనిక సహాయనిధికి చీరాలవాసి రూ.5 లక్షలు విరాళం

చీరాల, మే 10 (ఆంధ్రజ్యోతి): భారత సైనిక సహాయనిధికి చీరాల పట్టణవాసి ఎస్ఆర్‌ఐ (పేరు చెప్పలేదు) రూ.5 లక్షలు విరాళం అందజేశారు. ఇందుకు సంబంధించిన చెక్కును చీరాల వన్‌టౌన్ సీఐ సూరేపల్లి సుబ్బారావు శనివారం ఎస్పీకి అందజేశారు. దేశరక్షణ కోసం ప్రాణాలు పణంగా ఉంచి పోరాటాలు చేస్తున్న సైనికుల సహాయనిధికి విరాళం అందజేయడం అభినందనీయమని ఎస్పీ తెలిపారు.

వృక్షాలపై వేటు



వేమూరు వద్ద అగంతకులు కూల్చిన చెట్టు

- రహదారిపై నీడ కరువు రాజావెంకటాద్రినాయుడు నాటిన చెట్లు మాయం
- అగంతకులు నిప్పు.. చోద్యం చూస్తున్న అధికారులు

వేమూరు, మే 10 (ఆంధ్రజ్యోతి): రోడ్ల పక్కన వృక్షాలు.. ప్రయాణికులకు నీడతో పాటు ఆహ్లాదం పంచుతాయి. పచ్చతనాన్ని కాపాడాలి.. పర్యావరణాన్ని పరిరక్షించాలని విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఇందుకోసం ప్రభుత్వం పెద్దఎత్తున నగదును కూడా వెచ్చిస్తోంది. అయితే ఇప్పటికే ఉన్న భారీ వృక్షాలు, చెట్లను సంరక్షించాల్సిన బాధ్యతను ప్రభుత్వ అధికారులు విస్మరిస్తున్నారు. వృక్షాలను ఇష్టం వచ్చినట్లుగా కొట్టేస్తున్నా.. తగలబెడుతున్నా.. ఎవరూ పట్టించుకోవడంలేదని తెనాలి నుంచి కొల్లూరు వెళ్లే మార్గంలోని చెట్లను చూస్తే తెలుస్తోంది. ఈ మార్గంలో 12 కిమీ దూరం రోడ్డుకు ఇరువైపులా దాదాపుగా 200 సంవత్సరాల క్రితం రాజా వెంకటాద్రినాయుడు నాటిన చింత, మామిడి చెట్లు ఇప్పుడు మహావృక్షాలుగా మారాయి. ఈ మార్గంలో ప్రయాణించే వారికి ఆయా చెట్లు నీడను ఇస్తుంటాయి. సీజన్‌లో చింత, మామిడి కాయలు వేలం వేసి పంచాయతీలు ఆదాయాన్ని ఆర్జించేవి. గతంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ వృక్షాల బాగోగులను పర్యవేక్షిస్తూ ఉండేవాళ్లు. ప్రస్తుతం పర్యవేక్షణ పూర్తిగా కొరవడటంతో అగంతుకులు వారి ప్రయోజనాల కోసం మహావృక్షాలపై కన్నేశారు. వాటికి నిప్పు పెట్టి ఆ తర్వాత నరికి కలపను తరలించుకుని సొమ్ము చేసుకుంటున్నారు. రహదారి పక్కన నిర్మాణాలు చేపట్టే వారు మరికొన్ని వృక్షాలను నేలమట్టం చేశారు. ఈవిధంగా రాజా వెంకటాద్రినాయుడి కాలం నాటి మహావృక్షాలు నానాటికీ కనుమరుగైపోతున్నాయి. గతంలో దూర ప్రాంతాల ప్రయాణికులు ఈ వృక్షాల కింద సేదతీరేవారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేకుండా పోయింది. అయినా ప్రజా ప్రతినిధులు కాని అధికారులు కాని స్పందించకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



జంపని వద్ద అగ్నికి ఆహుతి అవుతున్న మహావృక్షం

ఉపాధ్యాయ.. బదిలీలకు వేళాయే

- రెండు, మూడు రోజుల్లో నోటిఫికేషన్ విడుదల?
- ఉమ్మడి గుంటూరు జిల్లాలో 4,000 మందికి పైగా స్థానచలనం
- మార్గదర్శకాలు విడుదల చేసిన పాఠశాల విద్యాశాఖ
- ప్రాథమిక సమాచారం ఆధారంగా నివేదిక సిద్ధం చేసిన అధికారులు

గుంటూరు(విద్య), మే 10 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల బదిలీలకు రంగం సిద్ధమైంది. ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన బదిలీలకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. పాఠశాల విద్యాశాఖ మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ పరిస్థితుల్లో గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలకు సంబంధించి బదిలీలకు అవసరమైన ప్రాథమిక సమాచారాన్ని విద్యాశాఖ అధికారులు సేకరించి ఉన్నతాధికారులకు నివేదిక అందజేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ప్రభుత్వ జడ్పీ, మున్సిపల్ కార్పొరేషన్ యాజమాన్యాల పరిధిలో ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్, ప్రధానోపాధ్యాయుల కేటగిరిలో దాదాపు 13 వేల మందికి పైగా ఉపాధ్యాయులు ఉన్నారు. వీరిలో దాదాపు 2000 మందికి పైగా ఉపాధ్యాయులు తప్పనిసరిగా బదిలీ కావాల్సి ఉంది. మరో రెండు వేల మందికి అర్హతలను బట్టి బదిలీలు జరిగే అవకాశం ఉందని ఉపాధ్యాయ సంఘాలు చెబుతున్నాయి. రెండు మూడు రోజుల్లో బదిలీలకు సంబంధించిన పూర్తిస్థాయి నోటిఫికేషన్ జారీ అయ్యే అవకాశం ఉందని ఉపాధ్యాయ సంఘాలు చెబుతున్నాయి. ప్రధానోపాధ్యాయులు(గ్రేడ్-2), ఉపాధ్యాయులు తప్పనిసరిగా బదిలీ అవనున్నారు.



మార్గదర్శకాలు ఇలా..

- ఏదైనా పాఠశాలలో ఐదు విద్యా సంవత్సరాలు పూర్తి చేసిన గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులు, ఏదైనా పాఠశాలలో 8 విద్యా సంవత్సరాలు పూర్తి చేసిన ఉపాధ్యాయులకు బదిలీలు ఉంటాయి.
- కనీసం రెండు విద్యా సంవత్సరాలు పని చేసిన వారి బదిలీకి అవకాశం ఉంది.
- ఏ విద్యా సంవత్సరంలో అయినా మే 31 నాటికి 9 నెలలు పనిచేస్తే అది పూర్తి విద్యా సంవత్సరంగా పరిగణిస్తారు.
- రెండేళ్లలో ఉద్యోగ విరమణ చేసే వారు తమ కోరిక మేరకు మాత్రమే బదిలీ అవుతారు.
- 50 ఏళ్ల లోపు పురుష ఉపాధ్యాయులు, గర్ల్స్ హైస్కూల్‌లో పని చేస్తే తప్పనిసరిగా బదిలీ చేయాలి.
- మహిళా ఉపాధ్యాయులు లేని పరిస్థితుల్లో, 50 ఏళ్లు పైబడిన పురుష ఉపాధ్యాయులకు అవకాశం ఇవ్వవచ్చు.
- ఎన్‌సీసీ అధికారులైన వారిని సంబంధిత యూనిట్ ఉన్న పాఠశాలకు బదిలీ చేయాలి.
- లైంగిక వేధింపుల(పోక్సో) కేసులు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయులను బాలికల పాఠశాలల్లో లేకుండా ఇతర ప్రాంతాలకు బదిలీ చేయాలి.

పాయింట్లు ఇలా..

ఉపాధ్యాయులు మే 31 నాటికి చేసిన సేవ ఆధారంగా పాయింట్లు కేటాయిస్తారు ఇందులో మొత్తం ఐదు పాయింట్లు ఉంటాయి.

- జంట ఉద్యోగులుగా ఉన్న దంపతులకు ఐదు పాయింట్లు
- 40 ఏళ్లు దాటి పెళ్లి కాని మహిళా ఉపాధ్యాయులకు ఐదు పాయింట్లు
- శారీరక, మానసిక లోపాలతో ఉన్న వారికి 5-7 పాయింట్లు(లోప శాతం ఆధారంగా)
- బాధ్యతాయుతమైన సంఘాల నాయకులు (ఉద్యోగ సంఘాలు) ఐదు పాయింట్లు
- ఐదేళ్ల కంటే తక్కువ జ్ఞాన థలసీమియా, డయాలసిస్ వంటి వ్యాధులతో బాధపడేవారికి బదిలీల్లో ప్రాధాన్యం ఇస్తారు.

ప్రాధాన్య కేటగీరీలు ....

- 100% చూపు లోపం లేదా 80% పైగా శారీరక లోపం, 75% చూపు లోపం లేదా 70% పైగా వినికిడి లోపం, విడాకులు తీసుకున్న మహిళలు (పునర్వి వాహం అయితే వర్తించదు).
- తీవ్రమైన అనారోగ్యం ఉన్నవారు(క్యాన్సర్, ఓపెన్ హార్ట్ సర్జరీ, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్, మొదలైనవి).
- జువనైల్ డయాబెటిస్, థలసీమియా సంతానం ఉంటే ప్రాధాన్యం ఇస్తారు.

రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంటాం

- వ్యవసాయ పరికరాలను పంపిణీ సభలో మంత్రి అనగాని

చెరుకుపల్లి, మే 10 (ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. నియోజకవర్గంలోని రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలను శనివారం చెరుకుపల్లిలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పంపిణీ చేశారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా రూ.44 లక్షల యంత్ర పరికరాలను రూ.18 లక్షల రాయితీతో 112 మందికి అందజేశారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ హామీ ఇచ్చిన సూపర్‌సిక్స్‌లో ఇప్పటికే కొన్ని పథకాలను అమలు చేశామన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను నెల రోజుల్లో అమలు చేస్తామన్నారు. గత ప్రభుత్వం మూడు రాజధానుల నాటకం మొదలు పెట్టి అమరావతి నిర్మాణాన్ని నిలిపేసిందన్నారు. తాము అమరావతి నిర్మాణ పనులను తిరిగి మొదలుపెట్టామన్నారు. త్వరలోనే పనులు పూర్తి చేసి ఆంధ్రప్రదేశ్‌కు రాజధానిని ఇస్తామన్నారు.

సైనికులకు కృతజ్ఞతలు

దేశ సరిహద్దులో ప్రజలందరి క్షేమం కోసం పోరాడుతున్న సైనికులకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం పాకిస్థాన్‌తో జరుగుతున్న పోరాటంలో మన రాష్ట్రానికి చెందిన అగ్నివీర్ మురళినాయక్ మృతి చెందడంపై మంత్రి సంతాపం తెలిపారు. ఏకైక సంతానమైనా దేశంపై ప్రేమతో ప్రాణాలు అర్పించాడని మంత్రి వారి కుటుంబసభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామలక్ష్మి, రేపల్లె సహాయ వ్యవసాయ సంచాలకుడు ఆర్.విజయబాబు, ఏవోలు టి.బాలాజీ గంగాధర్, తహసీల్దారు సీహెచ్ పద్మావతి, డీఎల్పీవో శ్రీనివాసన్, రేపల్లె నియోజకవర్గ జనసేన సమన్వయకర్త మత్తి భాస్కరరావు, ప్రజాప్రతినిధులు రైతులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



రైతుకు పరికరాలను అందజేస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

అవీ..ఇవీ..

సీజ్ చేసిన వాహనాలకు బహిరంగ వేలం

చీరాల, మే 10 (ఆంధ్రజ్యోతి) : చీరాల ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ ఆధ్వర్యంలో గతంలో పలు కేసుల్లోని వాహనాలను సీజ్ చేసినట్లు సీఐ నాగేశ్వరరావు తెలిపారు. అందుకు సంబంధించిన మూడు స్కూటీలు, ఒక లారీ, అప్పే ఆటో, ఒక ద్విచక్ర వాహనం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ నెల 16న స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించనున్నారు. ఆసక్తి గల వారు 9440902495, 8106662128 నెంబర్లను సంప్రదించాలని సీఐ కోరారు.

బాధితులను ఆదుకోవాలని డిమాండ్

చీరాల, మే 10 (ఆంధ్రజ్యోతి) : ప్రకృతి విపత్తులో నష్టపోయిన బాధిత కుటుంబానికి ప్రభుత్వం సాయం అందించాలని గొర్రెలు, మేకలు పెంపకం దారుల సంఘం ప్రతినిధులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇటీవల పిడుగుపాటుకు కొల్లూరు మండలం అనంతవరం గ్రామంలో పిడుగుపాటుకు సుమారు 23 గొర్రెలు మృతిచెందాయన్నారు. అధికారులు వాటికి పంచనామా చేశారన్నారు. ఈక్రమంలో బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందించాలని సంఘం జిల్లా అధ్యక్షులు శేషు, కార్యదర్శి ఆంజనేయులు, కన్వీనర్ కొండయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

ద్విచక్రవాహనదారునికి గాయాలు

మార్టూరు, మే 10 (ఆంధ్రజ్యోతి): జాతీయరహదారిపై ఒంగోలు వైపు మండల పరిధిలో రాజుపాలెం రెస్ట్ ఏరియా సమీపంలో శనివారం ద్విచక్రవాహనంపై వెళుతున్న ఆర్ నన్నయ్య అనే వ్యక్తిని వెనుకనుండి లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంతో సహా రోడ్డుపై పడిపోయిన నన్నయ్య కాలికి గాయమైంది. దీంతో ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న 108 వాహనం సిబ్బంది ఘటనా స్థలానికి చేరి నన్నయ్యను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మండలంలోని బొల్లాపల్లి గ్రామానికి నన్నయ్య వ్యక్తిగత పనులు నిమిత్తం ఉదయం చిలకలూరిపేట వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలిసింది.

బల్లికురవలో విద్యుత్ లైన్లకు మరమ్మతులు

బల్లికురవ, మే 10 (ఆంధ్రజ్యోతి) : వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందిచేందుకు బల్లికురవ మండల కేంద్రంలో ప్రత్యేక విద్యుత్ లైన్లను ఏర్పాటు చేసి మరమ్మతులు చేపడుతున్నామని ఆ శాఖ ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. రెండు రోజుల నుంచి సబ్‌స్టేషన్ నుంచి చెన్నుపల్లి రోడ్డు వరకు ఆర్డీఎస్ఎస్ స్కీంలో బాగా ఎత్తు ఉన్న స్తంభాలను ఏర్పాటు చేసి గృహాలకు. వ్యవసాయానికి, ప్రత్యేకలైన్ వైర్లను వేయిస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో ఈ లైన్ల వలన లోవోల్టేజీ సమస్య తగ్గుతుందన్నారు. ఆదివారం సాయంత్రానికి ప్రత్యేక లైన్ల పనులు పూర్తి అవుతాయని సోమవారం నుంచి యధావిధిగా విద్యుత్ సరఫరా ఉంటుంటుందని తెలిపారు. మూడు రోజుల నుంచి పగటిపూట విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నామన్నారు.

సెల్‌టవర్ వద్ద బ్యాటరీ చోరీకి ప్రయత్నం

కేసు నమోదు చేసిన పోలీసులు

అద్దంకి,మే10(ఆంధ్రజ్యోతి): మండలంలోని చినకొత్తపల్లి సమీపంలోని ఎయిర్‌టెల్ టవర్ వద్ద బ్యాటరీ చోరీకి ప్రయత్నం జరిగింది. పోలీసుల కథనం మేరకు చినకొత్తపల్లి నుంచి కలవకూరు రోడ్డులోని ఎయిర్‌టెల్ టవర్ వద్ద శుక్రవారం రాత్రి బ్యాటరీ చోరీకి దొంగలు యత్నించారు. బ్యాటరీ బయటకు తీసి అక్కడే పడవేసి వెళ్లారు. ఎయిర్‌టెల్ ఏరియా అధికారి దారా అంజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శనివారం రాత్రి పరిశీలించినట్లు సీఐ సుబ్బరాజు తెలిపారు.

కార్మికుల మృతిపై ఏలూరి దిగ్భ్రాంతి

పర్చూరు, మే 10 (ఆంధ్రజ్యోతి) పర్చూరు మండల పరిధిలోని తిమ్మరాజుపాలెం సమీపంలో లారీ బోల్తాపడి ముగ్గురు కూలీలు మృతిచెందడంపై ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శనివారం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పర్చూరు మండలం నూతలపాడుకు చెందిన తమ్ములూరి సురేంద్రబాబు, మార్టూరుకు చెందిన పాలపర్తి శ్రీను, తాళ్లూరి ప్రభుదాసు మృతిపై ఆయన సంతాపం తెలిపారు. లారీ బోల్తా పడిన ఘటన తనను ఎంతగానో కలచివేసిందన్నారు. ఒకే కుంటుంబానికి చెందిన సమీప బంధువులు మృతి చెందడం ఆ కుటుంబాలకు తీరని లోటన్నారు. టీడీపీకి ఆకుటుంబాలు అనాధిగా మద్దతుగా ఉంటూ పార్టీ అభివృద్ధికి చేసిన కృషిని ఆయన గుర్తుచేసుకున్నారు. ఆ కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు.

రోడ్డు మధ్యలోనే విద్యుత్ స్తంభాలు..!

● ఇదేం విచిత్రం అంటూ విస్తుపోతున్న ప్రజలు


నడిరోడ్డుపై ఏర్పాటు చేసిన స్తంభాలు

మార్టూరు, మే8 (ఆంధ్రజ్యోతి): ఎక్కడైనా రోడ్డు వేస్తున్నారంటే మొదట రోడ్డుపై అడ్డంగా ఉన్న చెట్లు, చేమలు, స్తంభాలను తొలగిస్తారు. తర్వాత రోడ్డు ఏర్పాటు చేస్తారు. మరి మండలంలోని వలపర్ల గ్రామంలో కొత్త సంప్రదాయమో, సరికొత్త ఆచారమో తెలియదు గాని రోడ్డు మధ్యలో ఉన్న కరెంటు స్తంబాలను పక్కకు తొలగించకుండా సిమెంటురోడ్డు వేశారు. దీంతో ఇదేంవిచిత్రం అంటూ స్థానికులు నోరెళ్లబెడుతున్నారు. వివరాల్లోకి వెళితే వలపర్ల గ్రామంలో సినిమాహాల్ సెంటరు నుంచి జడ్పీ హైస్కూల్‌కు వెళ్లే ఉన్న మట్టిరోడ్డును ఉపాధి హామీ నిధులతో సిమెంటురోడ్డుగా వేశారు. ఈ రోడ్డును గ్రామ తొలి ప్రజాప్రతినిధి వేశారని జనాలు చెబుతున్నారు. అయితే ఎందుకనో ఆయన రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించలేదు. వాటిని కలుపుతూనే రోడ్డును పూర్తి చేశాడు. దాంతో రోజూ రోడ్డుపై వెళ్లే ప్రజానీకం, ముఖ్యంగా ద్విచక్రవాహనదారులు ఏక్షణం ప్రమాదం జరుగుతోందని భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇక స్తంభాలు తొలగించకుండా రోడ్డు వేస్తోంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రజానీకం ప్రశ్నిస్తున్నారు.రోడ్డు మధ్యలో ఉన్న కరెంటు స్థంభాలను తొలగించి పక్కకు ఏర్పాటు చేయాలని, రోడ్డును హైస్కూలు గేట్ వరకు పొడిగించాలని ప్రజానీకం కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి నర్రా హరిబాబును ఆంధ్రజ్యోతి వివరణ కోరగా విద్యుత్ స్తంభాలను తొలగించాలని ఆశాఖ అధికారులకు పంచాయతీ తరఫున వినతిపత్రం పంపిస్తున్నామన్నారు.

ప్రాంతీయ వైద్యశాలలో వేతన వెతలు

- జీతం కోసం నాలుగు మాసాలుగా కాంట్రాక్టు కార్మికుల ఎదురుచూపులు
- నిత్యావసరాలకు తప్పని తిప్పలు

చీరాల, మే 10 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ప్రాంతీయ వైద్యశాలలో కాంట్రాక్టు కార్మికులు నాలుగు మాసాలుగా వేతనాలు అందడం లేదు. దీంతో వారు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. రోజంతా వైద్యశాలలో రోగులకు సేవలు చేసి ఇంటికి వచ్చిన తర్వాత రాత్రయితే ఇంటికి చేరి ముద్దదిగక ఆకలి కేకలు వేస్తున్నారు. ఇది ప్రస్తుతం చీరాల ప్రాంతీయ వైద్యశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల దుస్థితి.


వైద్యశాలలో పారిశుధ్య కార్మికురాలు

ప్రస్తుతం వైద్యశాలలో 25 మంది పారి శుధ్య కార్మికులు కాంట్రాక్టు విధానంలో పనిచేస్తున్నారు. అయితే గతంలో చీరాల్లో 30 పడకల వైద్యశాల మాత్రమే ఉండేది. కాలానుగుణంగా ఆధునికీకరణల నేపథ్యంలో అభివృద్ధి చెంది 100 పడకల వైద్యశాలగా రూపాంతరం చెందింది. ప్రస్తుతం 11 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. మార్టూరు, చినగంజాం, పర్చూరు, చీరాల, వేటపాలెం, కారంచేడు వంటి ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందిస్తోంది. ఈ కమంలో ఇక్కడ నిత్యం సుమారు 300 - 450 వరకు ఓపీలు ఉంటుంటాయి. అలాగే త్వరలో అత్యవసర సేవల విభాగం కూడా బెడ్లు అదనంగా రానున్నాయి. ఈక్రమంలో సిబ్బంది సమస్య మరింత పెరుగుతుంది.

వేధిస్తున్న సిబ్బంది కొరత

కాలానుగుణంగా వైద్యశాల అభివృద్ధి చెందింది గానీ, 30 పడకలు ఉన్న సమయంలో 25 మంది కార్మికులు మాత్రమే ఉండగా, ఏళ్లు గడిచి బెడ్లు పెరుగుతున్నా కార్మికుల సంఖ్య పెరగడం లేదు. దీంతో సిబ్బంది కొరత వేధిస్తోంది. నేటికీ అదేసంఖ్యతో పని చేయిస్తున్నారు. ఈ నేపథ్యం లో ఉన్న అరకొర సిబ్బందికి పనిభారం పెరిగింది. అయినా కూడా అలుపెరుగని సేవలు చేస్తున్న కార్మికులకు నెలలు తరబడి వేతనాలు అందించక పోవడంతో మెతుకులు లెక్క బెట్టుకుంటూ బతుకు పోరాటం చేస్తున్నారు. ఇళ్లల్లో నెలవారి వాయిదాలు, మెడికల్, నిత్యవసరాలు వంటి సమస్యలతో సతమతమవుతున్నారు. వారిపట్ల అధికారులు వేడుకుంటున్నారు.


చీరాల ప్రాంతీయ వైద్యశాల

కార్మికుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతాం

వైద్యశాల పరిధిలో కార్మిలకుకు వేతనాల సమస్య ఉన్నమాట వాస్తవమే. వెంటనే సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి చొరవ చూపుతాం. వైద్యశాలలో మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తాము. **పేట శ్రీకాంత్, హాస్పిటల్ సూపరిండెంట్**

మేము సైతం మీ వెంటే..'జయహో భారత్'

- ఆపరేషన్ సిందూర్‌కు ఉపాధి కూలీల మద్దతు
- అమర వీరునికి నివాళి

విజయనగర్‌కాలనీ(చీరాల), మే 10 (ఆంధ్రజ్యోతి) : ఆపరేషన్ సిందూర్‌కు మండల పరిధిలోని విజయనగర్ కాలనీకు చెందిన ఉపాధి కూలీలు మద్దతు తెలిపారు. 'మేము సైతం మీ వెంటే'.. పాక్‌ను అంతమొందించ డమే లక్ష్యమని ఉపాధి కూలీలు అన్నారు. పాక్‌పై భారత సైనికులు విరుచుకు పడుతున్న నేపథ్యంలో పని వద్ద తెలుగు జవాన్ మురళీ నాయక్‌కు నివాళులు అర్పించారు. అమర వీరుని చిత్ర పటాన్ని ప్రదర్శించారు.


అమర జవానుకు నివాళులు అర్పిస్తున్న ఉపాధి కూలీలు


పోస్టర్‌ను ప్రదర్శిస్తున్న జేవీవీ నాయకులు

సిందూరుకు మద్దతుగా జేవీవీ ప్రదర్శన

మార్టూరు : ఉగ్రవాదం నశించాలి, పాకిస్థాన్‌తో పోరాడుతున్న మన సైనికులకు మద్దతుగా, ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా విజయం సాధించాలని కోరుతూ శనివారం యద్దనపూడి సెంటర్లో జనవిజ్ఞానవేదిక సభ్యులు పోస్టరుతో ప్రదర్శన చేశారు. అదేవిధంగా వీరోచితంగా యుద్ధంలో పోరాటం చేస్తున్న మన సైనికులకు జేజేలు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఊరూరా జనవిజ్ఞానం రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి, అల్లాడి కోటిబాబు, మద్దిరాల రాజేష్, కె కుమార్, జాన్సన్, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ తల్లులను గౌరవించాలి

పంగులూరు, మే 10(ఆంధ్రజ్యోతి): బిడ్డకు నడక, నడత నేర్పే తొలి గురువు తల్లి అని, ప్రతి ఒక్కరూ తల్లులను గౌరవించాలని ఐసీడీఎస్ ముప్పవరం సెక్టార్ సూపర్‌వైజర్ పద్మజ అన్నారు. మండలంలోని రేణంగివరం గ్రామంలో తల్లికి వందనం పేరుతో శనివారం మదర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మజ మాట్లాడుతూ తల్లులను గౌరవించిన సమాజం ఉన్నత విలువలతో ఉంటుందన్నారు. తల్లులకు పూలమాలలు వేసి చిన్నారులు వారి దీవెనలు అందుకున్నారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త షైనీ, సుబ్బరావమ్మ, తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

అద్దంకిలో ట్రాఫిక్ కష్టాలు తీరెదెట్టా..!

● ట్రాఫిక్ కానిస్టేబుల్స్ ఏర్పాటు చేసినా కలగని ఉపశమనం...

● ప్లై ఓవర్ బ్రిడ్జి లేదా బైపాస్ తోనే పరిష్కారం


అద్దంకిలో నామ్ రహదారిలో నిలిచిన వాహనాలు

అద్దంకి, మే 10 (ఆంధ్రజ్యోతి): నామ్ రోడ్డులో వాహనాలు పెరిగాయి. దీంతో అద్దంకి పట్టణంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు జటిలం అవుతుంది. ప్రధానంగా ఐదు రోడ్ల కూడలి గా ఉన్న భవానిసెంటర్ లో ట్రాఫిక్ సమస్య ఎక్కువ గా కనిపిస్తుంది. భవానిసెంటర్ లో నామ్ రోడ్డు మలుపు ఉండటం, అదే సమయంలో రేణింగవరం-దర్శిరోడ్డు లో ప్రయాణించే వాహనాలు నామ్ రోడ్డు దాటాల్సి ఉండటంతో ట్రాఫిక్ చిక్కుముడి పడుతుంది. ఈ నేపథ్యంలో గత మూడు నెలలుగా భవాని సెంటర్ లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటలకు వరకు, సాయం త్రం 4 గంటల నుండి రా త్రి 8 గంటల వరకు ఇద్దరు కానిస్టేబుల్స్ విధులు నిర్వహిస్తున్నారు. అయితే ట్రాఫిక్ సమస్య కు పరిష్కారం మా త్రం లభించలేదు. వాహనాలు నామ్ రోడ్డు లో బారులు తీరి ఉంటున్నాయి. కనీసం 10 నుండి 15 నిమిషాలు సమయంలో వేచి ఉండాల్సి వస్తుంది. ట్రాఫిక్ సమస్య పరిష్కారం కు భవానిసెంటర్ లో ఇటు నామ్ రోడ్డు లేదా రేణింగవరం-దర్శి రోడ్డు లలో ఎదో ఒక ఒకటి పై ఓవర్ నిర్మాణం లేదా బైపాస్ నిర్మాణం తప్పదనే అభి ప్రాయం వ్యక్తం అవుతుంది. ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు, వాహనచోదకులు కోరుతున్నారు.

జ్ఞానవంతమైన సమాజ నిర్మాణానికి కృషి

అలరించిన అంబేడ్కర్ జీవితచిత్రం, కళారూపం


అంబేడ్కర్ కళారూపంలో ఓ సన్నివేశం

చీరాల, మే 10 (ఆంధ్రజ్యోతి) : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కలలు కన్న జ్ఞానవంతమైన సమాజ నిర్మాణం కోసం ప్రతిఒక్కరూ కుల మత బేధాలు లేకుండా పాటుపడాలని కుల వివక్షత వ్యతిరేక పోరాట సమితి జిల్లా అధ్యక్షులు లింగం జయరాజు, పట్టణ ఉపాధ్యక్షులు నలతోటి బాబురావు పేర్కొన్నారు. సామాజిక చైతన్య సాంస్కృతిక ఉత్సవాలు - 2025కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక అంబేడ్కర్ భవనంలో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారి సహకారంతో 'సంఘం శరణం గచ్ఛామి' అనే అంబేడ్కర్ జీవితచిత్రం, కళారూపం నాటకం ప్రదర్శించారు. కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరై వీక్షించారు. కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించిన తీరు అందరిలో అవగాహన పెంచింది. నాటకం ఆద్యంతం ప్రేక్షకుల్లో ఆలోచన కలిగించింది. అలాగే పలు అంశాలు ఆలోచింపజేసింది.

వైభవంగా ధ్యాన శివుని విగ్రహ ప్రతిష్ఠ

బల్లికురవ, మే 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొణిదెన గ్రామంలో వేంచేసిన ప్రసిద్ధ బ్రహ్మకుండం వద్ద శనివారం ధ్యాన శివుని విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన భక్తులు సమష్టి కృషితో బ్రహ్మకుండం వద్ద ధ్యాన శివుని విగ్రహ ఏర్పాటుకు భక్తుడు చెరుకూరి చెంచురామయ్య అనే భక్తుడు ముందుకు వచ్చాడు. 15 అడుగుల ఎత్తు కలిగిన శివుని విగ్రహాన్ని తీసుకువచ్చారు. వేద పండితులు పూజల మధ్య అంగరంగ వైభవంగా ప్రతిష్ఠ నిర్వహించారు. ప్రతిష్ఠ కార్యక్రమంలో కొణిదెన, గంగపాలెం, రాజుపాలెం గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు. ఆనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నాగలింగేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం

మార్టూరు : మండలంలోని నాగరాజుపల్లి గ్రామంలో గంగాపార్వతీ సమేత నాగలింగేశ్వరస్వామి వారి దేవస్థానంలో 7వ వార్షికోత్సవ వేడుకలను శనివారం భక్తులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని ప్రత్యేకంగా అలకరించారు. అదే విధంగా ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలోని మహిళలు దేవస్థానానికి వచ్చి అమ్మవారికి పసుపు కుంకుమ పెట్టి, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కొబ్బరికాయలుకొట్టి స్వామి వారి ఆశీస్సులను అందుకున్నారు. మరి కొంతమంది మహిళలు దేవస్థానం చుట్టూ ప్రదక్షిణాలు చేసి, పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామంలో భక్తుల ఇళ్లు స్నేహితులు, బంధువులతో కళకళలాడాయి. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

నేడు లక్ష్మీనరశింహస్వామి కల్యాణం

అద్దంకి : శింగరకొండ లక్ష్మీనరశింహస్వామి దేవాలయంలో శనివారం స్వామి వారికి ప్రత్యేకంగా అభిషేకం, పూజలు నిర్వహించారు. స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. లక్ష్మీనరశింహస్వామి జయంతి సందర్భంగా ఆదివారం స్వామి వారి కళ్యాణం జరుగుతుందని ఈవో శ్రీనివాసరావు తెలిపారు. భక్తులకు అన్నదానం జరుగుతుందన్నారు.



బ్రహ్మకుండం వద్ద ప్రతిష్ఠిస్తున్న ధ్యాన శివుని విగ్రహం, శింగరకొండలోని లక్ష్మీనరసింహస్వామి

ఇంకొల్లు, : మండలంలోని పావు లూరు పొలిమేర ఆంజనేయస్వామి 71వ వార్షిక తిరునాళ్ల 10న శనివారం ప్రారంభమైంది. ఈ తిరునాళ్ల శని, ఆది, సోమవారాలు మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. చివరి రోజు సోమవారంతో తిరునాళ్ల ముగుస్తుందన్నారు. శనివారం తొలిరోజున భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని అన్నదాన సత్రాల్లో వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు.

రాతి మండపం నిర్మాణానికి విరాళాలు

అద్దంకి: శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి రాతి ముఖమండపం నిర్మాణానికి పలువురు దాతలు శనివారం విరాళాలు అందజేశారు. అద్దంకి పట్టణం లోని కాకానిపాలేనికి చెందిన నరిశెట్టి నారాయణరావు, దేవకి దంపతులు రూ.1,01,116, మానికొండ నాగేశ్వరరావు, ఆదిలక్ష్మి, నాగరాజు, శారద దంపతులు రూ.1.30 లక్షలు, శింగరకొండకు చెందిన కొండి అంజనే యులు, హరిప్రియ దంపతులు రూ.1,01,116 ఈఓ తిమ్మానాయుడుకు అందజేశారు. పీడీసీసీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ సందిరెడ్డి రమేష్ పాల్గొన్నారు.

రేపు రామకోటేశ్వరస్వామి కల్యాణం

చినగంజాం : చినగంజాం గ్రామ పంచాయతీ పరిధిలోని సోపిరాల గ్రామంలో వేంచేసిన లలితా పరమేశ్వరి సమేత రామకోటేశ్వరస్వామి దేవస్థానంలో ఈ నెల 12న ఉదయం స్వామి వారి 32వ వార్షిక కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. లలితాపరమేశ్వరి సమేత రామకోటేశ్వరస్వామి, వల్లి దేవసేన సమేత సుబ్రమణేశ్వరస్వామి వారి కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని ఉదయం ఆలయంలో స్వామి వారికి అభిషేకములు, గణపతిపూజ, కలశ స్థాపన, కంకణధారణ, అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలకు గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.




పావులూరులో భక్తుల పూజలు, మానికొండ నాగేశ్వరరావు దంపతులకు ఆహ్వానపత్రిక ఇస్తున్న ఈవో

వాగుల్లో పెరుగుతున్న నాచు, తూటు



భవనాసి వాగులో దట్టంగా పెరిగిన తూటు కాడ, నాచు

అద్దంకి, మే10(ఆంధ్రజ్యోతి): చిన్నపాటి వర్షం కురిసినా వాగులు పొంగి పొర్లుతుండడంతో పంటపొలాలకు తీరని నష్టం వాటిల్లుతుంది. అద్దంకి నియోజకవర్గంలో పలు వాగులలో దట్టంగా తూటు కాడ, నాచు దట్టంగా పెరిగింది. ప్రధానంగా అద్దంకి. బల్లికురవ మండలాలలో ప్రవహిస్తున్న భవనాసి వాగు, అద్దంకి, పంగులూరు మండలాలలో ప్రవహిస్తున్న నల్లవాగు, సంతమాగులూరు, బల్లికురవ మండలాల పరిధిలో ప్రవహిస్తున్న ఓగేరు వాగులలో పలు చోట్ల దట్టంగా నాచు, తూటు కాడ పెరిగింది. దీంతో ఆయా ప్రాంతాలలో వర్షపు నీరు, సాగర్ నీరు కలిసి ప్రవహించే సమయంలో వాగులు పొంగితున్నాయి. దీంతో ఆయా వాగుల అంచున ఉన్న పంట పొలాలలోకి నీరు చేరుతోంది. దీంతో పంటలకు తీవ్రంగా నష్టం వాటిల్లుతుంది. ఏటా పంటలు నష్టపోవాల్సి వస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వేసవిలో ఆయా వాగులలో నీటి ప్రవాహం ఉండదు కనుక ప్రభుత్వం కూలీలతో చేపడుతున్న జాతీయ ఉపాధి హామీ పథకం పనులను వాగులలో కూడా చేపడితే అటు కూలీలకు పని దొరకటంతో పాటు ఇటు వాగులలో నాచు, తూటు కాడ తొలగిపోయి నీటి ప్రవాహానికి అడ్డు తొలగుతుందని రైతులు అభి ప్రాయపడుతున్నారు.



ఉష్ణోగ్రత వివరాలు

కేంద్రం	గరిష్టం	కనిష్టం
నెల్లూరు	40.1	28.5
కావలి	37	28
ఆత్మకూరు	39	28
ఉదయగిరి	39	28
కందుకూరు	36	28

వ్యాహ్యాళి.. ఆరోగ్య విహారి!

- అవిశ్రాంత సేవకులుగా వాకర్స్ సంఘాలు
- ఆరోగ్య భద్రత.. పరిసరాల పరిశుభ్రత

ఒకప్పుడు అందరూ కష్టజీవులు. కాయకష్టం చేసి మితమైన ఆహారం తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండేవారు. రక్తపోటు, మధుమేహం వంటి దీర్ఘ కాలిక రోగాలంటే అప్పట్లో ఎవరికీ తెలియదు. కాలక్రమేణా చాలా మందిలో శారీరక శ్రమ తగ్గింది. ఒంటినిండా రోగాలే. కంటి నిండా నిద్రపోవడం లేదు. ఆరోగ్యం కోసం వైద్యుల సూచనలతో కసరత్తులు చేస్తున్నారు. నడకే ప్రధానమని గుర్తించి తమ దైనందిన జీవితాన్ని వ్యాహ్యాళితో ప్రారంభిస్తున్నారు. వేకువజామున నడకతో ప్రారంభిస్తున్న ప్రముఖులతోపాటు వైద్యులు, అధ్యాపకులు, న్యాయవాదులు, వ్యాపారవేత్తలు ఇలా అనేక రంగాల్లో పనిచేస్తున్న వారంతా వాకర్స్ సంఘాలుగా ఏర్పడ్డారు. తమ ఆరోగ్యంపై శ్రద్ధతోపాటు సామాజిక సేవలోనూ పాలుపంచుకుంటున్నారు. ఆరోగ్య శిబిరాలు, అన్నదానాలు, ఇతర సేవా కార్యక్రమాలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

- నెల్లూరు(విద్య, ఆంధ్రజ్యోతి)





ఫ్రెండ్స్ వాకర్స్ మజ్జిగ పంపిణీ

నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో పలు వాకర్స్ సంఘాలు పోటాపోటీగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటాయి. వివేకానంద వాకర్స్ అసోసియేషన్, ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్‌తోపాటు స్మైల్ వాకర్స్, ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం వాకర్స్, మహిళా వాకర్స్ సంఘాలు కూడా ఉన్నాయి. వీరంతా ఎవరికి వారు సభ్యులను జత చేసుకుంటూ నిత్యం నడక, వ్యాయామం, లాఫింగ్, సరదా కబుర్లతోపాటు ఏదో ఒక కార్యక్రమాన్ని చేస్తుంటారు. ఒక్కో సంఘంలో కనీసం 200 మంది సభ్యులు ఉండగా వీరంతా తమతమ సంఘాలకు నాయకులను ఎన్నుకుని వారి ద్వారా వైద్య శిబిరాలు, అన్నదానాలు, క్రీడాకారులకు పౌష్టికాహారాలు పంపిణీ, క్రీడా దుస్తులు అందించడం, ప్రతిభ కలిగిన పేద క్రీడాకారులకు చేయూత అందించడం వంటి కార్యక్రమాలు చేపడుతుంటారు. అలాగే అన్ని రకాల ఉచిత వైద్య శిబిరాలు, వైద్య అవగాహన సదస్సులు, ప్రతి వారం క్రమం తప్పకుండా బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఎవరికివారుగా సొంత నిధులతోనే కార్యక్రమాలు నిర్వహించడం గమనార్హం. అలాగే నగరంలోని చిల్డ్రన్స్‌పార్కు, జడ్పీ వాకర్స్, వీఆర్సీతోపాటు కావలి, బిట్రగుంట తదితర ప్రాంతాల్లోనూ వాకర్స్ అసోసియేషన్లు ఉన్నాయి. ముఖ్యమైన రోజుల్లో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు.

ఎంతో ఆనందంగా ఉంది



స్టేడియంలో ఆహ్లాదకర వాతావరణంలో వాకింగ్ చేయడం, అసోసియేషన్ ద్వారా అందరూ ఒక్కటిగా కలిసి చర్చించుకోవడం రోజంతా ఉత్సాహాన్ని నింపుతోంది. ప్రతిరోజూ ఏదో ఒక కార్యక్రమాన్ని సిద్ధం చేసుకుని అందరూ ఒకే వేదికపై దాన్ని అమలు చేయడం ద్వారా సభ్యులందరిలో కూడా సేవా స్ఫూర్తి కలిగిస్తోంది. ఇదే ఉత్సాహంతో ముస్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి విజయవంతం చేస్తాము.

- కిలారి శ్రీనివాసులు నాయుడు,
ఫ్రెండ్స్ వాకర్స్ సంఘం అధ్యక్షుడు



అన్నదానం చేస్తున్న వివేకానంద వాకర్స్

- ప్రత్యేక రోజుల్లో సమైక్యత

వాకర్స్ సంఘాలు ప్రతిరోజూ ఎవరికి వారు తమ దైనందిన కార్యక్రమాలు నిర్వహిస్తూ పోటీపడుతుంటారు. అయితే ప్రత్యేక రోజుల్లో (పండుగలు, పర్వదినాలు) మాత్రం అన్ని సంఘాలు ఒక్కటవుతాయి. ఆయా సందర్భాన్ని బట్టి జాతీయ సమైక్యతను, పండుగల విశిష్టతలను, సంస్కృతీ, సంప్రదాయాలను తెలియచేస్తూ పండుగ వాతావరణాన్ని సృష్టిస్తారు. అలాగే గుడ్ల సంచులను, ఆరోగ్యానికి కోడిగుడ్లను, వేసవిలో నెలరోజులపాటు ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లను అందిస్తూ పర్యావరణ పరిరక్షణపై ఎక్కువగా ప్రచారం చేస్తుంటారు. వాకర్స్ సభ్యుల పుట్టినరోజు వేడుకలను నిర్వహిస్తూ అందరికీ కేక్‌లను పంచి పెడుతుంటారు. అంతేగాక ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమంలోనూ పాలు పంచుకోవడంతోపాటు విపత్తుల సమయంలో ఆయా సంఘాలు విరాళాలు కూడా అందిస్తుంటాయి. వయసుతో నిమిత్తం లేకుండా స్వచ్ఛందంగా సేవలందిస్తూ నేటితరం యువతకు వాకర్స్ సంఘాలు ఆదర్శంగా నిలుస్తున్నాయి.

ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం



నడక, వ్యాయామం కోసం వచ్చే వాకర్స్ ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా మా అసోసియేషన్ ద్వారా సేవలందిస్తున్నాము. వాకర్స్‌కు ఆరోగ్య పరీక్షలతోపాటు ఆరోగ్య సదస్సులు నిర్వహించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ముందస్తు సమాచారం అందిస్తున్నాము. అలాగే పేదలకు అన్నదానం, వస్త్రదానంతోపాటు క్రీడాకారులకు పౌష్టికాహారం, పేద క్రీడాకారులకు ఆర్థిక చేయూత అందించి ప్రోత్సహిస్తున్నాము. స్టేడియంలో దుమ్ము, ధూళి లేకుండా ట్యాంకర్స్ ద్వారా నీటిని చల్లిస్తూ ప్రశాంత వాతావరణంలో వాకింగ్ చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నాము.

- చింతల అమరేంద్రరెడ్డి,
వివేకానంద వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు

పర్యావరణ పరిరక్షణకు కృషి



నేడు పెరిగిన ఆధునిక జీవనంలో ఎన్నో అనారోగ్యసమస్యలు, ఇబ్బందులు, ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయి. వీటిని తగ్గించేందుకు మా వంతుగా పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్నాము. ప్లాస్టిక్ వినియోగం ఎంత ప్రమాదకరమో తెలియజేస్తూ గుడ్డ సంచులను పంపిణీ చేస్తూ అవగాహన కల్పిస్తున్నాము. అలాగే ఆరోగ్యకర ఆహారాన్ని వాకర్స్‌కు అందించడం, మజ్జిగను పంపిణీ చేస్తున్నాము. శతమానంభవతి పేరుతో సభ్యులందరి పుట్టినరోజు వేడుకలను నిర్వహిస్తూ వారిలో ఉత్సాహాన్ని నింపుతున్నాము.

- నలుబోలు బలరామయ్య నాయుడు,
వాకర్స్ సంఘాల ఎలెక్ట్ గవర్నర్

Sunday SPECIAL

పవన సుతుడిపై పెంచలోరి వైభోగం!

- ఉదయం హంస వాహనంపై విహారం
- నేడు నృసింహ జయంతి
- భారీగా తరలిరానున్న భక్తజనం



స్వర్ణ హనుమంతుడిపై విహరిస్తున్న పెంచలస్వామి

రాపూరు, మే 10 (ఆంధ్రజ్యోతి) : పెంచలకోన క్షేత్రంలో లక్ష్మీనృసింహుడి బ్రహ్మోత్సవాలు అంగరంగ వేభోవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో మూడవరోజు శనివారం ఉదయం పెంచలస్వామి సరస్వతీ అలంకరణలో హంస వాహనంపై విహరించారు. యాగశాలలో నిత్య హోమాలు, ఉత్సవ మూర్తులకు ప్రత్యేక చందనాలంకారం, అభిషేకాలు కొనసాగుతున్నాయి. సాయంత్రం స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ సేవ, రాత్రి తిరుచ్చిపై శ్రీవారిని ఉంచి క్షేత్రోత్సవం నిర్వహించారు. ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి, ఈవో పొరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు, ఉభయకర్తలు తదితరులు పాల్గొన్నారు.



హంస వాహనంపై విహరిస్తున్న స్వామివారు

- స్వర్ణ హనుమంతుడిపై..

రాత్రి పెంచలస్వామి రామావతారంలో విల్లంబులు చేతబట్టి బంగారు హనుమంతుడిపై కొలువుదీరి భక్తులకు దర్శనం ఇచ్చారు. పరిమళ భరిత పూలమాలలు, విశేష ఆభరణాలతో అలంకృతమైన స్వామివారు మాఢ వీధుల్లో విహరించారు. మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ కోన వీధుల్లో స్వామివారికి క్షేత్రోత్సవం నిర్వహించారు. కడప, అన్నమయ్య, తిరుపతి జిల్లాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం స్వామివారి సన్నిధిలో శివ నృత్య కళా నిలయానికి చెందిన (నెల్లూరు) చిన్నారుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.

- నేడు స్వర్ణగరుడ సేవ

భక్తుల ఇష్టదైవం లక్ష్మీ నృసింహుడు. ఈయనకు ప్రీతి పాత్రమైన వాహనం గరుత్మంతుడు. ఈ దేవదేవుడి జన్మదినం (నృసింహ జయంతి) ఆదివారం. ఎంతో విశిష్ట కలిగిన ఈ పర్వదినాన తమ దైవాన్ని కనులారా వీక్షించేందుకు కోనకు భక్తజనం పోటెత్తనుంది. ఆదివారం రాత్రి 11 గంటలకు స్వర్ణ గరుడుడిపై శ్రీవారు కొలువుదీరి మాఢవీధుల్లో విహరించనున్నారు.

కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు : డీఎస్‌వో

నెల్లూరు (హరనాథపురం) : ఫలసరుకులు, నూనెల కృత్రిమ కొరతను సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని డీఎస్‌వో విజయ కుమార్ వ్యాపారులను హెచ్చరించారు. శనివారం తన చాంబర్‌లో వంటనూనెలు, ఫల సరుకుల వ్యాపారులతో ఆయన సమీక్షించారు. జిల్లాలో ఫల సరుకులు, నూనెలు అన్నీ అందుబాటులో ఉన్నాయని వివరించారు. కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెంచి అమ్మాలని చూస్తే ఊరుకోబోమన్నారు. ఫల సరుకులు, నూనెలపై తనిఖీలు ఉంటాయన్నారు. సమావేశం లో ఏఎస్‌వో అంకయ్య, రిలయన్స్, డీమార్ట్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

హనుమంతుడిపై వేదగిరీశుడు

నెల్లూరురూరల్ (ఆంధ్రజ్యోతి) : వేదగిరి క్షేత్రంలో శనివారం వేదగిరి లక్ష్మీనరసింహస్వామి హనుమంతుడిపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ముందు గా ఆలయంలో అమ్మవార్లతోపాటు స్వామివారిని అలంకరించిన అర్చకులు చప్పర ఉత్సవ వేడుకను నిర్వహించారు. అనంతరం అలంకరణ మందిరంలో హనుమంతుడిపై స్వామి వారిని కొలువుదీర్చి మంగళవాయిద్యాలు, వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ క్షేత్రోత్సవం నిర్వహిం చారు. ఈ వేడుకలను కనులారా తిలకించేందుకు భక్తులు కొండకు చేరుకున్నారు. ఈ కార్యక్రమాలలో ఉత్సవ కమిటీ చైర్మన్ ఇందుపూరు అచ్యుత శంకర్‌రెడ్డి, ఈవో గోపి, ఆలయ ప్రధాన అర్చకులు భాస్కరాచార్యులు పాల్గొన్నారు.



కిక్కిరిసిన 'మాలకొండ'



వలేటివారిపాలెం : మండలంలోని మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామికి శనివారం భక్తజనం పోటెత్తింది. ప్రత్యేక దర్శనానికి సుమారు 3 గంటలకుపైగా సమయం పట్టింది. క్యూ లైన్లలో చంటిపిల్లలు, వృద్ధులు ఉక్కపోతతో అల్లాడిపోయారు. టెన్త్, ఇంటర్ పరీక్షా ఫలితాలు రావడం, సెలవు రోజు కావడంతో మొక్కులు తీర్చుకునేందుకు భక్తులు తరలివచ్చారు. అంతేగాక వచ్చే శనివారం నరసింహస్వామి జయంత్యుత్సవం సందర్భంగా ఆ రోజు దర్శనం అందదు అనే ఉద్దేశంతో కూడా భక్తులు తరలివచ్చారు. ఆలయం ప్రాంగణంలో కళాకారుల కోలాటం ఆకట్టుకుంది. కాగా, లక్ష్మీనృసింహస్వామికి శనివారం రూ.12,73,205 ఆదాయం లభించినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ సాగర్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేకదర్శనం ద్వారా రూ.4,78,700, అన్నదానం ద్వారా రూ.2,85,930, లడ్డూ ప్రసాదం ద్వారా రూ. 2,51,270, విరాళాల ద్వారా రూ.1,04,000 తదితర వాటి ద్వారా ఆదాయం సమకూరినట్లు తెలిపారు.

బడ్జెట్‌కు 'స్పాట్' పెట్టారా!?

- జిల్లాలో టీచర్ల ఎదురుచూపులు
- టెన్త్ పరీక్షలు, స్పాట్‌కు అప్పులే శరణ్యమా..?
- అయ్యోర్లకు బకాయిల చెల్లింపులెప్పుడు...

నెల్లూరు(విద్య), మే 9 (ఆంధ్రజ్యోతి): పదోతరగతి పరీక్షలు, మూల్యాంకనం పూర్తయ్యి ఫలితాలు కూడా విడుదలయ్యాయి. పరీక్షల నిర్వహణ, స్పాట్ విధుల్లోనూ పాల్గొన్న అధికారులు, సిబ్బందికి ఇంత వరకు రెమ్యునరేషన్‌లు లేవు, అలవెన్సులూ అందలేదు. పరీక్ష నిర్వహణకు (ఒక్కో విద్యార్థికి రూ.10) అందించే కంటింజెన్సీ చార్జీలు ఇవ్వలేదు. గతంలో పరీక్షలకు ముందే నిధులు విడుదల చేసేవారు. కొత్త జిల్లాలు ఏర్పడినప్పటి నుంచి నిధులు విడుదల చేయడంలేదు.దీంతో అధికారులు వేలాదిమంది టీచర్లు, ఇతర సిబ్బందికి రెమ్యునరేషన్‌లు, అలవెన్స్‌లు అందించలేక పోతున్నారు. జిల్లాలో పాఠశాల విద్యాశాఖ పరిధిలో జరిగే అన్ని పరీక్షల నిర్వహణ, ఫీజుల వసూళ్లకు ప్రత్యేకంగా పరీక్షల విభాగం పనిచేస్తోంది. ఏడాదిలో ఎన్నో పరీక్షల నిర్వహణ బాధ్యత తీసుకునే ఈ విభాగం విద్యార్థుల నుంచి పరీక్షల ఫీజు పేరుతో భారీగా వసూళ్లు చేస్తున్నది. అయితే పరీక్షల నిర్వహణకు ఖర్చు పెట్టడానికి మాత్రం వెనకడుగు వేస్తోందని ఉపాధ్యాయులు మండిపడుతున్నారు. ఉదాహరణకు పదోతరగతి పబ్లిక్ పరీక్షలకు ఒక్కో విద్యార్థి నుంచి రూ.125లు(ఎలాంటి అపరాధరుసుము లేకుండా) వసూలు చేశారు. ఫీజులు ఆలస్యంగా చెల్లించే వారి నుంచి అపరాధ రుసుము పేరుతో మరికొంత అదనంగా వసూలు చేశారు. అంతేకాక అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పేరుతో మళ్లీ పరీక్షలు ఫీజులు, అపరాధ రుసుము ఫీజులు.. ఇవన్నీ కూడా పరీక్షల విభాగం ఖాతాలోకి చేరుతాయి. విధినిర్వహణలో ఉన్నవారికి చెల్లించే భత్యాన్ని కూడా ఇదే నిధుల నుంచి వెచ్చించాలి. అయితే వసూలు చేసిన మొత్తంలో నుంచి కనీసం 10శాతం కూడా వెచ్చించడం లేదని ఉపాధ్యాయులు అంటున్నారు.

- ఖర్చు మూరెడు.. ఇచ్చేది బెత్తెడు!

టెన్త్ పరీక్షలు మార్చి 17 నుంచి ఏప్రిల్ 1 వరకు జరిగాయి. జిల్లాలో 33,434 మంది రెగ్యులర్ విద్యార్థులు, ఓపెన్ నుంచి మరో 1500 మంది పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నారు. వీటి నిర్వహణ కోసం కంటింజెన్సీ చార్జీల కింద ఒక్కో విద్యార్థికి రూ.10లు చొప్పున విద్యాశాఖ అందించాలి. ఆ నిధులతోనే పరీక్షల నిర్వహణకు సీల్, దారం, కట్టర్, ఇతర మెటీరియల్ కొనడంతోపాటు తాగునీరు, దానికి అందించే వాటర్‌బాయ్‌కు కూలి, ఇతర అంశాలకు ఖర్చు చేయాలి. ఒక విద్యార్థికి రూ.10లు ఇస్తే ఒక కేంద్రం నుంచి 250 మంది ఉంటే రూ.2500లు, ఏ, బీ పేరుతో రెండు సెంటర్లు ఉంటే రూ.5వేలు చెల్లిస్తారు. పెరిగిన ఖర్చుల నేపథ్యంలో విద్యాశాఖ ఇచ్చే కంటింజెన్సీ చార్జీలు ఏమాత్రం చాలడం లేదంటున్నారు. సీఎస్‌లకు అదనంగా రూ.2వేల వరకు భారం పడుతోందని చీఫ్ సూపరింటెండెంట్‌లు వాపోతున్నారు. పైగా ఇప్పటి వరకు ఇవ్వాల్సిన డబ్బు కూడా ఇవ్వడం లేదని, చేతినుంచి ఖర్చు చేశా మని చెపుతున్నారు. 174 పరీక్ష కేంద్రా లకు 1,968 మంది ఇన్విజిలేటర్‌లతో పాటు 174 మంది సీఎస్‌లు, 174 మంది డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, 24 సిట్టింగ్ స్క్వాడ్‌లు, 9 ఫ్లైయింగ్ స్క్వాడ్‌లను నియమించారు. వీరు కాకుండా మరికొంత మంది సిబ్బంది విధుల్లో ఉన్నారు. వీరిలో జిల్లా అబ్జర్వర్‌కు రూ.300లు, సీఎస్‌కు రూ.66లు, డీవో, ఏడీవోలకు రూ.33లు, క్లర్క్‌లకు రూ.33లు, అటెండ ర్లకు రూ.20లు, వాటర్‌మెన్‌కు రూ.17లు, సిట్టింగ్ స్క్వాడ్‌కు రూ.66లు, మెడికల్ స్టాఫ్‌కు రూ.33లు లెక్కన రోజుకు రెమ్యున రేషన్ చెల్లించాలి. కానీ నేటికీ బడ్జెట్ విడుదల కాలేదు.



- రెమ్యునరేషన్లపై తీవ్ర విమర్శలు...

టెన్త్ పరీక్షలు, స్పాట్‌కు అందించే రెమ్యునరే షన్‌లు, విడుదల చేసే నిధులపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అన్ని ధరలు పెరిగి పోయిన నేపథ్యంలో కనీసం రోజువారీ కూలీలు కూడా ఇవ్వక పోవడం బాధాకరమని టీచర్లు అంటున్నా రు. పరీక్షల విధుల్లో పాల్గొన్న వారికి రూ.17లు, రూ.33లు, రూ.66లు ఇవ్వడం ఏమిటని మండిపడుతున్నారు. చిన్నపాటి కూలి పనికి వెళ్లినా రూ.500 నుంచి రూ.700లు ఇస్తుండగా, మాకు మాత్రం వంద రూపాయలలోపు ఇవ్వడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. ఇవి కూడా సమయానికి అందించకుండా ఇబ్బందులు పెడుతున్నార న్నారు. కేంద్రాల్లో ఏర్పాటు కోసం ఇచ్చే కంటింజెన్సీ ఫండ్‌ను రూ.50లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయ మై జిల్లా అధికారులు మాట్లాడుతూ నిధుల విడుదల కోసం బిల్లులను ట్రెజరీకి అందించాం. అయినా కొర్రీలు పెడుతూ నిధులు మాత్రం విడుదల చేయడం లేదు. దీనిపై రాష్ట్ర ఉన్న తాధికారులకు కూడా నివేదికలు అందించాం. త్వరలోనే నిధులు విడుదల చేస్తామని చెపుతున్నారు. అయితే ఎప్పుడు విడుదల చేస్తారన్న దానిపై స్పష్టత లేదు.

- స్పాట్‌కూ అందని అలవెన్స్‌లు...

టెన్త్ పరీక్షల మూల్యాంకనం ఏప్రిల్‌లో పూర్తి చేశారు. ఈ విధుల్లో క్యాంప్ ఆఫీసర్లు, అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్లు, చీఫ్ ఎగ్జామినర్లు, అసిస్టెంట్ ఎగ్జామినర్లు, స్పెషల్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు. 1800 మంది వరకు స్పాట్ విధుల్లో భాగస్వాములయ్యారు. వీరికి రోజుకు క్యాంప్ ఆఫీసర్‌కు రూ.495లు, అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్‌కు రూ.429లు, చీఫ్ ఎగ్జామినర్‌కు రూ.396లు, స్పెషల్ అసిస్టెంట్‌లకు రూ.300లు, క్లర్క్‌లకు రూ.132లు, ఆఫీస్ సబార్డినేట్స్‌కుర రూ.83లు, చీఫ్ కోడింగ్ ఆఫీస ర్లకు రూ.330లు, అసిస్టెంట్ కోడింగ్ ఆఫీసర్లకు రూ.297 లు చొప్పున చెల్లిస్తారు. ఒక్కో పేపర్ వాల్యూయేషన్ రూ.10ల చొప్పున ఎగ్జామినర్లకు అందిస్తారు. డీఏ కింద రూ.400లతో పాటు ట్రావెలింగ్ అలవెన్స్‌లు అందిస్తారు. ఇవి కూడా నేటివరకు చెల్లించలేదు.

గ్రామ పంచాయతీల గ్రేడ్ల మార్పు

- కసరత్తు ప్రారంభం
- 13న జడ్పీలో ప్రత్యేక సమావేశం
- విధివిధానాలతో రావాలని డిప్యూటీ ఎంపీడీవోలకు ఆదేశం

నెల్లూరు (జడ్పీ), మే 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని గ్రామపంచాయతీల గ్రేడ్ల మార్పునకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో ఇప్పటికే కసరత్తు ప్రారంభించిన పంచాయతీ రాజ్ శాఖ గ్రేడ్ల మార్పునకు విధి విధానాలను ఖరారు చేసింది. ఈ విషయమై ఈనెల 13న జిల్లా అధికారులు డిప్యూటీ ఎంపీడీవోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి ప్రభుత్వం సూచించిన విధివిధానాలతో నివేదికలను సిద్ధం చేసుకుని రావాలని అధికారులకు సూచించారు. అనంతరం తుది నివేదికలను ఉన్నతాధికారులు ప్రభుత్వానికి పంపానున్నారు.

- 10 గంటలకు సమావేశం

పంచాయతీ గ్రేడ్ల మార్పుపై మంగళవారం ఉదయం 10 గంటలకు జడ్పీ సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ మేరకు డీపీవో ఎల్. శ్రీధర్‌రెడ్డి శనివారం ఆదేశాలు జారీ చేశారు. డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, డివిజనల్ పంచాయతీ అధికారులు వారి కార్యాలయ పరిపాలన అధికారులతో సమావేశానికి హాజరుకావాలని తెలిపారు. అంతేకాక డిప్యూటీ ఎంపీడీవోలు గ్రామాల్లోని ఇళ్ల పన్నులు, స్టాంప్ డ్యూటీ, సీనరేజ్ సర్‌చార్జ్ తదితరాల వివరాలను పంచాయతీ కార్యదర్శుల ద్వారా తయారు చేయించుకుని, వారి సంతకాలతో నివేదికలను తీసుకుని రావాలని డీపీవో తెలియజేశారు. అలాగే ప్రతి గ్రామపంచాయతీ వివరాలను, ప్రభుత్వం జారీ చేసిన్న విధి విధానాలకు అనుగుణంగా రూపొందించుకుని సీఎఫ్ఎంఎస్ సంవత్సరం నివేదిక, ఆడిట్ నివేదికలను తీసుకుని రావాలని కూడా తెలిపారు. గ్రామ పంచాయతీల ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకుని స్పెషల్ గ్రేడ్, గ్రేడ్ 1, 2, 3 పంచాయతీల సిబ్బంది జాబితాకు సంబంధించి డిప్యూటీ ఎంపీడీవోలు, డివిజనల్ పంచాయతీ అధికారులు చర్చించి అవసరమైన సూచనలను లిఖితపూర్వకంగా సమావేశంలో అందజేయాలని తెలిపారు.

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో (రూ.లలో)
బాయిలర్ లైవ్	140
స్కిన్ చికెన్	250
స్కిన్‌లెస్	276

కోడిగుడ్ల ధర (100): 500

నూరుబాషా విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

కావలిటౌన్, మే 10(ఆంధ్రజ్యోతి): పదవ తరగతి, ఇంటర్‌లో ప్రతిభ చాటిన నూరుబాషా విద్యార్థులకు రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు చారిటబుల్ ట్రస్ట్‌చే ప్రోత్సాహక బహుమతులు అందించనున్నట్లు నూ రుబాషా సంక్షేమ సంఘం (దూదేకుల) నేతలు తెలిపారు. శనివారం పట్టణంలో జరిగిన డివిజన్‌స్థాయి నూరుబాషాల సమావేశంలో సం ఘం జిల్లా అధ్యక్షుడు సలీంబాషా మాట్లాడుతూ పదవ తరగతిలో 500 మార్కుల పైన, ఇంటర్‌లో 900 మార్కులపైన సాధించిన నూరుబాషా విద్యార్థులకు బీఎంఆర్ ట్రస్ట్ సహకారంతో నగదు ప్రోత్సాహక బహుమతులు అందిస్తామన్నారు. అర్హత గల విద్యార్థులు ఈనెల 30 లోపల మార్కు జాబితా, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డు జెరాక్స్ జత చేసి మండల అధ్యక్షుడు షేక్ ఖలీల్‌కు అందజేయాలన్నారు. తదుపరి బహుమతులు అందించి తేది ప్రకటిస్తామని తెలిపారు. స్వయంగా ఎంపీనే కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను అభినందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మీరాసాహెబ్, షరీఫ్, ఖలీల్, చాంద్‌బాషా, షానవాజ్, బాదుల్లా, మస్తాన్ పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

కమనీయం సీతారాముల కల్యాణం

ఉలవపాడు, మే 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దపట్టపుపాలెం పంచాయతీ పరిధిలోని పల్లెపాలెంలో శనివారం సీతారాముల కల్యాణం కమనీయంగా జరిగింది. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. స్వామివారి కల్యాణోత్సవంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

యోగానంద లక్ష్మీనరసింహుడికి పూజలు

కావలి రూరల్, మే 10(ఆంధ్రజ్యోతి): కావలి పట్టణం వైకుంఠపురం పెంకుల ఫ్యాక్టరీ సంగంలో వెలసియున్న యోగానంద లక్ష్మీనరసింహస్వామి జయంతి సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలు, పచ్చతోరణాలతో ముస్తాబు చేశారు. స్వామి వారికి అభిషేకాలు, హోమాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో అన్న సంతర్పణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకు ని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

నేడు మంత్రి డీబీవీ స్వామి గుడ్లూరుకు రాక

గుడ్లూరు, మే 10(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ఆదివారం గుడ్లూరులో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా స్థానిక విద్యావనరుల కేంద్రం సమీపంలో ఏర్పాటు చేసి ఉన్న, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. ఈ సందర్భంగా భారీ ప్రదర్శన నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్‌కుమార్, రాష్ట్ర ఆరోగ్య మండలి చైర్మన్ శ్రీహరి రావు పాల్గొంటారు.

'వైసీపీ నేత వ్యాఖ్యలు అర్ధరహితం'

బిట్రగుంట, మే 10(ఆంధ్రజ్యోతి): వైసీపీ మండల కన్వీనర్ వీరరఘు వ్యాఖ్యలు అర్ధరహితమని టీడీపీ మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు పేర్కొన్నారు. బోగోలు మండల టీడీపీ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ నేత కావాలనే నిందారోపణలు చేస్తున్నారని, ఇది మంచి సంప్రదాయం కాదన్నారు. స్థాయిని మరిచి మాట్లాడితే తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఆయన ఆరోపణలు అబద్ధాలని విజయగణపతి ఆలయం వద్ద ఆదివారం ప్రమాణం చేసేందుకు వస్తానన్నారు. ఈ సమావేశంలో నేతలు కే.వెంకటేశ్వర్‌రెడ్డి, ఎల్.సుధీర్‌బాబు, ఆర్.విజయ్‌కుమార్, కే.రఘురాంనాయుడు, వై.వెంకటేశ్వర్లురెడ్డి, బీ.ప్రభాకర్, పీ.హర్ష, రామోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్ట విరుద్ధం

లింగసముద్రం, మే 10 (ఆంధ్రజ్యోతి) : బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని లింగసముద్రం, పెదపవని సెక్టార్ల ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఏ రాధాదేవి, నీలాంబరిలు చెప్పారు. శనివారం లింగసముద్రం పంచాయతీ జంపాలవారిపాలెం, పెదపవని ఎస్సీ కాలనీలోని అంగన్వాడీ కేంద్రాల్లో కిషోరి వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త కోనూరి శ్రీదేవి, పెదపవని సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

'ప్రకాశం'లో ప్రాంగణ ఎంపికలు

కందుకూరు, మే 10(ఆంధ్రజ్యోతి): కందుకూరులోని ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో మల్టీ నేషనల్ వర్చూసా ఆధ్వర్యంలో మూడు దశల్లో జరిగిన ప్రాంగణ ఎంపికల్లో కళాశాలకు చెందిన 11 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ చదలవాడ రవికుమార్ శనివారం తెలిపారు. కేపీవో అనాలిస్ట్(హైదరాబాద్) ఉద్యోగాల కోసం నిర్వహించిన ఈ డ్రైవ్‌లో ఈసీఇ, సీఎస్ఈ, ఈఈఈ, సైబర్ సెక్యూరిటీ, ఏఐ విభాగాలకు చెందిన 60 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. కరస్పాండెంట్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ.. ప్రపంచ స్థాయి కెరీర్ అవకాశాలను అందించేలా విద్యార్థులను తీర్చిదిద్దడమే మా కళాశాల లక్ష్యమన్నారు. సాంకేతిక డైరెక్టర్ డాక్టర్ విజయ్ శ్రీనివాస్ విద్యార్థులను అభినందించారు.

ఘనంగా పీవీ రావు జయంతి

కందుకూరు, మే 10(ఆంధ్రజ్యోతి): మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పీవీ రావు జయంతి వేడుకలు మాలఉద్యోగుల ఆధ్వర్యంలో కందుకూరులోని అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కట్టా రమేష్, చెక్క సింగయ్య, మాలకొండయ్య, మద్దాల రామారావు, శ్రీనివాసులు, ప్రభాకర్ పాల్గొన్నారు.

ఆశాజనకంగా 'పత్తి'!

● గిట్టుబాటు ధర గత ఏడాది కంటే ఎక్కువ ● ఆనందంలో రైతాంగం



అన్నెబోయినపల్లిలో ఏపుగా పెరిగిన పత్తి పైరు

లింగసముద్రం, మే 10(ఆంధ్రజ్యోతి) : రాళ్లపాడు ఆయకట్టు పరిధిలో సాగు చేసిన పత్తి పైరు ఆశాజనకంగా ఉంది. ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలో గత ఏడాది అక్టోబరు, నవంబరు నెల్లో కొందరు రైతులు వరి పైరు సాగు చేయగా, మరికొందరు వరి సాగు చేయకుండా అలాగే వదిలేశారు. ఆ భూముల్లో ఈ ఏడాది సంక్రాంతి పండుగ తర్వాత పత్తి పైరు సాగు చేశారు. అందులో శాయిపేట, ఇసుకపాలెం, అన్నెబోయినపల్లి, సీతారాంపురం తదితర గ్రామాల్లో రైతులు సుమారు 4వేల ఎకరాల వరకు పత్తి పైరు సాగు చేశారు. ఈ పత్తి పైరు చివరి తడుల కోసం ప్రాజెక్టు అధికారులు ఈనెల 2వ తేదీన నీటిని విడుదల చేశారు.అయితే ముందుగా వేసిన పత్తి ప్రస్తుతం తీత దశకు వచ్చింది. మరో వారం రోజులలో తొలి కోత చేపట్టనున్నట్లు రైతులు చెప్పారు. అయితే పత్తిలో తెగుళ్ల బెడద పెద్దగా లేనందున ఈసారి దిగుబడులు కూడా బాగానే ఉండే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు.ఎకరాకు 12 నుంచి 15 క్వింటాలు పత్తి దిగుబడి అవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రస్తుతం క్వింటం పత్తి ధర రూ.7200 నుంచి రూ.7500 వరకు ఉన్నట్టు రైతులు తెలిపారు. గత ఏడాది కూడా దిగుబడులు ఎకరాకు 10 నుంచి 12 క్వింటాళ్ల వరకు అయ్యిందని, క్వింటం ధర రూ.6,500 వరకు ఉండిందని రైతులు తెలిపారు. ఈ ఏడాది ఈ ధరలు కొంత కాలం కొనసాగినా తమకు గిట్టుబాటు అవుతుందని రైతులు అంటున్నారు. ఇది లాఉండగా ఇటీవల వరి కోతలు పూర్తయిన తరువాత కొంతమంది రైతులు బోర్ల కింద 15 రోజుల క్రితం లేత పత్తి పైరు సాగు చేశారు. ఈ పత్తిలో రైతులు సేద్యపు పనులు కూడా చేస్తున్నారు.

అధిక దిగుబడులు వచ్చే అవకాశం

ఈ ఏడాది కూడా ఎకరాకు 12 నుంచి 15 క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉంది. ధర కూడా ఆశా.నకంగా ఉండడంతో లాభాలు వచ్చే అవకాశం ఉంది. తాను ముందుగా రెండున్నర ఎకరాలు, ఇటీవల రెండున్నర ఎకరాలు సాగు చేశాను. ఎకరాకు రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు పెట్టుబడి పెట్టాను.

\- కొనికి బాలకృష్ణ, రైతు, అన్నెబోయినపల్లి

ఎట్టకేలకు ట్రంకురోడ్డుకు మరమ్మతులు

కావలి, మే 10(ఆంధ్రజ్యోతి): కావలి పట్టణం ట్రంకురోడ్డులో పొట్టిశ్రీరాములు విగ్రహం ఎదురుగా దెబ్బతిన్న రహదారికి ఎట్టకేలకు శనివారం మరమ్మతులు చేపట్టారు. పట్టణ నడి బొడ్డున ఉన్న ఆ ప్రాంతంలో రోడ్డు గుంతలమయమై రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. అయితే ట్రంకురోడ్డు విస్తరణ పనులకు నిధులు మంజూరుకావడంతో గత ప్రభుత్వంలో కాంట్రాక్టర్ చేతులెత్తేశాడు. దీంతో ఆర్అండ్‌బీ పరిధిలో ఉన్న ఆరోడ్డు మరమ్మతులకు నోచుకోక ట్రంకురోడ్డు విస్తరణ సమయంలో కొత్త లేయర్ వేస్తారని చెపుతూ వచ్చారు. అయితే అక్కడ గుంతల వలన ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బందులు పడుతుండటంతో స్థానికులు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ఆర్అండ్‌బీ అధికారులతో మాట్లాడి రోడ్డు విస్తరణ పనులతో సంబంధం లేకుండా ఆ ప్రాంతంలో రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేయాలని ఆదేశించారు. దీంతో అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని దెబ్బతిన్న రోడ్డుపై కొత్తగా ఒక లేయర్ తారు వేశారు. దీంతో ఎంతో కాలంగా ప్రజలు, వాహనచోదకులు పడుతున్న ఇబ్బందులు తొలగిపోయాయి.



రహదారి దెబ్బతిన్నచోట వేస్తున్న తారురోడ్డు

విపత్తులను ఎదుర్కోవడం ఎలా?

కావలి, మే 10(ఆంధ్రజ్యోతి) : ప్రపంచరెడ్ క్రాస్ వారోత్సవాల్లో భాగంగా స్థానిక క్రిష్టియన్‌పేటలోని డాక్టర్ శ్రీధర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో శనివారం బేసిక్‌లైఫ్ సపోర్ట్ స్కిల్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రెడ్‌క్రాస్ పాలకమండలి సభ్యుడు డాక్టర్ పామూరు శ్రీధర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విపత్తు నిర్వహణ శిక్షకుడు బీద లక్ష్మానంద శిక్షణ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ వివిధ రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారిని సురక్షితంగా సకాలంలో దగ్గరలోని ఆసుపత్రులకు తరలించడం, ప్రాథమిక చికిత్స అందించటంపై వివరించారు. ఎటువంటి వైద్యపరికరాలు లేకపోయినా అందుబాటులో ఉన్న కర్రలు, దుప్పట్లతో స్ట్రెచర్‌గా ఎలా ఉపయోగించాలి, అవి కూడా లేనపుడు చేతులపై ఎత్తుకుని సురక్షిత ప్రాంతాలకు ఎలా చేర్చాలనే దానిపై ప్రదర్శనతో వివరించారు. ఊపిరి తిత్తులు, గుండె ఆగి పోయినపుడు 4 నిమిషాల లోపల సీపీఆర్ ప్రక్రియ ద్వారా ప్రాణాలు కాపాడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డీ.రవిప్రకాష్, వైస్‌చైర్మన్ కే.హరినారపరెడ్డి, కోశాధికారి ఆరికట్ల మధుసూదనరావు, పాలకమండలి సభ్యుడు ఎస్‌కే అబ్దుల్ నయీమ్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శిక్షకుడు బీద లక్ష్మానంద

బోయలపాడులో లేగదూడల ప్రదర్శన

జలదంకి, మే 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని బ్రాహ్మణక్రాక పశువైద్యశాల పరిధిలోని బోయలపాడులో శనివారం ఇన్‌చార్జి పశువైద్యాధికారి షేక్ షబ్నాం ఆధ్వర్యంలో ఆరు నెలల లోపు పాలుతాగే ముర్రా జాతి గేదెల లేగదూడల ప్రదర్శన నిర్వహించారు. గ్రామంలోని 46 లేగ దూడలను ప్రదర్శించారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్(ఆర్‌జీఎం), పశుసంవర్ధకశాఖ సంయుక్తంగా నిర్వహించిన ఈ ప్రదర్శనలో ముఖ్యఅతిథులుగా జిల్లా పశుసంవర్ధకశాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరావు, కావలి డివిజన్ సహాయ సంచాలకులు డాక్టర్ రసూల్‌సాహెబ్ పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో కోట వెంకటేశ్వర‌రెడ్డికి చెందిన లేగదూడ ప్రథమ, గునుపాటి మల్లికార్జునరెడ్డి, గునుపాటి ప్రభాకరరెడ్డిలకు చెందిన దూడలు ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. మిగిలిన 43 లేగదూడలకు చెందిన కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కావలి ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ వైవీ కామేశ్వరరావు, కొండాపురం పశువైద్యాధికారి డాక్టర్ ఆలీ, జేవీవో సామ్రాజ్యం, వెటర్నరీ అసిస్టెంట్ కవిత, తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు సాధించిన లేగదూడలతో పశుపోషకులు

కమనీయం ప్రసన్నుడి కల్యాణం

లింగసముద్రం, మే 10(ఆంధ్రజ్యోతి): లింగసముద్రంలో వెలసి ఉన్న ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం వేంకటేశ్వరస్వామి, పద్మావతి, అలివేలు మంగతాయారుల కల్యాణ మహోత్సవం కమనీయంగా జరిగింది. నవాహ్నిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో లింగసముద్రంతో పాటు బలిజపాలెం, జంగంరెడ్డిపాలెం తదితర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కల్యాణాన్ని తిలకించారు. భక్తులకు మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లకు గజవాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు.



కల్యాణ వేదికపై అమ్మవార్లతో కొలువుదీరిన ప్రసన్న వేంకటేశ్వరస్వామి

లో ఓల్టేజీ సమస్య నివారణకు చర్యలు

● టీవీ నరసింహం, విద్యుత్‌శాఖ ఏఈ, కందుకూరు



కందుకూరు, మే 10(ఆంధ్ర జ్యోతి): కందుకూరు పట్టణంలో లో ఓల్టేజీ సమస్య నివారణకు చర్యలు తీసుకుంటున్నామని, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడమే లక్ష్యంగా అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నాం. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు కూడా త్వరగా ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని మని విద్యుత్ శాఖ ఏఈఈ టీవీ నరసింహం తెలిపారు.

? కందుకూరులో లోఓల్టేజీ సమస్యను ఎలా పరిష్కరిస్తారు.

! వేసవి దృష్ట్యా విద్యుత్ వినియోగం పెరగడంతో లో ఓల్టేజీ సమస్య ఉంది. సింహాద్రినగర్‌లో రెండు మూడు రోజుల్లో పరిష్కరిస్తాం. కోటారెడ్డినగర్, సాయినగర్, వాణీనగర్, సంతోష్ నగర్‌లలో వారం, పది రోజుల్లో కొత్తగా మరో 6 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయనున్నాం. దీంతో సమస్య పరిష్కారమవుతుంది.

? పట్టణంలోని పలు ప్రాంతాల్లో ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు.

! గతంలో ఏర్పాటు చేసినవి హెవీలోడ్ కెపాసిటీ కలిగిన ట్రాన్స్‌ఫార్మర్లు కావడంతో కొంత సమస్య ఉంది. ఉన్నతాధికారులతో చర్చించి పరిష్కారానికి చర్యలు చేపడుతాం.

? దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఎప్పటిలోగా ఇస్తారు.

! మండల పరిధిలో 39 కనెక్షన్లు పెండింగ్‌లో ఉన్నాయి. వీటికి సంబంధించి పోల్స్ వచ్చాయి. ఈనెలలో ట్రాన్స్‌ఫార్మర్లు కూడా వస్తాయి. ఇప్పటికే రెండు కనెక్షన్లకు కండక్టర్లు కూడా రావడంతో తక్షణం కనెక్షన్లు ఇచ్చేలా పోల్స్ వేస్తున్నాము. ఈనెలలో కనీసం సగం పూర్తి చేస్తాం.

? నడిరోడ్లపై ఉన్న విద్యుత్‌స్తంభాలతో అసౌకర్యం కలుగుతోంది. ఈ సమస్యను ఎలా పరిష్కరిస్తారు.

! చాలా ఏళ్ల క్రితం వేసిన విద్యుత్ స్తంభాల విషయంలో ఈ సమస్య ఉంది. మరీ ఇబ్బందిగా ఉన్న చోట తక్షణం మారుస్తున్నాం. కొండముడుసుపాలెం రోడ్డులో స్తంభాలను మార్జిన్‌లోకి మార్చేందుకు రూ.11 లక్షలతో అంచనాలు వేసి మున్సిపాలిటీకి ఇచ్చాం.

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

● ఆర్టీసీ నెల్లూరు రీజియన్ చైర్మన్ సురేష్‌రెడ్డి

కందుకూరు, మే 10 (ఆంధ్రజ్యోతి): కార్మికుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఆర్టీసీ నెల్లూరు రిజియన్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన కందుకూరు ఆర్టీసీ బస్‌స్టాండ్, గ్యారేజీ సెక్షన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బంది పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉం డడంతో పనులు చేపట్టేందుకు ఇబ్బందిగా ఉందని, పైగా సీసీ రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని తెలిపారు. అదేవిధంగా ఉద్యోగులకు విశ్రాంత గదుల అవసరం గురించి తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీనివాసరావు, ఎంఎఫ్ రాజ్యలక్ష్మి, అసిస్టెంట్ డిపో మేనేజర్ ప్రసాద్, డబ్ల్యూఎం ఇబ్రహీం, ఈయూ, ఎన్ఎంయూ నాయకులు పాల్గొన్నారు. అనంతరం బీజేపీ కార్యాలయాన్ని సందర్శించిన సురేష్‌రెడ్డిని ఆ పార్టీ నాయకులు శాలువాతో సత్కరించారు. ప్రయాణికుల సౌకర్యార్థం కందుకూరు డిపో నుంచి మార్కాపురంకు నైట్ సర్వీసులు పునరుద్ధరించాలని, బెంగళూరు, విశాఖపట్నంకు అదనపు సర్వీస్‌లను నడపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వ యకర్త గట్టమనేని హరిబాబు, మన్నేపల్లి వరప్రసాదరావు, మాల్యాద్రినాయుడు తదితరులు పాల్గొన్నారు.



చైర్మన్ సురేష్‌రెడ్డికి సమస్యలు వివరిస్తున్న నాయకులు

అడ్డాలు మారుస్తూ..

జోరుగా జూదం!

వలేటివారిపాలెం, మే 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెదఅమ్మపాలెం, చుండి, పోలినేనిచెరువు, రామలింగాపురం, అయ్యవారిపల్లె, వలేటివారిపాలెం, అంకభూపాలపురం, వీరన్నపాలెం తదితర గ్రామాల్లోని అడువులు, పొలాల్లో పేకాట జోరుగా సాగుతోంది. ఎవరికీ పట్టుబడకుండా అడ్డాలు మార్చుతూ ఒక్కో రోజు ఒక్కో ప్రాంతంలో పేకాట శిబిరం నిర్వహిస్తున్నారు. పక్కా నిఘాతో వీళ్ల ఆట కట్టించాల్సిన పోలీసులు చూచీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. పేకాటరాయుళ్లు పోలీసుల్లో కొందరిని మచ్చిక చేసుకొని పేకాట శిబిరాలు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. లక్షల రూపాయలు చేతులు మారుతూ సాగుతున్న ఈ జూదంలో కొందరి జీవితాలు తలకిందులవుతున్నాయి. కందుకూరు, సింగరాయికొండ, టంగుటూరు, ఒంగోలు, కావలి, పొన్నలూరు, లింగసముద్రం, గుడ్లూరు తదితర మడలాలలకు చెందిన పేకాటరాయుళ్లు కారుల్లో వచ్చి పేకాట ఆడుతున్నట్లు తెలుస్తోంది. పేకాట ఏ రోజు ఎక్కడ అనేది ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చుకుంటూ జనసంచారం లేని ప్రాంతాల్లో నిర్వహిస్తున్నారు. మెయిన్ రోడ్డుకు రెండు కిలోమీటర్ల దూరంలో అడవుల్లో పేకాట నిర్వహిస్తూ ఆ ప్రాంతానికి నాలుగు వైపులా తమ వ్యక్తులకు కొంత నగదు ఇచ్చి కాపలా పెడుతున్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు అటు వైపు వెళ్తుంటే వెంటనే ఆ వ్యక్తులు పేకాటరాయుళ్లకు సమాచారం అందిస్తారు. దీంతో వారు అప్రమత్తమై వెళ్లిపోతున్నారు. రాత్రిళ్లు కూడా ఫోన్ లైట్లు వేసుకొని పేకాట సాగిస్తున్నట్లు సమాచారం. పేకాటరాయుళ్లకు సపర్యలు చేసేందుకు ఒకరిద్దరు అక్కడే ఉండి వారికి కావల్సిన తినుబండారాలు, టీ, టిఫిన్ సిగిరెట్, గుట్కాలు, మద్యం తెచ్చి ఇస్తుంటారు. గతంలో కాకర్లవారిపాలెం సత్రం వద్ద పేకాటరాయుళ్ల మధ్య ఏర్పడిన వివాదాలతో కాపలా పెట్టిన వ్యక్తి హత్యకు గురైన విషయం తెలిసిందే. అప్పట్లో పేకాటరాయుళ్లు పోలీసుల సహకారంతో ఆ ఘటన హత్య కాదు రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించి తప్పించుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ జూదం వల్ల లక్షలాది రూపాయలు పోగొట్టుకున్న వారి కుటుంబాలు వీధిన పడుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత పోలీస్ అధికారులు స్పందించి పేకాట శిబారాలపై ప్రత్యేక నిఘా పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డుపై పడిన చెట్లు తొలగించరా?

కలిగిరి, మే 10(ఆంధ్రజ్యోతి): మండలంలో పలు ప్రాంతాల్లో 4 రోజుల క్రితం గాలి వాన బీభత్సంతో హోర్డింగులు, చెట్లు కూలిపోయా యి. ఈ క్రమంలో కలిగిరి-కొండాపురం ప్రధా న రహదారిలో చినచెరువు సమీపాన రోడ్డుపై అడ్డంగా చెట్టు పడిపోయింది. దీంతో ఆ మా ర్గంలో ప్రయాణం చేసే వాహనదారులు రోడ్డు పై పడిన చెట్టు కొమ్మలు కొంత విరిచి చిన్నపాటి వాహనాలు వెళ్లడానికి మార్గం సుగమం చేసుకున్నారు. అదే విధంగా ఈ మార్గంలోనే మరోచెట్టుకూడా రోడ్డుపైన పడిపోయింది. భారీ వాహనాలు వచ్చినపుడు రోడ్డు మార్జిన్ దిగి వెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుపై అడ్డంగా పడిన చెట్లు తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.



యథేచ్ఛగా బెల్టు

నామమాత్రంగా ఎక్సైజ్ దాడులు ● అదనంగా నగదు వసూళ్లతో మందుబాబులకు నష్టం

కొండాపురం, మే 10(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ అనుమతి పొందిన మద్యం దుకాణాల్లోనే మద్యం అమ్మకాలు చేపట్టాలని చెబుతున్నా మండలంలో ఆ పరిస్థితి లేదు. ప్రతి గ్రామంలోనూ కొందరు మద్యం బెల్టు దుకాణాలను నిర్వహిస్తున్నారు. అదనంగా నగదు వసూలు చూస్తూ ప్రజల అందికాడికి నగదు దండుకుంటున్నారు. బెల్టు దుకాణాల నిర్వాహకులపై దాడులు చేసి కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తున్నా తిరిగి అదేపని చేస్తున్నారు.

● మండలానికి మూడు మద్యం దుకాణాల కేటాయింపు

మండలానికి మూడు మద్యం దుకాణాలను ప్రభుత్వం కేటాయించింది. ఈ దుకాణాలను లాటరీద్వారా దక్కించుకున్న వ్యక్తులు మండల కేంద్రంతో పాటు తూర్పుఎర్రబల్లి, సత్యవోలు గ్రామాల్లో వీటిని ఏర్పాటు చేశారు. మండలంలో 19 పంచాయతీలుండగా అందులో 60 గ్రామాలు న్నాయి. ప్రతి గ్రామంలోనూ రెండు అంతకంటే ఎక్కువసంఖ్యలో బెల్టు దుకాణాలు ఉన్నాయి. మద్యం దుకాణంలో రూ.100 ఉన్న సీసా రేటు బెల్టు దుకాణంలో రూ.150లకు విక్రయిస్తున్నారు. కేటాయించిన దుకాణానికి వెళ్లాలంటే వ్యయ ప్రయాసలవుతున్నాయన్న నెపంతో మద్యం ప్రియులు అదనపు ధర చెల్లించి కొంటున్నారు.

● నామమాత్రంగా ఎక్సైజ్ దాడులు

బెల్టు దుకాణల సమచారంతో ఎక్సైజ్ పోలీసులు దాడులు చేస్తున్నారు. కొన్నిచోట్ల మద్యం దొరుకుతుండగా మరికొన్ని చోట్ల మద్యం దొరకడంలేదు. మద్యం దొరికిన వ్యక్తి ఏ దుకాణం నుండి కొనుగోలు చేశారో సదరు దుకాణంపై కేసు నమోదు చేయడం లేదని సమాచారం. ఈ సమస్యతో బెల్టు లేకుండా చేస్తామన్న ప్రభుత్వ లక్ష్యం నీరుగారి పోతోంది. ఈ విషయంపై వింజమూరు ఎక్సైజ్ అధికారులను వివరణ కోరేందుకు ఫోనులో ప్రయత్నించగా ఆయన స్పందించలేదు.



కొండాపురంలోని మద్యం దుకాణం



రెచ్చిపోతున్న సైబర్ నేరగాళ్లు

- డిజిటల్ అరెస్ట్ పేరుతో బెదిరింపులు ● తక్కువ నగదుతో అధిక ఆదాయం ఆశ చూపుతూ మోసం
- మాయమాటలు చెప్పి రూ. కోట్లు కాజేస్తున్న వైనం
- పోలీసులు అవగాహన కల్పిస్తున్నా.. ప్రజల్లో కనిపించని మార్పు

● ఆన్‌లైన్‌లో కొంత నగదు పెట్టుబడి పెడితే అధిక ఆదాయం పొందవచ్చు. తక్కువ సమయంలో సులభంగా ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు. మా యాప్ ను డౌన్‌లోడ్ చేసుకోండి. అందులో పెట్టుబడి పెట్టండి.

- నగరంలోని ఓ వ్యక్తికి అవతలి వ్యక్తి నుంచి ఫోన్

● మీపై ఢిల్లీలో కేసు నమోదు అయింది. మిమ్మల్ని హౌస్‌అరెస్ట్ చేస్తున్నాం. మేము అడిగినంత నగదు ఇస్తే కేసు మాఫీ చేస్తాం... లేకుంటే అరెస్ట్ ఖాయం.

- నగరంలోని ఓ ఉన్నతాధికారికి బెదిరింపు ఫోన్ కాల్

నెల్లూరు(క్రైం), మే 10 (ఆంధ్రజ్యోతి): ఇలాంటి ఫోన్‌కాల్స్ జిల్లాలో ప్రతి రోజూ ఎవరికో ఒకరికి వస్తూ నే ఉన్నాయి. వారిని నమ్మి వారు చెప్పినట్టుగా చేసి చివరకు మోసపోతున్నవారు ఎందరో ఉన్నారు. కొందరు పరువు కోసం బయటకు చెప్పుకోలేక పోతున్నారు. మరికొందరు చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు డబ్బులు పోగొట్టుకున్నాక పోలీసులను ఆశ్రయిస్తున్నారు. ప్రజల బలహీనతలను ఆసరాగా చేసుకుని జిల్లాలో సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. ఓ వైపు పోలీసులు ఇలాంటి నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నా... మరోవైపు నిత్యం ఎవరో ఒకరు మోసపోతూనే ఉన్నారు. ఇప్పటికైనా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు కోరుతున్నారు.

ఇటీవల వెలుగులోకి వచ్చినవి..

- ఆన్‌లైన్ మార్కెటింగ్‌లో నగదు పెట్టుబడిగా పెడితే షేర్స్‌లో మంచి ఆదాయం వస్తుందని సైబర్ నేరగాళ్లు చెప్పిన మాటలు నమ్మి నగరానికి చెందిన ఓ మహిళ ఇన్‌స్టాగ్రామ్‌లో పలు దఫాలుగా రూ.2.46 కోట్లకుపైగా డిపాజిట్ చేసి మోసపోయింది.
- డిజిటల్ అరెస్ట్ ద్వారా జిల్లాలో ఓ వ్యక్తి రూ.7.8 కోట్లు పోగొట్టుకున్నాడు. మరో వ్యక్తి రూ.98 లక్షలు పోగొట్టుకున్నాడు.
- వాట్సప్ చాట్ ద్వారా సైబర్ నేరగాళ్లు ఓ వ్యక్తి నుంచి రూ.1.96 కోట్లు కాజేశారు.
- పీఎమ్ కిసాన్ పేరుతో ఏపీకే ఫైల్ ఫ్రాడ్స్ ద్వారా మరో వ్యక్తి నగదు పోగొట్టుకున్నాడు.
- ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్ ద్వారా రూ.10 లక్షల నగదును ఓ అధికారి చేజార్చుకున్నాడు.



పోలీసులు అరెస్ట్ చేసిన సైబర్ నేరగాళ్లు, స్వాధీనం చేసుకున్న సొత్తు (ఫైల్)



వెంటనే ఫిర్యాదు చేయండి

సైబర్ నేరాలు,ఆన్‌లైన్ మోసాల బారిన పడిన ప్రజలు వెంటనే సైబర్ మిత్ర వాట్సప్ నెంబరు 9121211100, 1930, ఎన్‌సీఆర్‌పీ పోర్టల్ అయిన సైబర్‌క్రైమ్.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లకు సమాచారం తెలియజేయాలి. వెంటనే ఫిర్యాదు చేయడం ద్వారా సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవచ్చు. సైబర్ నేరాల పట్ల ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండాలి.

- ఎస్పీ జీ. కృష్ణకాంత్

మోసపోకుండా..

- మీ బ్యాంకు ఖాతాను వేరేవాళ్లు ఆపరేట్ చేయడం లేదా కమీషన్ తీసుకొని మీ ఖాతాను అద్దెకు ఇవ్వడాన్ని మనీ మ్యూల్స్ అంటారు. ఇలాంటి వాటికి దూరంగా ఉండాలి.
- సైబర్ నేరగాళ్లు నిరక్షరాస్యులను, నిరుద్యోగులను, ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నవారిని లక్ష్యంగా చేసుకొని, వాళ్లకు డబ్బు ఆశ చూపించి వాళ్ల చేత ఖాతాను ఓపెన్ చేయిస్తారు. ఆ ఖాతాను క్రైమ్ చేయడానికి ఉపయోగి స్తున్నారు. ఇలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి.
- ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోమని చెప్పి ప్రజల వద్ద నుంచి డాక్యుమెంట్స్ సేకరించి వాళ్లకి తెలియకుండానే బ్యాంకు ఖాతాను సైబర్‌నేరగాళ్లు ఓపెన్ చేస్తున్నారు. సైబర్ నేరాల్లో నగదు పోగొట్టుకున్న వారు పెట్టిన కేసుల్లో అమాయకులు, ఖాతాలను రెంట్‌కు ఇచ్చిన వారు ఇరుక్కుంటున్నారు. దీంతో వారి ఖాతా ఫ్రీజ్ కావడమేకాకుండా వారు అరెస్ట్ కూడా అవుతున్నారు.
- పార్ట్‌టైమ్ జాబ్ అని చెప్పి మీ ఖాతాను వాడుకోవడానికి ఇవ్వాలని కోరడం, ఎక్కువ డబ్బులు ఇస్తామని ఎవరైనా సంప్రదిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలి.
- మీకు తెలియని వారి నుంచి డబ్బులు స్వీకరించడం లేదా ఫార్వాడ్ చేయడం టాంటివి చేయకూడదు.
- ప్రీ పెయిడ్ టాస్కల ఫ్రాడ్, నకిలీ వెబ్‌సైట్స్‌లో ఇన్వెస్టుమెంట్ ఫ్రాడ్, యూట్యూబ్‌లో వీడియోలకు లైక్స్, రివ్యూల ద్వారా అధిక నగదు సంపాదించవచ్చని, ఫ్లైట్ టికెట్స్ బుక్ చేస్తే అధిక నగదు సంపాదించవచ్చని, ఫేక్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా అపరిచిత వ్యక్తులు స్నేహితులుగా మారి ఫారెన్ నుంచి గిఫ్ట్ పంపుతామంటే నమ్మకూడదు.
- అనుమానిత నెంబర్స్ నుంచి వచ్చే మెసేజ్‌లకు ఎట్టి పరిస్థితుల్లోనూ స్పందించకూడదు.
- ఎవరూ కూడా వ్యక్తిగత వివరాలను అనామకులకు, తెలియని వ్యక్తులకు ఇవ్వడం మంచిది కాదు.
- వ్యక్తిగత వివరాలను సోషల్ మీడియాలో గోప్యంగా ఉంచాలి, ప్రొఫైల్ లాక్ పెట్టుకోవాలి.
- సైబర్ జరిగిందని తెలిసిన వెంటనే సైబర్ క్రైమ్ కంప్లైంట్‌ను గోల్డెన్ అవర్స్‌లో ఫిర్యాదు చేస్తే మోసపోయిన వారి ఖాతాకు రీఫండ్ అయ్యే చాన్స్ ఎక్కువగా ఉంది.



బ్రాంజ్ మెడల్ సాధించిన క్రీడాకారులు

ఖేలో ఇండియాలో జిల్లా క్రీడాకారుడి ప్రతిభ

నెల్లూరు(విద్య), మే 10 (ఆంధ్రజ్యోతి) : బిహార్‌లో జరిగిన ఖేలో ఇండియా యూత్ ఆర్చరీ పోటీల్లో ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని గూడూరుకు చెందిన తరుణీష్‌జాత్యా పతకం సాధించాడని జిల్లా ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పల్లంరెడ్డి శ్రీహర్ష, పావురాల వేణు ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ పోటీల్లో ఏపీ నుంచి గూడూరుకు చెందిన తరుణీష్‌జాత్యా, విజయవాడకు చెందిన వైష్ణవి కలిసి మిక్స్‌డ్ డబుల్స్‌లో పాల్గొని బ్రాంజ్‌మెడల్ సాధించారన్నారు. రాష్ట్రానికి పతకం సాధించడంలో జిల్లా క్రీడాకారులు ఉత్తమ ప్రదర్శన కనబరచడం అభినందనీయమని వారు తెలిపారు. ఈ సందర్భంగా పతకం సాధించిన క్రీడాకారులకు కోచ్ శివశంకర్ అభినందించారు.

సివిల్ సప్లయిస్‌లో సంస్కరణలు

- వచ్చేనెల 7 వరకు రేషన్‌కార్డులకు దరఖాస్తు ● రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్



విలేకరులతో మాట్లాడుతున్న వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి పక్కన డీఎస్‌వో, ఏఎస్‌వో

నెల్లూరు (హరనాథపురం) మే 10 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక సివిల్ సప్లయిస్‌లో అనేక సంస్కరణలు తీసుకుని వచ్చిందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి తెలిపారు. నగరంలోని ఆయన నివాసంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. బియ్యం అక్రమ రవాణాపై ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టిందన్నారు. కొత్తగా రేషన్‌డీలర్ల నియామకానికి చర్యలు చేపట్టిందని వివరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రేషన్ సరుకులు అందించేందుకు చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. కొత్త రేషన్ కార్డులు ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ ప్రక్రియ జిల్లాలో ప్రారంభమైందని చెప్పారు. జూన్ 7 వరకు సచివాలయాల్లో దరఖాస్తుల స్వీకరిస్తారని తెలిపారు. కొత్త కార్డులకు జారీ అయ్యాక 21రోజుల్లో పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీఎస్‌వో విజయ్‌కుమార్, ఏఎస్‌వో అంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

● టోల్ ఫ్రీ నెంబరు ఏర్పాటు

రేషన్ కార్డులకు దరఖాస్తులు, ఇతర సమస్యల పరిష్కారం కోసం జిల్లా సివిల్ సప్లయిస్ కార్యాలయంలో 99517 78716 నెంబరుతో కాల్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. కొత్త బియ్యం కార్డులతోపాటు ఇతర రేషన్ సమస్యలు ఉంటే ఈ నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవచ్చని వేమిరెడ్డి వివరించారు.

విద్యారంగ సమస్యలపై రేపు ధర్నా

నెల్లూరు (విద్య), మే 10 (ఆంధ్రజ్యోతి): విద్యారంగ సమస్యలపై సోమవారం నగరంలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ.చలపతిశర్మ తెలిపారు. నగరంలోని విద్యాశాఖ కార్యాలయంలో శనివారం డీఈవో బాలాజీ రావుకు యూటీఎఫ్ నేతలు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పాఠశాల పునర్వ్య వస్థీకరణలో లోపాటు, ప్రమోషన్స్ బదిలీల్లో ఉన్న సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. బదిలీలకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులను వెంటనే విడుదల చేసి ఉపాధ్యాయుల్లో ఉన్న గందరగోళానికి తెరదించాలన్నారు. డైట్‌లో డిప్యుటేషన్‌పై పని చేస్తున్న ఉపాధ్యాయులకు రీపో స్టింగ్ ఆర్డర్‌తో మిగులు ఉపాధ్యాయులు లేని పాఠశాలలకు వీరిని కేటాయించాలని రాష్ట్ర ఉన్నతాధికారులు ఆదేశించారన్నారు. జిల్లాలో మాత్రం ఈ ఉత్తర్వులను అమలు చేయకపోవడంతో ప్రస్తుతం పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయులు మిగులు ఉపాధ్యాయులుగా సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందన్నారు. దీన్ని సవరించి ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఈ సమస్యలన్నింటిపై ఈనెల 12న పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నేతలు, సభ్యులు పాల్గొన్నారు.



డీఈవోకి వినతిపత్రం అందిస్తున్న యూటీఎఫ్ నాయకులు



ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి చెక్కు అందచేస్తున్న ప్రవీణ్

దేశ రక్షణ నిధికి రూ.25 వేల వితరణ

కందుకూరు, మే 10 (ఆంధ్రజ్యోతి) : స్థానిక శ్రీసత్య సాయి జ్యూవెలరీ దుకాణం యజమాని కాకుమాని ప్రవీణ్‌కుమార్ దేశ రక్షణ నిధికి తన వంతు బాధ్యతగా రూ.25,000 వితరణ చేశారు. దీనికి సంబంధించిన చెక్కును శనివారం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని కలిసి అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ భద్రత కోసం అహర్నిశలు కష్టపడుతున్న రక్షణ దళాలకు, వారి కుటుంబాలకు భరోసా కల్పించేలా దేశ పౌరులుగా బాధ్యతాయుతంగా సహాయ సహకారాలు అందించాలన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ రక్షణ వ్యవస్థ బలోపేతంగా పని చేస్తుందని పేర్కొన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు స్ఫూర్తితో దేశ రక్షణ నిధికి తన వంతు బాధ్యత నిర్వర్తించాని ప్రవీణ్ తెలిపారు.

మద్యం, మత్తు నుంచి యువతను కాపాడాలి

- ఐద్వా, డీవైఎఫ్ఐ నేతల నిరసన ప్రదర్శన



ప్రదర్శనలో పాల్గొన్న ఐద్వా, డీవైఎఫ్ఐ నేతలు, మహిళలు

నెల్లూరు (వైద్యం) మే 10 (ఆంధ్రజ్యోతి) : నగరంలో దారుణ హత్యలు జరుగుతున్నాయని వాటికి మద్యం, మత్తు పదార్థాలే కారణమని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్‌బీ అన్నారు. శనివారం డాక్టర్ జెట్టి శేషారెడ్డి భవనం నుంచి ముత్తుకూరు బస్టాండ్ వరకు మద్యం, మత్తు పదార్థాలపై ఐద్వా, డీవైఎఫ్ఐ నిరసన ప్రదర్శన చేపట్టింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో మద్యం, మత్తు పదార్థాల చలామణి అధికంగా ఉందని, ఫలితంగా హత్యలు ఎక్కువయ్యాయన్నారు. డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమణ మాట్లాడుతూ మద్యం, మత్తు వంటి వాటికే ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుండటం వల్ల యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సన్నగిల్లు తున్నాయని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళా సంఘం కన్వీనర్ దుగ్గిరాల అన్నపూర్ణమ్మ, జిల్లా అధ్యక్షురాలు శివకుమారి, నగర అధ్యక్ష, కార్యదర్శులు పద్మ, సుబ్బమ్మ, వరలక్ష్మి, షంషాద్, ప్రమీల, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

యువత చదవడంలేదు.. రాయడం లేదు !

- కథారచయిత అద్దేపల్లి ప్రభు



పురస్కారాలు అందుకున్న మునిసురేష్‌పిళ్లై, ఆర్‌సీ.కృష్ణస్వామి తదితరులతో నిర్వాహకులు గోవిందరాజు సుభద్రాదేవి

నెల్లూరు (సాంస్కృతికం) మే 10 (ఆంధ్రజ్యోతి): నేటి యువత నవలల్ని, ఇతర సాహిత్యాన్ని చదవడం లేదు, రచనలు కూడా చేయడం లేదని కథారచయిత అద్దేపల్లి ప్రభు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం నగరంలోని మాగుంటలే అవుట్‌లో ఉన్న ఓ ప్రైవేటు స్కూలులో గోవిందరాజు సీతాదేవి జాతీయ స్థాయి సాహితీ పురస్కారం సభ జరిగింది. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడారు. రచనలపై జీవించే వారు నేడు ఎవరూలేరు. కానీ సమాజహితం కోసం, సాహిత్యం, భాష జీవించేందుకు రచనలు చేయాలని కోరారు. సభకు నిర్వాహకురాలు గోవిందరాజు సుభద్రాదేవి మాట్లాడుతూ తమది రచయితుల కుటుంబమని, సీతాదేవి, ఆమె సోదరి యద్దనపూడి సులోచనారాణి తనకు అమ్మ, పిన్నమ్మలని తెలిపారు. కవులను ప్రోత్సహించేందుకు ప్రతిఏటా తన తల్లి సీతాదేవి పేరిట జాతీయ పురస్కారాలు అందిస్తున్నామన్నారు. అనం తరం కవులను సన్మానించి, పురస్కారాలు అందజేశారు. రచయిత ముని సురేష్‌పిళ్లై మాట్లాడుతూ తనకు పురస్కారం లభించడం సంతోషంగా ఉందన్నా రు. మరో పురస్కార గ్రహీత ఆర్‌సీ.కృష్ణస్వామి రాజు మాట్లాడుతూ తన నవ లకు రెండోసారి జాతీయ పురస్కారం లభించడం ఆనందంగా ఉందన్నారు. డాక్టర్ సుంకర గోపాల్, డాక్టర్ పెళ్లూరు సునీల్, రచయిత్రి ఎస్‌వీఎం.గాయత్రి పుర స్కారం అందుకున్న రచనలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం కవి సమ్మే ళనం జరగ్గా, పలువురు కవులు, కవయిత్రులు పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న ఎస్ఐ శివరాకేష్

గొలుసు దొంగల ముఠా పట్టివేత

- 14 సవర్ల బంగారం రికవరీ ● నలుగురు యువకుల అరెస్టు
- 5రోజుల్లో ఛేదించిన మనుబోలు పోలీసులు



సేకరించిన బంగారు నగలు

మనుబోలు, మే 10(ఆంధ్రజ్యోతి):ఎట్టకేలకు చైన్ స్నాచింగ్ నేరాలకు పాల్పడుతున్న ముఠాను మనుబోలు పోలీసులు గుర్తించి పట్టుకున్నారు. ఈ నెల 5న మనుబోలులోని పిడూరు రోడ్డు మార్గం లో చెన్ను రమణమ్మ అనే వృద్ధురాలి మెడలోంచి బంగారు నగల ను చైన్ స్నాచర్ల ముఠా దోచుకెళ్లింది. అప్పటినుంచి ఈ ముఠా కో సం మనుబోలు ఎస్ఐ శివరాకేష్, సిబ్బందితో గాలింపుచర్యలు చే పట్టారు. అందులో భాగంగా వీరంపల్లి క్రాస్‌రోడ్డు వద్ద అనుమా నంగా సంచరిస్తూ, పారిపోయేందుకు ప్రయత్నించిన వీరిని పోలీ సులు తనదైన శైలిలో విచారించగా ఒకటా.. రెండు పదుల సంఖ్య లో దొంగతనాల వివరాలు బయటపడ్డాయి. దీనిపై నెల్లూరు డీఎ స్పీ శ్రీనివాసరావు ఆదేశాలతో ఎస్ఐ విలేకరుల సమావేశం నిర్వ హించి వివరాలు వెల్లడించారు. తిరుపతి జిల్లా గూడూరు నర్సింగ రావు పేటకు చెందిన హేమంత్ డబ్బుల కోసం దొంగతనాలకు అ లవాటు పడ్డాడు. ఆరునెలల క్రితం తోటపల్లి గూడూరు, ము త్తుకూరు మండలాల్లో చోరీలు చేశాడు. తరువాత గూడూరు జానకిరామ్ పేటకు చెందిన దువ్వూరు మహేష్, మాళవ్యనగర్‌కు చెందిన కంకి శ్రీహరి, సైదాపురం మండలం చాగణం గ్రామానికి చెందిన రాగిపాటి శివమణిలతో కలిసి తనతో పాటు చోరీలకు తీసుకెళ్లేవాడు. వీరంతా ఒక ముఠాగా తయారై చైన్ స్నాచింగ్‌లను ఎంచుకున్నారు. నాలుగునెలల కాలంలో తిపవరప్పాడు, గూడూరు, మనుబోలులో నాలుగు చైన్ దొంగతనాలు చేశారు. ఈ నేరాలకు పాల్పడిన వారంతా యువకులే. వీరినుంచి 4 కేసులకు సంబంధించి 14 సవర్ల బంగారు నగలను రికవరీ చేశారు. నలుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నేరం జరిగిన 5రోజుల్లోనే కేసు ఛేదించిన సీఐ, ఎస్ఐను, సిబ్బందిని ఎస్పీ జి.కృష్ణకాంత్ అభినందించారు.

పారిశ్రామికాభివృద్ధే లక్ష్యం

- ఎఫ్ఎఫ్‌సీ శంకుస్థాపనలో మంత్రి నారాయణ

నెల్లూరు (వెంకటేశ్వరపురం), మే 10 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం వేగంగా చర్యలు చేపడుతూ నియోజకవర్గానికి ఒక ఎంఎస్‌ఎంఈ పార్క్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నగరంలోని భగత్‌సింగ్‌కాలనీ ప్రాంతంలో రూ.12కోట్లతో ఏర్పాటు చేస్తున్న ఎంఎస్‌ఎంఈ ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌కు (ఎఫ్ఎఫ్‌సీ) శనివారం మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ ఒకే కాంప్లెక్స్‌లో క్లస్టర్లు, యునిట్లు నెలకొల్పేందుకు ఎఫ్ఎఫ్‌సీని జీ+2 భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. భవనంలో 26 యునిట్లను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ప్రతి ఇంటిలో ఒక ఔత్సాహిక పారిశ్రామికవేత్తను తయారుచేయాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యంగా చెప్పుకొచ్చారు. అనంతరం రంగనాయకులపేటలో బీసీ కార్పొరేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. 4,967 మందికి ఉచితంగా మిషన్లు ఇవ్వడంతోపాటు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే సింహపురికాలనీలో ఏర్పాటు చేసిన ఎన్‌టీఆర్ పార్క్, చిల్డ్రన్స్‌పార్క్ సమీపంలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పార్క్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, ఆర్డీవో అనూష, కమిషనర్ నందన్, ఏపీఐఐసీ జెడ్‌ఎం శివకుమార్, డీజెడ్‌ఎం సురేష్‌కుమార్, టీడీపీ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, అనురాధ, విజేతరెడ్డి జహీర్, సాఫియా ముజీర్ తదితరులు పాల్గొన్నారు.



ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌కు శంకుస్థాపన చేస్తున్న మంత్రి నారాయణ పక్కన నుడా చైర్మన్ కోటంరెడ్డి తదితరులు

● ప్రతి కుటుంబం నుంచి వ్యాపారవేత్త రావాలి

నెల్లూరురూరల్ : రాష్ట్రంలో ప్రతి కుటుంబం నుంచి ఒక వ్యాపారవేత్త కావాలనే ఆశయంతో సీఎం చంద్రబాబు ఎంఎస్‌ఎంఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. పాక్‌పై భారత్ జరుపుతున్న ప్రతీకార దాడులను స్మరించుకుంటూ మండలంలోని ఆమంచర్ల వద్ద భారత్ సిందూర్ పేరిట ఏర్పాటు చేయనున్న ఎంఎస్‌ఎంఈ పార్కుకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 60 ఎకరాల్లో ఇక్కడ పారిశ్రామికవాడ నిర్మించనున్నామని తెలిపారు. మరో 90 ఎకరాలను సేకరిస్తున్నట్లు పేర్కొన్నారు. తాను చెన్నై, కోయంబత్తురుకు వెళ్లి పెట్టుబడుదారులను ఆహ్వానిస్తామని వెల్లడించారు. ఇక్కడకు వచ్చిన వ్యాపారులకు సమస్యలు తలెత్తితే 48 గంటల్లో పరిష్కిస్తామని ప్రకటించారు. యుద్ధంలో అశువులు బాసిన వీరసైనికుడు మురళీనాయక్‌కి ఘననివాళి అర్పిస్తున్నామని తెలిపారు. ఈఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ జడ్ఎం శివకుమార్, టీడీపీ నేతలు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, భానుశ్రీ, మలినేని వేణునాయుడు, చిరంజీవి, ప్రదీప్, వేదగిరి క్షేత్రం మాజీ చైర్మన్లు వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.



భారత్ సిందూర్ ఎంఎస్‌ఎంఈ పార్కుకు శంకుస్థాపన చేస్తున్న రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి